సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 10 | సంచిక 276

శనివారం | 5 ఆగస్టు 2017 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, శుక్ల, తిథి : త్రయోదశి రా. 8.16 నక్షత్రం : పూర్వాషాఢ రా. 12.07, వర్జ్యం ఉ. 8.15 నుంచి 10.01 వరకు
రాహుకాలం: ఉ. 9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 5.44 నుంచి 7.26 వరకు సూర్యోదయం: ఉ. 6.00 గం; సూర్యాస్తమయం: సా. 6.44త గం.

టీఎస్ మంత్రి తుమ్మలకు రక్తపు వాంతులు



3లో

- హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు
- అల్సర్ కారణంగా నోటి నుంచి రక్తం
- ఐసీయూలో చికిత్స

దుబాయి టార్చ్ టవర్‌లో అగ్ని ప్రమాదం



11లో

- దేశంలో 32వ అతిపెద్ద భవంతి
- 83 అంతస్తుల భవంతిలో సగానికి పైగా అగ్నికి ఆహుతి

నావికా దళం మరింత శక్తిమంతం




11లో

- చైనాతో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ నిర్ణయం
- అదనపు నిధులు కేటాయిస్తున్నట్టు ప్రకటన

నేడు ఉప రాష్ట్రపతి ఎన్నిక



- పోటీ పడుతున్న గోపాలకృష్ణ గాంధీ, వెంకయ్యనాయుడు
- యూపీఏ తరపున గాంధీ, ఎన్డీయే తరపున వెంకయ్య
- విస్తృతంగా సాగిన ప్రచారం
- పలు రాష్ట్రాలు తిరిగిన మద్దతు కోరిన ఇద్దరు అభ్యర్థులు
- ఉదయం 9 గంటల నుంచి పార్లమెంట్‌లో పోలింగ్
- నేటి సాయంత్రానికి ఫలితాలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- వెంకయ్య గెలుపు నల్లేరుపై నడకే



6లో

మరణానికీ ఆధార్ అవసరం

కలకలం రేపిన కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు

- సెప్టెంబర్ నుంచి అమలులోకి రానున్న కొత్త ఆదేశాలు
- డెత్ సర్టిఫికెట్ కావాలంటే ఆధార్ సంఖ్యను ఇవ్వాల్సిందే
- లేకుంటే మరణ ధ్రువీకరణ జారీ కాదు
- కేంద్ర నిర్ణయంపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- తప్పనిసరి కాదని అర్ధరాత్రి వివరణ

6లో



జగన్‌పై గరం గరం





ప్రతిపక్షనేతపై విరుచుకుపడ్డ టీడీపీ నాయకులు

- ప్రతిపక్ష నేత మాటలు సరికాదన్న చినరాజప్ప
- సీఎంనే కాల్చాలంటే ఇక ప్రజల పరిస్థితేంటన్న సోమిరెడ్డి
- తాత తండ్రుల నుంచి అదే వారసత్వమన్న ఆదినారాయణరెడ్డి
- ఉన్మాదిని తలపిస్తున్న జగన్ ప్రవర్తన అన్న ప్రత్తిపాటి
- పులివెందుల రాజకీయాలు వద్దన్న మంత్రి అచ్చెన్నాయుడు
- ఫ్యాక్షన్‌కు రోల్‌మోడల్ అన్న పయ్యావుల కేశవ్

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతిపక్ష నేతపై అధికార పార్టీ నేతలు విరుచుకుపడ్డారు. సాక్షాత్తూ రాష్ట్రాధినేతపై చేసిన ఘాటు వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అధికారకాంక్షతో ముఖ్యమంత్రిపై జగన్ చేసిన వ్యాఖ్యల పట్ల విమర్శలు జోరందుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ప్రతిపక్ష నేత వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి నంద్యాలలో చేసిన తీవ్ర వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు, నేతలు మండిపడ్డారు. నంద్యాల సభ సందర్భంగా జగన్ చేసిన వ్యాఖ్యలను ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఖండించారు. నంద్యాలలో జగన్ ప్రవర్తన ఉన్మాదిని తలపించిందని విమర్శించారు. అలాగే నంద్యాలలో పులివెందుల రాజకీయాలు వద్దని పీ రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు. ఫ్యాక్షన్‌కు రోల్‌మోడల్‌గా వ్యవహరించడం తగదని టీడీపీ ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. అలాగే

మిగతా 6లో

తెలుగు రాష్ట్రాల్లో శ్రావణ శోభ

- వరలక్ష్మీ పూజలతో కిటకిటలాడిన దేవాలయాలు
- వరలక్ష్మీ అవతారంలో విజయవాడ కనకదుర్గమ్మ
- పరవశులైన భక్తులు



శిల్పా నామినేషన్ దాఖలు

- నామినేషన్ దాఖలు చేసిన శిల్పా మోహన్‌రెడ్డి
- ర్యాలీగా ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు
- గెలవకుంటే శాశ్వత రాజకీయాల నుంచి తప్పుకుంటా



కర్నూలు,సూర్యప్రతినిధి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం ఆయన తన ఇంటి వద్ద నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులతో కలిసి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వచ్చారు. అనంతరం శిల్పా మోహన్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో గెలవకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని శిల్పా మోహన్‌రెడ్డి ప్రకటించారు. టీడీపీ అభ్యర్థి ఓడితే మంత్రి భూమా అఖిలప్రియ రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. తన సవాల్‌ను స్వీకరించే దమ్ము టీడీపీ నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. రాజీనామా విషయంలో తనకు డ్రామాలు తనకు చేతకాదని, అందుకే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా లేఖ పంపానని మోహన్‌రెడ్డి సోదరుడు శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. శాసనమండలి మండలి చైర్మన్‌కు రాజీనామా లేఖ పంపినట్టు ఆయన వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన 21 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించే దమ్ము టీడీపీకి ఉందా అని ప్రశ్నించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా నంద్యాలలో తమదే గెలుపని విశ్వాసం వ్యక్తం చేశారు. శిల్పా కుటుంబం ఎప్పుడూ శాంతిని కోరుకుంటుందని చెప్పారు. దేవుడిచ్చిన దాంట్లో ఎంతోకొంత సమాజానికి మేం తిరిగి ఇస్తున్నాం.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

అడగ్గానే పట్టాదార్ పాస్‌బుక్

- పావుగంట సమయం.. పాతిక రూపాయల వ్యయం
- రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో ఎన్ఐసీ సహకారం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ రాష్ట్రస్థాయి కార్యాలయానికి విజయవాడలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్అండ్‌బీ భవన సముదాయంలో స్థలం కేటాయిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఏపీకి చురుకైన కార్య బృందాలను అందించి రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలందించాలన్న తమ లక్ష్యానికి తోడ్పాటునందించాలని ఆయన ఎన్ఐసీని కోరారు. రెవిన్యూ శాఖ ప్రవేశపెడుతున్న ఐటీ ఆధారిత నూతన సేవలను శుక్రవారం మధ్యాహ్నం తన కార్యాలయంలో ముఖ్యమంత్రి పరిశీలించారు. తనను కలిసేందుకు వచ్చిన ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ నీతావర్మతో కలిసి ముఖ్యమంత్రిఈ సమావేశంలోఎలక్ట్రానిక్ పట్టాదార్ పాస్‌పుస్తకాన్ని ప్రారంభించారు. మీభూమివెబ్ పోర్టల్‌పై అధికారులు ఇచ్చిన ప్రెజెంటేషన్ విని పలు సూచనలు చేశారు. ప్రభుత్వ శాఖల డిజిటలైజేషన్, ఆన్‌లైన్ సేవలు, ఇ-ప్రగతి వంటి కార్యక్రమాలను అమలు చేసి దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఏపీ రోల్‌మోడల్‌గా నిలిచిందని ముఖ్యమంత్రి ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్‌కు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలంటే ఇనుప బీరువల్లో దుమ్ము పేరుకుపోయి



అంతే ఇంతే!



పోయేలా ఉన్నారండీ, ఆసుపత్రికి కాదు ఆధర్ సెంటర్‌కు తీసుకువెళదాం

రాహుల్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి



- గుజరాత్‌లో ఘటన
- పగిలిన కారు అద్దాలు
- బీజేపీ గూండాల పనేనన్న రాహుల్ గాంధీ
- భయపడేది లేదని హెచ్చరిక

ధనేరా (గుజరాత్) : కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీకి గుజరాత్‌లో చేదు అనుభవం ఎదురైంది. వరదల కారణంగా నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి వారికి బాసటగా నిలవాలని రాహుల్ యత్నించగా నల్ల జెండాలతో స్వాగతం పలికారు. 'ప్రధాని

మిగతా 6లో

దశాబ్దాల కాంగ్రెస్ ఆధిపత్యానికి చెక్ చెప్పిన బీజేపీ

రాజ్యసభలో అతిపెద్ద పార్టీ

న్యూఢిల్లీ : ఇంత కాలం లోక్ సభలో పూర్తి మెజారిటీతో ఉండి, రాజ్యసభలో మైనారిటీలో పడి, బిల్లుల అమలు కోసం ఇబ్బందులు పడుతున్న బీజేపీ ఇకపై ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తామనుకున్న బిల్లులను అమలులోకి తెచ్చే స్థితిలోకి వచ్చింది. పార్టీ చరిత్రలో తొలిసారిగా రాజ్యసభలో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. దశాబ్దాల నుంచి కొనసాగుతున్న కాంగ్రెస్ ఆధిపత్యానికి పెద్దల సభలో చెక్ చెప్పింది. ఇటీవలే మధ్య ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎంపికైన సంపతీయ హులికే గురువారం ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయడంతో 65 ఏళ్ల పాటు రాజ్యసభలో అతిపెద్ద పార్టీగా కొనసాగిన కాంగ్రెస్ రెండో స్థానానికి పడిపోయింది. ఇప్పుడు రాజ్యసభలో కాంగ్రెస్ బలం



57 కాగా, బీజేపీ బలం 58కి చేరుకుంది. వచ్చే వారంలో పశ్చిమ బెంగాల్‌లో 6, గుజరాత్‌లో 3 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, బీజేపీ ఆధిపత్యం మరింతగా పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. గుజరాత్‌లో బీజేపీకి రెండు స్థానాలు ఖాయం కాగా, మరో స్థానం కోసం కాంగ్రెస్ నిలిపిన అహ్మద్ పటేల్‌కు బీజేపీ గట్టి పోటీ ఇస్తోంది. ఇక బెంగాల్‌లో ఒక స్థానం కాంగ్రెస్‌కు, ఐదు తృణమూల్ కాంగ్రెస్‌కు దక్కనున్నాయి. వచ్చే ఏడాదిలో 9 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, అసెంబ్లీ బలాబలాల ప్రకారం బీజేపీకి 8 స్థానాలు ఖాయంగా వస్తాయి.

ఎంబీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః ఎంబీసీలకు విద్య, న్యాయ, పరిపాలనా శాఖలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ ఎంబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాలప్ప ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఖైరతాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో కాలప్ప నేతృత్వంలోని 40 కుల సంఘాల నేతలు బీసీ కమిషన్ చైర్మన్ బిస. రాములుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా కాలప్ప మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని భారత రాజ్యాంగంలో రాశారని, అలాగే ఓబీసీలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరడం జరిగిందని, న్యాయశాఖలో, పరిపాలన శాఖలో కూడా రిజర్వేషన్లు అమలు చేసేలా కృషి చేయాలన్నారు. కుల సంఘాల పెద్దలు కులాల వారీగా జనాభా లెక్కలు తీయాలని, వారి సామాజిక, విద్యాపరమైన స్థితిగతులను, జీవన ప్రమాణాలను రాజకీయంగా, విద్యాపరంగా పరిశీలించి రిపోర్టు ఇవ్వాలని బీసీ కమిషన్ చైర్మన్ రాములను ఎంబీసీ సంక్షేమ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఎంబీసీలకు కేజీ టు పీజీ ఉచిత విద్య ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ఎంబీసీలకు వర్తింప చేయాలని కోరారు. ప్రైవేటు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

పెట్టుబడులతో భారీగా ఉపాధి అవకాశాలు

ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద రావు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ఎంప్లాయి మెంట్ వచ్చే అవకాశం ఉందని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. కోటప్పకొండ నెహ్రూ యువ కేంద్రంలో 15రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లా నిరుద్యోగ యువతి, యువకులకు సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకున్నవారు గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర పథకాలు, ప్రజల హక్కులు, చెట్ల వల్ల ఉపయోగాలు, నీటి సంరక్షణ విదానాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రాజకీయ నాయకుల్లో చదువు కున్న వారు చాల తక్కువగా ఉంటారు. అలాంటి గ్రామాల్లో నాయకులకు చైతన్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలుకు, వాటిపై ప్రజలకు అవగాహనకు మీరు సమాదానం కావాలని పిలుపునిచ్చారు. కుటుంబంలో స్త్రీ పురుషులు ఇద్దరూ కష్టపడితేనే ఆ కుటుంబ ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు వేలకోట్లు కర్చుపెట్టిన వాటి యొక్క ప్రచారం ప్రజల్లోకి వెల్లడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా అక్కడ శిక్షణ పొందిన 86 మంది యువతి, యువకులకు సర్టిఫికెట్లు అందించారు.

రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు అందించండి...


నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వంతో పాటు లు తగిన తోడ్పాటు అందించాలని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పిలుపునిచ్చారు. రాజుపాలెం మండలంలోని రెడ్డి గూడెం, బలిజేపల్లి, గణపవరం, ఇనిమెట్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా రెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వ సబ్సిడీపై ఇస్తున్న 12గేదెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకంపై దృష్టి పెట్టాలన్నారు. దేశంలో పాల సరఫరా కన్న డిమాండ్ ఎక్కువగా ఉందని కావున రైతులు పాడిపరిశ్రమపై దృష్టి పెడితే త్వరితగతిన వృద్ధి చెందవచ్చన్నారు. నేడు దేశవ్యాప్తంగా ఉన్న పాల సరఫరాలో గ్రామీణ ప్రాంత పాడి రైతుల నుండి స్వచ్ఛమైన పాలు లభిస్తున్నాయన్నారు. అనంతరం పాడి రైతులకు సబ్సిడీ దాణ పంపిణీ చేశారు. అనంతరం బలిజేపల్లి గ్రామంలో అంగన్వాడీ లకు వంట పాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల మాట్లాడుతూ అంగన్‌వాడీ పాఠశాలలు, సిబ్బంది అభివృద్ధి కి పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. అంగన్‌వాడీలు అక్కడకు వచ్చే చిన్నపిల్లలు, బాలింతలను సొంతపిల్లలు, అక్కచెల్లెల్లుగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గణపవరం గ్రామంలో శ్రీ పంచ పట్టాభిరామస్వామి, శ్రీరామలిగేశ్వర స్వామి వార్ల దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్పీకర్ గారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఇనిమెట్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



డిజిటల్ తరగతులను ప్రారంభించిన కోడెల...

గ్రామంలో కోత్తగా వేసిన సీసీ రోడ్లు ప్రారంభించడంతో పాటు 13లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతీ భవనం, చలపతిరావు సహకారంతో రాజుపాలెం మండలంలోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్ ఇనిమెట్ల గ్రామంలో ప్రారంభించారు. అనంతరం అక్కడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని క్లాస్ రూమ్స్ ను చలపతిరావు సహకారంతో డిజిటల్ తరగతులుగా మార్చడం చాల సంతోషంగా ఉందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మండలంలోని పాఠశాలల్లో చలపతిరావు సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్ ద్వారా విద్యార్థులకు నైపుణ్యతతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. సత్తెనపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో 2లక్షల రూపాయలతో బల్లల ఏర్పాటుకు , అమెరికా లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రజల ఆర్థిక స్థోమత తక్కువగా ఉన్నా స్థాయికి మించి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని కాబట్టి అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రం నుండి దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారేనని గుర్తుచేశారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యం పరిస్థితి అలాగే ఉందన్నారు. గ్రామాల్లో ప్రజలు ప్రభుత్వ బస్సులకన్న ప్రైవేట్ వాహనాలు ఎక్కువగా ఎక్కుతుండడంతో గ్రామీణ సర్వీసులు రద్దు చేయబడుతున్నాయన్నారు. విభజన తర్వాత నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎక్కడైన లోటు చేస్తుందా అని ప్రజలను ప్రశ్నించారు. 24గంటల విద్యుత్, పోలవరం నిర్మాణం, గోదావరి కృష్ణ కలయిక, పుష్కరాలు చేసుకుంటున్నామన్నారు. ఫించన్లు, గ్యాస్, రేషన్, ఇళ్లు, మరుగుదొడ్లు, శ్మశానవాటికలు, ఇంకుడు, పంటకుంటలు, వ్యవసాయానికి సబ్సిడీపై పనిముట్లు, సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీ గేదెలు, వివిధ కార్పోరేషన్ల ద్వారా రుణాలు, రోడ్లు ఇలా గత 60సంవత్సరాల్లో ఎప్పుడూ జరగని అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఇక ప్రత్యేకించి నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల పరిధిలో మనం చేసుకున్న శ్మశానవాటికలు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాల ద్వారా ప్రపంచం మొత్తం మనవైపు చూస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎవ్వరైనా డబ్బులు వసూళ్లు చేసినట్లు, ఇచ్చినట్లు తెలిస్తే ఇద్దరిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 5వేల పాఠశాలల్లో డిజిటల్ క్లాసుల ఏర్పాటు కృషి చేస్తున్నామన్నారు. ఏపీ నుంచి 500వందలకు పైగా లు అమెరికాలో ఉన్నతమైన స్థాయిలో ఉన్నారన్నారు. మేము అక్కడ ఉన్నా మనసు మొత్తం ఏపీ అభివృద్ధి పైనే ఉంటుందన్నారు. సీఎం రాష్ట్ర భవిష్యత్ కోసం పడుతున్న కష్టం, స్పీకర్ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్న తీరు చూసి మా వంతు సాయంగా చేయూతనివ్వడానికి ముందుకు వస్తున్నామన్నారు. నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల పరిధిలో స్పీకర్ గారు చేసిన మరుగుదొడ్లు, శ్మశానవాటికలు వంటివి ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. స్పీకర్ ఇస్తున్న ఈ స్పూర్తితోనే డిజిటల్ క్లాసులు, అంగన్వాడీ లు, శ్మశానవాటికల్లో వంటి వాటిలో లు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారన్నారు. సీఎం, స్పీకర్ స్పూర్తితో రాష్ట్రంలో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్, కోమటి జయరామ్, టీడీపీ యువనాయకులు కోడెల శివరామ్, చలపతిరావు ఇతర నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

టెట్ పరీక్ష ఫలితాలు విడుదల



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను శుక్రవారం విడుదలయ్యాయి. డెరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కిషన్, టెట్ ఫలితాలను విడుదల చేశారు. టెట్ పేపర్-1లో 57.37 శాతం, పేపర్-2లో 19.51 శాతం అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. టెట్ పరీక్షల్లో 98,883 మంది అభ్యర్థులు పేపర్-1 పరీక్ష రాయగా 56,708 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇక పేపర్-2 పరీక్షకు 2,30,932 మంది అభ్యర్థులు హాజరు కాగా 45,055 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. పేపర్-2(గణితం, సైన్స్) పరీక్షలో 20,323 మంది, పేపర్-2(సాంఘిక శాస్త్రం)పరీక్షల 24,732 మంది ఉత్తీర్ణ సాధించారన్నారు.జులై 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన టెట్ పరీక్షకు లక్షలాది మంది అభ్యర్థులు హాజరయ్యారు. పాఠశాలల్లో డ్రగ్స్ వినియోగంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు కిషన్ స్పందిస్తూ డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

జర్నలిస్టుల పట్ల తన వైఖరి మార్చుకోవాలి : జర్నలిస్టు సంఘాల నేతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః ఈ పార్లమెంటు సమావేశాల్లోనే జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధమైన హోదా కల్పించే బిల్లుకు రెండు సభలు ఆమోదం తెలుపుతూ పాస్ చేయాలని, అందుకు ప్రధాని నరేంద్రమోదీ చొరవ తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రధానితో పాటు పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 రాజకీయ పార్టీలకు కృష్ణయ్య లేఖలు రాశారు. ఈ బిల్లు ఆమోదం కోసం ప్రధాని ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. లోక్‌సభలో గత మార్చిలో ఆమోదం పొందిన ఈ బిల్లు రాజ్యసభలో కొన్ని పార్టీలు అడ్డు తగిలి సవరణ ప్రతిపాదనలు చేసి వీగిపోయేటట్లు చేయడం దురదృష్టకరమని అన్నారు. బీసీలకు చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో నేడు పార్లమెంటు ఎదుట వందలాది మంది బీసీలతో భారీ ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాలకు, అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించినప్పుడే భారతీయ సమాజం సజావుగా, సమర్థవంతంగా కొనసాగుతుందని, బలమైన సామాజిక వ్యవస్థ ఉన్నప్పుడే సమర్థవంతమైన ప్రభుత్వం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

చట్ట సభలలో బీసీ రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాటమే

- బీసీల ఎదుగుదలను అడ్డుకుంటున్న రాజకీయ పార్టీలు
- పంథా మార్చుకోకుంటే వచ్చే ఎన్నికలల్లో గుణపాఠం తప్పదు
- హక్కుల సాధనకై దేశ రాజధానిలో ఉద్యమాలు
- చలో ఢిల్లీకి కదలి వెళ్లిన వందలాది మంది బీసీలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ః దేశ వ్యాప్తంగా 56శాతం ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకాకం రాజీకీయ ప్రాతినిధ్యం దక్కాలంటే పార్లమెంటులో బిసి బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలని, చట్ట సభలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించేవరకు పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 5, 6, 7, 8 తేదీలలో జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమానికి శుక్రవారం తెలంగాణ ఎక్స్‌ప్రెస్, సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లలో వందలాది మంది బీసీ సంఘాల కార్యకర్తలు, బీసీ ఉద్యోగ సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. హైదరాబాద్‌లోని బీసీ భవన్ నుంచి సికింద్రాబాద్ వరకు కొనసాగిన ఈ ర్యాలీని కృష్ణయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను ఓట్లు వేయించుకుని, జెండాలు మోయించుకుని పార్లమెంటులో అడుగుపెట్టిన పార్టీలు, కనీసం బీసీ బిల్లు పై చర్చించకుండా..రాజకీయ కక్షలను సాధించుకోవడానికి పార్లమెంటును వేదికగా మార్చుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. దేశంలో మెజార్టీ ప్రజలైలన బీసీలను రాజకీయంగా అభివృద్ధి చెందనీయకుండా జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలతో పోటీబడి అణచివేస్తున్నారని తెలిపారు. భూ బిల్లులు, అణు బిల్లు, అంటూ గొంతు చించుకుంటున్న పార్టీలు, సమాజ సంపద సృష్టిస్తున్న ఉత్పత్తి కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు గడుస్తున్నా బీసీలకు దేశ వ్యాప్తంగా 15శాతం రాజకీయ ప్రాతినిధ్యం దక్కలేదన్నారు. ఇంత అన్యాయం ప్రపంచంలో మరెక్కడా లేదని ఆవేదన చెందారు. అక్రమంగా సంపాదించి, స్కాములు చేసిన అగ్రకుల నేతలు అసెంబ్లీ-పార్లమెంటు ఎన్నికలలో కోట్లు గుమ్మరించి, ఓటుకు నోటుతో బీసీలను అణగదొక్కుతూ చట్ట సభలలో తిష్ట వేస్తున్నారని ఆయన మండి పడ్డారు. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆయా అసెంబ్లీలలో బీసీ బిల్లు తీర్మాణం చేసి చేతులు దులుపుకున్నారని ఆయన ఆరోపించారు. హక్కుల సాధనకోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్నామని, మెజార్టీ ప్రజలను పాలనలో భాగస్వామ్యం కల్పించకపోతే ఈ దేశంలోని రాజకీయ పార్టీలకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేసేందుకు బీసీలను చైతన్యవంతులను చేస్తామని ఆయన హెచ్చరించారు. బీసీ నేతలు గుజ్జ కృష్ణ, గుజ్జ రమేష్, నీల వెంకటేష్, కోట్ల శ్రీనివాస్, కె.నర్సింహా గౌడ్, రామలింగం తదితర నేతలు ఢిల్లీకి తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.



సీఎం జర్నలిస్టుల పట్ల తన వైఖరి మార్చుకోవాలి : జర్నలిస్టు సంఘాల నేతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఒక తెలుగు దినపత్రికను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జర్నలిస్టు సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య (టీడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్‌యూజే) ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) ఆధ్వర్యంలో నగరంలోని గన్‌పార్క్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన వైఖరి మార్చుకోవాలని జర్నలిస్టు సంఘాల నేతలు ఎం.సోమయ్య, బసవపున్నయ్యలు సూచించారు. ప్రభుత్వ ప్రకటనలు నిలిపివేయడం ద్వారా ఉద్యోగుల పొట్టగొడుతున్నారని విమర్శించారు. రాజకీయ కారణలతో అందులో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి అన్యాయం చేయరాదని వారు విజ్ఞప్తి చేశారు. ప్రకటనలు నిలిపివేయడం భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోవడంలో బాగమేనని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను వారు తీవ్రంగా ఖండించారు.

మా నాయకుడి వల్లే అభివృద్ధి



అనంతపురం, సూర్య ప్రధాన ప్రతినిధి : పెనుగొండ నియోజకవర్గం గోరంట్లలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం మంత్రులు పరిటాల సునీత, దేవినేని ఉమా, కె.ఎస్ జవహర్, ఎంపి నిమ్మల కిష్టప్ప, స్థానిక ఎమ్మెల్యే బి.కె పార్థసారథి ప్రార ంభించారు. ఈ సందర్భంగా మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ నంద్యాల సభలో ముఖ్యమంత్రిపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ప్రవర్తన ఉన్మాదిలా ఉందని, చంపే అలవాటు మీ సంస్కృతి, ఆ సంస్కృతే తన భర్త పరిటాల రవి ని హత్య చేయించిందన్నారు. తన భర్త పరిటాల రవి ని పట్టపగలు హత్య చేయి ంచిది నువ్వు, మీ తండ్రి కాదా అని ప్రశ్నించారు. పరిటాల రవి తో పాటు ఎం తో మందిని పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. జగన్‌ది నీచ సంస్కృతి అని, తమ నాయకుడి గురించి మాట్లాడే హక్కు ఆయనకు లేదన్నారు. తమ నాయకుడు హత్యా రాజకీయాలకు వ్యతిరేకమని, ఈ రోజు మేం తలచుకుంటే ఒక్క రోజు కూడ నడిరోడ్డుపై నువ్వు తిరగలేవని పరిటాల సునీత అన్నారు. పిచ్చి పట్టిన కుక్కలా జగన్ మాట్లాడుతున్నాడని, జగన్ నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ చేస్తున్న అభివృద్ధి మీకు కనిపించడం లేదా అని పరిటాల సునీత ప్రశ్నించారు. రైతు రుణ మాఫీ, డ్వాక్రా రుణ మాఫీ, పెంక్షన్లు ఇంకా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేస్తున్నామంటే అది మా నాయకుడి వల్లే సాధ్యమని పేర్కొన్నారు.

ప్రజా జీవితంలో హుందాగా వ్యవహరించాలి

ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజా జీవితంలో ఉన్నవారు హుందాగా వ్యవహరించాలి గాని, సహనం కోల్పోరాదని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, కాబోయే ముఖ్యమంత్రిని తానేనని చెప్పుకునే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిని పట్టుకుని బజార్లో నిలబెట్టి కాల్చేయాలనడం సరికాదని, ఇటువంటి భాషను ఎవరు ఉపయోగించినా రాజకీయాలకు అతీతంగా తీవ్రంగా ఖండించాల్సిందేన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తే అనేక రూపాల్లో నిరసన తెలుపుకోవచ్చని, విమర్శించనూ వచ్చని, అంతే గాని పార్టీకి అధ్యక్షుడిగా, గౌరవ ప్రదమైన ప్రతిపక్ష నేత హోదాలో ఉండి కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు చౌకబారుగా మాట్లాడటం వల్ల సీఎం వైఫల్యాన్ని, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపాలన్న అసలు ఉద్దేశం మరుగున పడుతుందన్నారు. అనుచిత పదజాలంపైనే చర్చ జరిగే అవకాశం ఉంటుందని, అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను తప్పుబట్టడం, తామైతే ఏం చేస్తామో చెప్పుకోవడంలో తప్పు లేదని, దేనికైనా ఓ పద్ధతి ఉంటుందన్నారు.

ప్రతి సోమవారం ప్రజావాణి

- జన్మ భూమి మా వూరు కార్యక్రమం
- ఏపీ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్

న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజాసమస్యల పరిష్కార వేదికగా ప్రజావాణి జన్మ భూమి - మా వూరు కార్యక్రమాన్ని వారం వారం ప్రతి సోమవారం సాయంత్రం ఆంధ్ర ప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమీషనర్ కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ చెప్పారు. ఏపీ భవన్ పరిధిలోని వివిధ కార్యాలయాలను, ప్రభుత్వ వైద్య కేంద్రాన్ని, కాంటీన్ ను శుక్రవారం రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ సందర్శించి అక్కడి సిబ్బందితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ లో నివాసముంటున్న తెలుగు వారు తమ స్వగ్రామాల్లో ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి వారినుంచి అర్జీలు, విజ్ఞాపనలు స్వీకరించి సంబంధిత శాఖాధిపతుల ద్వారా పరిష్కరించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పూర్తితో ప్రతి సోమవారం సాయంత్రం 5గంటల నుంచి 6గంటల మధ్య ఏపీ భవన్ రెసిడెంట్ కమీషనర్ కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా జన్మ భూమి-మావూరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అత్యవసర పరిస్థితులలో 011-23382031 / 9871115754 నెంబర్లలో సంప్రదించ వచ్చని, కమీషనర్ వారికి తమ అర్జీలను సమర్పించుకొనేందుకు ఫోన్ ద్వారా కూడా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ వివరించారు. ఇందుకు స్థానికంగా వున్న ఢిల్లీ లోని తెలుగు సంఘాల వారు కూడా సహకరించి జన్మ భూమి-మా వూరు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు తమ వంతు తోడ్పాటు నివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం గురజాడ సమావేశ మందిరంలో కాంటీన్ సిబ్బంది, యాజమాన్యం, సంబందిత విభాగాలవారితో సమావేశమై వారి సమస్యలు, కాంటీన్ అభివృద్ధి, మెరుగైన సేవల గురించి చర్చించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనురాగం, ఆత్మీయత, రుచికరమైన వంటకాలు, భోజన, వసతి సౌకర్యాలకు పెట్టింది పేరని, ఈ పేరుకు మరింత సార్థకత చేకూర్చేందుకు కాంటీన్ సిబ్బంది వ్యక్తిగత శ్రద్ధతో కృషి చేయాలని సూచించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. జన్మ భూమి-మా వూరు కార్యక్రమానికి పాత్రికేయులు సహకారం అందించాలని ప్రవీణ్ ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో తెలుగు వారి ప్రతిష్టను మరింత ద్విగుణీకృతం చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చేందుకు పాత్రికేయులు అధికార యంత్రాంగానికి తమవంతు తోడ్పాతునివ్వాలని రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ పాత్రికేయులతో పరిచయ కార్యక్రమాన్ని గురజాడ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేంద్రం నుంచి పొందే అనుమతులు, మంజూర్లకు అనుసంధానంగా ఎపి భవన్ అధికార యంత్రాంగం వారధిగా కృషి చేస్తున్నాదని చెప్పారు. ఇందుకు గాను ఆయా శాఖల వారిగా సమన్వయ అధికారులను ఏర్పాటుచేసి కేంద్ర ప్రభుత్వ అధికారులు, మంత్రివర్యుల కార్యాలయాలతో సమన్వయంతో కృషి చేస్తున్నట్లు వివరించారు. అడిషనల్ రెసిడెంట్ కమీషనర్ డాక్టర్ ఆర్జా శ్రీకాంత్, ఓ ఎస్ డి అపర్ణ, డిప్యూటీ కమీషనర్ సూర్యనారాయణ ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.



జగిత్యాల చుట్టూ 3 బై పాస్ రోడ్లు వేయండి

కేంద్ర మంత్రి గడ్కరీ ని కలసిన ఎంపీ కవిత

న్యూ ఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః నూతనంగా ఏర్పడిన జగిత్యాల జిల్లా కేంద్రం చుట్టూ బైపాస్ రోడ్లు వేయాలని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత బృందం కేంద్ర రోడ్లు, హైవేస్, షిప్పింగ్ మంత్రి నితిన్ గడ్కరీ ని కోరారు. శుక్రవారం నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో కలిసి ఆమె గడ్కరీ ని కలిశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న జగిత్యాల టౌన్ కు ధర్మపురి, కరీంనగర్, కోరుట్ల -మెట్ పల్లి నుండీ వచ్చే వాహనాలు టౌన్ లో ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్నాయని కవిత మంత్రి గడ్కరీ కి వివరించారు. ధర్మపురి నుండి వచ్చే వాహనాల కోసం చల్ గల్-పొలాస వరకు బై పాస్ రోడ్ నిర్మించాలని కోరారు. అలాగే చల్ గల్, అంతర్గామ్ మీదుగా దరూర్ లేదా రాజారామ్ వంకు నిజామాబాద్- కరీంనగర్ రోడ్ ను కలిపేలా మరో బైపాస్ రోడ్ వేయాలని కోరారు. 563-63రహదారిని కలిపేలా దరూర్, నర్సింగపూర్ మీదుగా పొలాస వరకు బైపాస్ రోడ్ వేయాలని



ఎంపి కవిత నితిన్ గడ్కరీ ని కోరారు.

వైఎస్ జగన్‌ను తిట్టడానికే సోమిరెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు



కర్నూలు,సూర్యప్రతినిధి: రాష్ట్రంలో అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారని వైసీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా విమర్శించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయించిన 21 మంది ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్ మాటలకు జవాబు చెప్పే ధైర్యం టీడీపీ ఉందా అని ప్రశ్నించారు. నంద్యాల సభలో జగన్ మాట్లాడిన మాటలను టీడీపీ నేతలు వక్రీకరిస్తున్నారని ఆరోపించారు.అసెంబ్లీ సాక్షిగా జగన్‌ను టీడీపీ నేతలు అనరాని మాటలు అన్నారని గుర్తు చేశారు. టీడీపీ నాయకులు మాట్లాడితే చాగంటి ప్రవచనాలు వైసీపీ నేతలు మాట్లాడితే బూతులా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎంత నీచుడో చెప్పాల్సిన పనిలేదన్నారు. నడిరోడ్డు మీద వంగవీటి మోహన్‌రంగాను హత్య చేయించారని ఆరోపించారు. వైఎస్ రాజారెడ్డిని చంపిన వారికి ఆశ్రయం ఇచ్చింది టీడీపీ కాదా అని నిలదీశారు. చంద్రబాబే రౌడీ, ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

చంద్రబాబును కలిసిన ఉపాధ్యాయులు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : టీచర్ ఎమ్మెల్సీ రామకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబును శుక్రవారం వెలగపూడి సచివాలయంలో ఎయిడెడ్, మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కలిశారు. ఎయిడెడ్ స్కూళ్లలో 14 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న పదోన్నతులు, నియామకాలపై స్పందించి ఉత్తర్వులు జారీచేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు ఉపాధ్యాయ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నియామకం ద్వారా రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న 2200 మంది ఉపాధ్యాయులకు 3 మాసాలుగా జీతాలు అందడం లేదని ముఖ్యమంత్రి దృష్టికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీసుకువచ్చారుఉ. కేంద్రంతో మాట్లాడి సానుకూలంగా సమస్యను పరిష్కరించి వెంటనే జీతాలు అందేలా చర్యలు తీసుకుంటామని సీయం చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. ఒక ప్రతినిధి బృందాన్ని తీసుకుని ఢిల్లీ వెళ్లి సంబంధిత అధికారులను కలిసి మాట్లాడాలని ఎమ్మెల్సీ రామకృష్ణను ముఖ్యమంత్రి ఆదేశించారు.

బ్యూటీషియన్‌పై 8న అవగాహన సదస్సు : జోగు రామన్న



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: నాయీబ్రాహ్మణులను ఆర్థకంగా బలోపేతం చేసి వారికి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ నెల 8న తెలంగాణ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ బేగంపేట్ ప్యాలెస్, యుఎస్ కౌన్సేట్ దగ్గర నాయీబ్రాహ్మణ సోదర సోదరీమణుల కొరకు హేర్ స్టైల్స్, బ్యూటీషియన్ పై ఆధునాతన యంత్రాల ప్రదర్శన, డెమో నిర్వహించనున్నారు. ఉదయం 9గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనలో 5నుంచి 10మంది పూర్తి సుశిక్షుతులైన టెక్నీషియన్స్‌తో సెమినార్స్ కూడా ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

ఈ ప్రదర్శనకు రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఒక్కొక్క జిల్లా నుండి వృత్తి నైపుణ్యత గల 20 మందిని, హైదరబాద్ జిల్లా నుంచి 100మందిని పంపవలసిందిగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారులను కోరడమైందని తెలిపారు. నాయిబ్రాహ్మణ నాయకులతో చర్చించి వారి జాబితాను ఒక రోజు ముందు పంపవలసిందిగా కోరామని, వారికి భోజన వసతి కల్పించినట్లు మంత్రి తెలిపారు.

వర్షాలు వచ్చే లోగా...

హరితహారంలో ప్రత్యామ్నాయంపై దృష్టి పెట్టాలి

- నాటిన మొక్కల రక్షణ, నీటి సౌకర్యం ఏర్పాటుపై ప్రత్యేక చర్యలు
- పెద్ద మొత్తంలో మొక్కలు నాటినచోట తప్పనిసరిగా ఫెన్సింగ్ ఏర్పాటు
- పట్టణ ప్రాంతాల్లో సుందరమైన అర్బన్ పార్క్ ల ఏర్పాటుకు ప్రాధాన్యత
- ఆదిలాబాద్, నాగ్‌పూర్ హైవేపై ఎవెన్యూ ప్లాంటేషన్ పనుల ప్రారంభం
- హరితహారం పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః వాతావరణ శాఖ అంచనాల ప్రకారం వర్షాభావ పరిస్థితి మరికొద్ది రోజులు కొనసాగే అవకాశమున్నందున హరితహారంలో భాగంగా నాటిన మొక్కల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లాల అధికారులను అటవీ శాఖ ఉన్నతాధికారులు కోరారు. డ్రై స్పెల్ రోజుల్లో హరితహారంలో ప్రత్యామ్నాయ పనులపై దృష్టి పెట్టాలని సూచించారు. మూడో విడత హరితహారంలో భాగంగా ఇప్పటికే 17 కోట్లకుపైగా మొక్కలు నాటడం పూర్తి అయిందని అధికారులు వెల్లడించారు. తాజా పరిస్థితిపై సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల అధికారులతో అటవీశాఖ ఉన్నతాధికారులు సమీక్షించారు. ప్రజలు, గ్రీన్ బ్రిగేడ్, పారిశ్రామిక, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మొక్కలకు నీటి సౌకర్యాన్ని కొనసాగించాలని తెలిపారు. పెద్ద మొత్తంలో మొక్కలు నాటిన బ్లాక్ ప్లాంటేషన్ రక్షణ కోసం తప్పని సరిగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లు, గ్రామాల వెంట నాటిన మొక్కలకు ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలన్నారు. చనిపోయిన మొక్కలను మార్చి కొత్తవి పెట్టడం, మళ్లీ వర్షాల సమయంలో నాటే మొక్కల కోసం ముందుస్తు పిట్టింగ్ (గుంతలు తవ్వటం) తగిన సంఖ్యలో చేపట్టాలని చెప్పారు. కచ్చితమైన ప్రణాళికతో ఈ పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా అటవీ శాఖ సిబ్బందికి ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారు. ఇక నేషనల్ హైవేస్ అథారిటీ నిధులు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నందున అదిలాబాద్ హై వేపై ఎవెన్యూ ప్లాంటేషన్ ను మూడు వరుసల్లో చేపట్టాలని, ప్రతీ 5 కిలో మీటర్లకు ఒక థీమ్ ప్రకారం.. పూలు, నీడను ఇచ్చే మొక్కలను నాటాలని ఆదేశించారు. రైల్వేస్, ఎన్టీపీసీ లాంటి సంస్థలు పెద్ద ఎత్తున తమ ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేస్తున్నందున వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అటవీ శాఖ బ్లాక్ ల్లో అర్బన్ పార్క్ ల ఏర్పాటుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పట్టణ ప్రాంతాల వెంట ఉన్న అటవీ భూముల్లో వీటి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఇలాంటి పార్క్ లకు వచ్చేవారి అటవీ సంరక్షణ



ప్రాధాన్యతను తెలుసుకోవటం పాటు, బిజీ లైఫ్ నుంచి సేద తీరేలా తీర్చిదిద్దనున్నట్లు అధికారులు తెలిపారు. అటవీ సంరక్షణ ప్రధాన అధికారి(వైల్డ్ లైఫ్) గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మనోరంజన్ భాంజాను వీడియో కాన్ఫనెన్స్ లో అధికారులు, సిబ్బంది అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు అటవీ సంరక్షణ అధికారులు పృద్వీరాజ్, రఘువీర్, మునీంద్ర, డోబ్రియల్, లోకేష్ జైస్వాల్, సునీల్ కుమార్ గుప్తా, శోభ, స్వర్గం శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల అస్వస్థత



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను సోమాజిగూడలోని యశోదా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గత కొంత కాలంగా అల్సర్ సమస్యతో బాధపడుతున్న మంత్రి తుమ్మలకు రక్తపు వాంతులు అయ్యాయి.యశోదా ఆస్పత్రిలో డాక్టర్. ఎంవీ రావు మాట్లాడుతూ.. మంత్రి తుమ్మలకు రక్తంతో కూడిన వాంతులు అయినట్లు తెలిపారు. మంత్రికి బీపీ తగ్గించి బ్లీడింగ్‌ను అదుపు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం తుమ్మలకు ఎలాంటి సమస్య లేదన్నారు. అయితే పూర్తిగా కోలుకునేందుకు మరో రెండ జుల పాటు ఆయనను ఐసీయూలో అబ్జర్వేషన్‌లో ఉంచి చికిత్స అందించనున్నట్లు వివరించారు. అస్వస్థతకు గురైన మంత్రి తుమ్మలను పార్టీ నేతలు పరామర్శించారు.

టీడీపీకి మాజీ ఎమ్మెల్యే రాజీనామా



ఒంగోలు, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రకాశం జిల్లా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తెదేపాకు రాజీనామా చేశా రు. 2014 ఎన్నికల్లో గిద్దలూరు నియోజ కవర్గం నుంచి పోటీ చేసిన రాంబాబు వైకాపా అభ్యర్థి అశోక్‌పై ఓడిపోయారు. అనంతర రాజకీయ పరిణామాల నేపథ్య ంలో వైకాపా ఎమ్మెల్యే అశోక్ గత ఏడాది తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. ఈ విషయమై గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఉన్న అన్నా రాంబాబు అభ్యంతరం వ్యక్తం చేస్తూ వచ్చారు. అయితే పార్టీ పెద్దల వద్ద తన అభ్యంతరాలను మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో రాజీనామా చేస్తు న్నట్టు శుక్రవారం ప్రకటించారు. అయితే ఏ పార్టీలో తాను చేరేది లేదని స్పష్టం చేశారు. తనకు జరిగిన అన్యాయంపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియ జేస్తానని చెప్పారు.

అధికార లాంఛనాలతో భార్గవ అంత్యక్రియలు



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధిః ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబి వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ పుష్ప మిత్ర భార్గవ అంత్యక్రియలు శుక్రవారం అధికార లాంఛనాలతో జూబ్లీ హిల్స్‌లోని మహా ప్రస్థానంలో జరిగాయి. జీఏడీ (ప్రోటోకాల్) కార్యదర్శి అర్వింద్ సింగ్, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎం.ప్రశాంతి, ఆర్డీవో చంద్ర కళ తదితరులు అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. గౌరవ సూచకంగా పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి నివాళ్లర్పించారు. ఆయన పార్థీవ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్, సిపిఐ కార్యదర్శి నారాయణ, మాజీ ఎంపీ అజీజ్‌పాషా, పౌరహక్కుల నేత కల్పనా కన్నాభిరాన్, బయోమాటిక్ ఎండీ వరప్రసాద్‌రెడ్డి, సీసీఎంబీ మాజీ డైరెక్టర్ లాల్‌జాన్‌పాషా, డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, ప్రొఫెసర్‌రమా మెల్కోటీ, ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావు, వినయ్, ఫోరం ఫర్ఏ బెటర్ హైదరాబాద్ అధ్యక్షుడు వేదకుమార్, రంగారావు, తదితరులు నివాళ్లర్పించారు. అనతరం భార్గవ కుమారుడు మోహిత్‌భార్గవ, కూతురు వనితా భట్టాచార్యను పరామర్శించారు. ముందుగా ఉప్పల్‌లోని ప్రశాంతినగర్‌లోని ఆయన నివాసం నుంచి ఆయన పార్థీవ దేహాన్ని మహాప్రస్థానానికి మధ్యాహ్నం 2.30గంటలకు తీసుకువచ్చారు. డాక్టర్ భార్గవ ఆగస్టు ఒకటిన మృతిచెందారు.

లేడీ డాన్ సంగీత ఉచ్చులో బడా బాబులు

పోలీసుల విచారణలో సంగీత వెల్లడి

హైదరాబాద్, సూర్యప్రతినిధిః నైజీరియన్ డ్రగ్స్ ముఠా కేసులో అరెస్టు అయిన లేడీ డాన్ సంగీత పోలీసుల విచారణలో పలు కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. మూడు రోజుల పాటు జరిగిన ఈ విచారణలో అనేక విషయాలు వెలుగు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సంగీతకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. ఆమె ఓ వైపు డ్రగ్స్ విక్రయిస్తూనే మరోవైపు వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలింది. అలాగే తన మాట వినకపోతే యువతుల న్యూడ్ ఫోటోలను చూపించి బ్లాక్ మెయిల్ పాల్పడినట్లు తెలుస్తోంది. ప్రియుడు జాన్‌తో కలిసి సంగీత నగర శివారులోని ఇంజనీరింగ్ విద్యార్థులకు డ్రగ్స్ సప్లయి చేసేది. బంజారాహిల్స్‌కు చెందిన పలువురి ప్రముఖుల పిల్లలు ఆమె ఉచ్చులో ఉన్నట్లు విచారణలో వెలుగు చూశాయి. ఇందుకు సంబంధించి ఆరుగురిని ప్రశ్నించిన పోలీసులు, వారి రక్త నమూనాలును సేకరించారు.

కాగా విజయవాడకు చెందిన పాలపర్తి సంగీతకు పెళ్లయిన ఆరు నెలలకే భర్త చనిపోయాడు. అనంతరం విజయవాడలోని ఓ కాల్‌సెంటర్‌లో పనిచేస్తున్న సమయంలో ఆమెకు ఫేస్‌బుక్‌లో



సూడాన్‌కు చెందిన ఓ అమ్మాయి పరిచయమైంది. కొంతకాలానికి సంగీత హైదరాబాద్‌కు మకాం మార్చగా.. ఆ సూడాన్ స్నేహితురాలి ద్వారా నైజీరియాకు చెందిన ఒజుకు కాస్మోస్, అతడి స్నేహితులతో పరిచయమైంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరి నుంచి వారితో కలసి డ్రగ్స్ అక్రమ రవాణాలో భాగస్వామిగా మారింది. రాజేంద్రనగర్ ఠాణా పరిధిలోని బండ్లగూడ సన్‌సిటీలో ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకొని ఒజుకు కాస్మోస్‌తో కలసి ఉంటోంది. కాస్మోస్ గాబ్రిల్ అనే స్నేహితుడి సహాయంతో కొకైన్, బ్రౌన్‌షుగర్, అంఫిటమైన్ టాబ్లెట్‌లను తీసుకొచ్చి... తన స్నేహితులు జాన్ ఒకొరి, సిరిల్, హెన్రీ, సంగీతలతో కలసి హైదరాబాద్‌లో సరఫరా చేస్తున్నాడు.

సంగీత పేరు మీద బ్యాంకు ఖాతా, డెబిట్ కార్డు తీసుకుని వినియోగిస్తున్నాడు. జాన్, సిరిల్‌లు నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్నారు. కొందరు నైజీరియన్లు డ్రగ్స్ విక్రయిస్తున్నారనే సమాచారంతో రాచకొండ ఎస్‌వోటీ, ఎల్‌బీ నగర్ పోలీసులు నిఘాపెట్టారు. ఈ క్రమంలోనే గతనెల 23న ఎల్‌బీనగర్ బస్టాపులో సంగీతను, జాన్‌ను అదుపులోకి తీసుకుని..

మూడు గ్రాముల కొకైన్, 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం సంగీత వెల్లడించిన వివరాల మేరకు.. సన్‌సిటీలోని నివాసంలో దాడి చేసి కాస్మోస్‌ను అరెస్టు చేసి, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. కాస్మోస్ ఇచ్చిన సమాచారంతో మేడ్చల్ జిల్లా యాప్రాల్‌లోని తిరు అపార్ట్‌మెంట్‌లో, సిరిల్ అనే ముఠా సభ్యుడి నివాసంలో కార్డన్ సెర్చ్ చేపట్టి మరో ముగ్గురిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

నంద్యాల బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్



కర్నూలు,సూర్యప్రతినిధి: నంద్యాలలో వైసీపీ పార్టీ బహిరంగ సభ విజయవంత మైందని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. ఆయన ఈ సందర్భంగా నంద్యాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అంబటి రాంబాబు శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడం హర్షణీయమన్నారు. ఆయనను చూసి చంద్రబాబు బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. మరో పార్టీలోకి వెళ్లాల్సి వస్తే రాజీనామా చేయడం నైతిక విలువలకు నిదర్శనమని అంబటి అన్నారు. గతంలోనూ వై సీపీలోకి వచ్చిన ఎమ్మెల్యేలను రాజీనామా చేయించిన ఘన చరిత్ర వైసీపీదేనని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.అప్పట్లో రాజీనామాలను స్పీకర్ ఆమోదించకపోతే పోరాటం చేసి ఆమోదింపచేసుకుని ఎన్నికలకు వెళ్లామన్నారు. కర్నూలు జిల్లాలో ఐదుగురు వైసీపీ ఎమ్మెల్యేలు పార్టీ మారారని, వారిలో ఏ ఒక్కరితో అయినా రాజీనామా చేయించారా అని అంబటి చంద్రబాబును సూటీగా ప్రశ్నించారు. అఖిలప్రియ, ఎస్వీ మోహన్ రెడ్డి తొలుత రాజీనామా చేసి ఆ తర్వాత నంద్యాల ప్రజలను ఓట్లు అడగాలన్నారు. కేశవరెడ్డి బాధితులకు న్యాయం చేసిన తర్వాతే ఆదినారాయణరెడ్డి ఓట్లు అడగాలని అన్నారు. నంద్యాల బహిరంగ సభ విజయవంతం అవడాన్ని జీర్ణించుకోలేని టీడీపీ నేతలు, మంత్రులు అవాకులు చెవాకులు పేలుతున్నారని అంబటి మండి పడ్డారు.

వర్షాకాలంలోను వట్టిపోతున్న ప్రధాన ప్రాజెక్టులు



- ఇబ్బడి, ముబ్బడిగా నీటిని వినియోగిస్తున్న ఎగువరాషాట్రలు
- శ్రీశైలం, సాగర్‌కు చుక్క నీరు చేరని వైనం
- సాగు అవసరాలే కాదు తాగునీటికి కష్టాలు తప్పేలా లేవు
- కృష్ణా జలాలతో విద్యుదుత్పత్తి చేస్తున్న మహారాష్ట్ర
- ఆల్మట్టి, నారాయణపూర్‌లో నీటిని నిల్వ చేసుకుంటున్న కర్నాటక

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు వర్షాకాలంలోను వట్టిపోతున్నాయి. గోదావరి పరివాహక ప్రాంతంలో పరిస్థితి కాసింత ఫర్వాలేదనిపించినా, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో సరైన వర్షాలు లేకపోవడంతో ప్రధాన ప్రాజెక్టుల్లోకి ఇప్పటి వరకు చుక్క నీరువచ్చి చేరలేదు. ప్రధానమైన సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులో ప్రస్తుతం వినియోగార్హమైన నీరు ఒక టీఎంసీ కూడా లేకపోవడం రెండు రాష్ట్రాలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇరు రాష్ట్రాల తాగునీటి అవసరాల కోసం ఇటీవలే శ్రీశైలం నుంచి 2 టీఎంసీలు వదిలితే అందులో సాగర్‌కు చేరింది కేవలం 1.33 టీఎంసీలే కావడం విశేషం. మిగతా 0.6 టీఎంసీల నీరు ఆవిరి అయిపోయింది. ఇప్పుడా నీటి కోసం కూడా తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తుతోంది. వర్షాలు తొలుత సకాలంలో కురిసిన కృష్ణా పరివాహక ప్రాంత ప్రాజెక్టులేవీ నిండకపోవడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. తెలుగు రాష్ట్రాలు నీటికోసం అల్లాడుతుంటే, ఎగువన ఉన్న మహారాష్ట్ర, కర్ణాటకలు మాత్రం నీటిని అడ్డగోలుగా వాడేసుకుంటున్నాయి. ప్రాజెక్టుల్లోకి వచ్చిన నీటిని వచ్చినట్టు విద్యుదుత్పత్తి, సాగు అవసరాలకు వినియోగించుకుంటున్నాయి. మహారాష్ట్ర అయితే కోయినా ప్రాజెక్టులో జల విద్యుదుత్పత్తి చేస్తూ, నీటిని వృథాగా సముద్రంలోకి వదిలేస్తున్నది. కర్ణాటకకు గత పక్షం రోజుల్లో 120 టీఎంసీల మేర నీరొచ్చినా చుక్క నీటిని దిగువకు వదలకుండా నిల్వ చేసుకోవడంతోపాటు, కాల్వల ద్వారా సాగు అవసరాలకు మళ్లిస్తోంది. దీంతో దిగువకు చుక్క నీరు రాక తెలంగాణ, ఏపీలు విలవిల్లాడుతున్నాయి.

మహారాష్ట్ర పరిధిలో కృష్ణా నదిపై 13, భీమా నదిపై ఉన్న 25 ప్రాజెక్టులలో 65 నుంచి 80 శాతం వరకు నీటి నిల్వలున్నాయి. బేసిన్ ప్రధాన ప్రాజెక్టుగా ఉన్న కోయినాలో కొద్దిరోజుల కిందే విద్యుదుత్పత్తి మొదలుపెట్టి, 50 నుంచి 60 టీఎంసీల నీటిని వాడేసుకున్నారు. విద్యుదుత్పత్తి చేయగా దిగువకు వెళ్లే నీటిలో కొంత సాగు అవసరాలకు మళ్లించగా, మిగతా నీరు వృథాగా అరేబియా సముద్రంలోకి వెళుతోంది. ఇక కర్ణాటక కూడా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులను నింపుకొంటూ, అటు విద్యుదుత్పత్తికి, సాగు అవసరాలకు వినియోగిస్తోంది. ఇలా ఎగువ రాష్ట్రాలు తమకున్న నికర జలాల కేటాయింపుల పేరిట వచ్చిన నీటిని వచ్చినట్లు వాడుకోవడంతో దిగువకు చుక్క నీరు చేరడం లేదు. దీనికితోడు ప్రస్తుతం ఎగువ ప్రాజెక్టులకు నీటి ప్రవాహం తగ్గడంతో దిగువన మన ప్రాజెక్టులకు నీటి రాక మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కనినిస్తున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వంకు ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయం



అమరావతి,సూర్యప్రతినిధి: ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి పితాని సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని కార్మిక శాఖ మంత్రి కార్యలయంలో ఇన్సూరెన్సు మెడికల్ సర్వీసు డిపార్టీమెంట్ అధికారులతో మంత్రి పితాని సత్యనారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖపట్నం ,విజయవాడ, తిరుపతి, రాజమండ్రి లో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిల వైద్య సదుపాల గురించి అధికారులు మంత్రితో చర్చించారు. మంత్రి పితాని మాట్లాడుతూ వైజాగ్ ఈఎస్ఐ ఆసుపత్రి భవనం పూర్తిగా పాతపడటంతో నూతన భవనం నిర్మాణానికి లేదా వేరే భవనం చూసి ఈఎస్ఐ ఆసుపత్రి మార్చలనీ మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 78 ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఉన్నాయని,అందులో 66 డిస్పెన్సరీలు అద్దె భవనాలలో వైద్య సేవలు అందిస్తున్నాయని,12 డిస్పెన్సరీలకు ప్రభుత్వ భవనాలు ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో అద్దె భవనాలు ఉన్న చోట్ల స్థలం కేటాయించి శాశ్వత భవనాల నిర్మాణానికై ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. జిల్లాల వారిగా కొత్త ఈఎస్ఐ డిస్పెన్సరీలు పెంపుకు ప్రభుత్వం ప్రయాత్నిస్తుందని,త్వరలో డిస్పెన్సరీలు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

ఇంగితం లేకుండా మాట్లాడుతోన్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ విమర్శించారు. ఆ పార్టీ నేతలు ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. విపక్షనేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే టీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కాంగ్రెస్‌నేతలు కోర్టుల్లో కేసులు వేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నది నిజం కాదా? అని ఆయన ప్రశ్నించారు. విపక్షాలు చేసే పనులను బట్టే ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శలు గుప్పించారన్నారు. దానికి కాంగ్రెస్ నేతలు నెత్తి, నోరు బాదుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్‌నేతలు మాట్లాడేముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ నేతలకు ఇప్పటి నుంచే ఓటమి భయం పట్టుకుందన్న ఆయన, ఏం చేస్తున్నారో, ఎందుకు చేస్తున్నారో వారికే తెలియడం లేదన్నారు ఎద్దేవా చేశారు.

సాగరతీరంలో ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియం

- నౌకాదళ విజయాలలో తనదైన భూమికను పోషించిన టియు -142
- పర్యాటకంగా విశాఖ సిగలో మరో విశిష్టత, కొత్త ఒరవడి
- వచ్చే నెలలో అందుబాటులోకి రానున్న ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియం
- రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో విశాఖ సాగర తీరాన ఏర్పాటు
- ఏపీ పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : పర్యాటక రంగానికి కొత్త వరవడులు అద్దుతూ, టియు-142 నావల్ మారిటైమ్ ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియంను వచ్చే నెలలో సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నామని ఆంధ్రప్రదేశ్‌పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఇది పర్యాటకంగా విశాఖ సిగలో మరో విశిష్టత వంటిదని, సెప్టెంబర్లో ఈ మ్యూజియం పర్యాటకులకు కనువిందు చేయనుందని వివరించారు. రూ.5కోట్ల అంచనా వ్యయంతో దీనిని విశాఖ సాగర తీరాన ఏర్పాటు చేస్తుండగా వివిధ రకాల పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. గురువారం సచివాలయంలో పర్యాటక ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించిన మీనా టియు-142 మ్యూజియం ఏర్పాటు పనుల పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు. నౌకాదళ విజయాలలో తనదైన భూమికను పోషించిన టియు-142 రామకృష్ణ బీచ్‌లో కురుసుర సబ్ మెరైన్ సమీపంలో తెలుగు నేలపై ప్రదర్శన శాలగా కొలువుదీరటం విశేషమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి అశోకగజపతిరాజుల కృషి ఫలితంగా కేంద్రప్రభుత్వం దీనిని మనకు కేటాయించిందన్నారు. 29 సంవత్సరాల పాటు రక్షణ దళంలో సేవలు అందించగా, విమాన విడిభాగాలను సముద్రతీరాన తిరిగి బిగించే పనులు సాగుతున్నాయన్నారు. పర్యాటక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధన్యతను ఇస్తుండగా, రానున్న రోజుల్లో రాష్ట్రం పర్యాటకాంధ్రప్రదేశ్‌గా మారుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. వందల కోట్ల రూపాయల విలువైన పర్యాటక ప్రాజెక్టులు వివిధ దశలలో ఉన్నాయని, అవి పూర్తి కావటానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. గ్రామీణ పర్యాటక రంగానికి కొత్త ఊపిరులు ఊదుతూ చేపట్టిన విలేజ్ టూరిజం ప్రాజెక్టులు ఆగస్టు 20 నాటికి ప్రారంభం కావాలని సమావేశం నేపథ్యంలో అధికారులను ఆదేశించారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారానే పనులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యాటక పెట్టుబడి దారుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రంలో పూర్తి సమాచారం సిద్దంగా ఉండాలని, సాఫ్ట్, హార్డ్ కాపీల రూపంలో వాటిని వినియోగదారులకు అందించాలన్నారు. వారు సమాచారం కోసం ఉన్నతాధికారులను కలవవలసిన అవసరం లేకుండా ఈ కేంద్రం పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి లక్ష్మణమూర్తి, ఎస్కార్ట్ అధికారి ప్రసాద్, ఛీఫ్ ఇంజనీర్ నయిముల్లా ఇతర అధికారులు సాంబశివ రాజు, రత్నప్రభ తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం
editpage@suryaa.com

“దేశంలో 13.28 కోట్ల ఎల్‌పిజి కనెక్షన్లు ఉండగా ఏడాదికి సుమారుగా 14.33 మిలియన్ టన్నుల వంట గ్యాస్‌ను వినియోగిస్తున్నారు. గతంలో ఎల్‌పిజిని కేవలం పట్టణాల్లోని ఎగువ మధ్య తరగతి ప్రజలు వినియోగించే వారు కాగా తాజా లెక్కల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోని 19 మిలియన్ ఇళ్లలో ఎల్‌పిజి వినియోగిస్తున్నట్లు తేలింది. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పిస్తామని, మహిళల కంట నీరు రాకుండా చేస్తామని బీరాలు పలికిన ప్రభుత్వ పెద్దలు గ్యాస్ సబ్సిడీ కోతలతో మరింత బాధ పెడుతున్నారు. 2015 నాటికి ఇంకా ఐదున్నర కోట్ల మంది గ్రామీణ వినియోగదారులకు ఎల్‌పిజిని అలవాటు చేయాలని ఎల్‌పిజి వినియోగానికి సంబంధించిన విజన్ డాక్యుమెంటులో ఆయిల్ కంపెనీలు రాసుకున్నాయి. గ్యాస్ వాడకాన్ని అలవాటు చేసి ఆ తరువాత సబ్సిడీ కుదింపు పేరుతో వినియోగ దారులను చక్రబం ధంలో ఇరికించడం ఏపాటి ధర్మమో పాలకులకే తెలియాలి. మరో పక్క కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2011-12 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని ఆయిల్ కంపెనీలు రూ. 1,38,541 కోట్లు నష్టాలకు గురయ్యాయి.”

ఎల్‌పిజి సబ్సిడీలో కోతా? హేతుబద్ధమా?

గృహావసరాలకు వినియోగిస్తున్న వంట గ్యాస్‌పై అమలు చేస్తున్న సబ్సిడీ విధానానికి స్వస్తి పలకాలని తాము నిశ్చయించినట్లు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలియజేసింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థ (ఒఎంసి)లకు ఈ ఏడాది మే నెలలో జారీ చేసిన ఉత్తర్వుల్లో వచ్చే ఏడాది మార్చి నాటికి సబ్సిడీ మొత్తాన్ని తుడిచిపెట్టేంత వరకు ఎల్‌పిజి సిలిండర్ల 'ధర'ను క్రమక్రమంగా పెచ్చించేందుకు ఆ సంస్థలకు అధికారం ఇచ్చినట్లు పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పార్లమెంట్‌కు తెలియజేశారు. ఆ ప్రకటన దరిమిలా ప్రతిపక్షాల నుంచి రాజకీయ ఒత్తిడి రావడంతో సబ్సిడీకి కోత పెట్టే బదులు 'హేతుబద్ధం' చేస్తున్నట్లు మంత్రి ఒక రోజు తరువాత వివరణ ఇవ్వవలసి వచ్చింది. అయితే, మొదట చేసిన ప్రకటన ప్రభుత్వ అసలు ఉద్దేశం ఏమిటో సుస్పష్టం చేసింది. ఇంతకు ముందు సబ్సిడీ సిలిండర్ల ధరను నెలకు రూ. 2 మేర హెచ్చించుకుంటూ వచ్చేందుకు ఒఎంసిలకు ప్రభుత్వం క్రితం సంవత్సరం జూలైలో అనుమతి ఇచ్చింది. అందువల్ల నెలకు రూ. 4 మేర హెచ్చించాలన్న తాజా ఉత్తర్వు సబ్సిడీలను పూర్తిగా తొలగించాలన్న ప్రకటిత లక్ష్యంతో జారీ అయినా ఇంధన సబ్సిడీకి కోత పెట్టాలన్న విధానాన్ని మరింత త్వరగా అమలు చేయబోతున్నట్లు సూచిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు పతనం కావడం వల్ల ప్రభుత్వంపై భారం ఇప్పటికే సడలిందన్నది ఈ సందర్భంగా గమనార్హం. ఆ క్రూడాయిల్ ధరల పతనం వల్ల స్థానిక మార్కెట్‌లో సబ్సిడీ వంట గ్యాస్ ధరకు, సబ్సిడీయేతర వంట గ్యాస్ ధరకు మధ్య అంతరం తగ్గింది. గడచిన మే నెలలో సబ్సిడీయేతర ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ. 86 మేర ఒఎంసిలు పెంచాయి. అప్పుడు 14.2 కిలోల సిలిండర్ ధర రూ. 737గా ఉంది. అయితే, 2013 ద్వితీయార్థం చివరలోని ధరతో పోలిస్తే సబ్సిడీయేతర ఎల్‌పిజి సిలిండర్ తక్కువ ఖరీదైనదే. 2013 ద్వితీయార్థం చివర్లో ఆ సిలిండర్ ధర రూ. 1250గా ఉన్నది. 2014 జనవరి తరువాత ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు పడిపోవడంతో సబ్సిడీయేతర ఎల్‌పిజి సిలిండర్ ధర ప్రస్తుతం నాలుగు సంవత్సరాల క్రితపు ధరలో మూడింట రెండు వంతులు ఉన్నది. ఈ పరిస్థితి నుంచి మరింత ప్రయోజనం పొందాలన్న ప్రభుత్వ ఆకాంక్షను ధర్మేంద్ర ప్రధాన్ ఈ మధ్య చేసిన ప్రకటనలు వెల్లడిస్తున్నాయి. అంతర్జాతీయ చమురు ధరలు రానున్న మాసాలలో మరింత తగ్గుతాయన్న అంచనాతోనే ఎల్‌పిజి సిలిండర్ ధరలను క్రమంగా హెచ్చిస్తూ పోవాలని చమురు సంస్థలను ప్రభుత్వం ఆదేశించినట్లు విదితం అవుతోంది. ప్రభుత్వం తాజా కేంద్ర బడ్జెట్‌లో చమురు సబ్సిడీ నిమిత్తం దాదాపు రూ. 25 వేల కోట్లు కేటాయించింది. 2013 ఆర్థిక సంవత్సరంలోని మొత్తం చమురు సబ్సిడీ బిల్లు (రమారమి ఒక లక్ష కోట్ల రూపాయలు)లో ఇది పాతిక శాతం.

దేశంలో 13.28 కోట్ల ఎల్‌పిజి కనెక్షన్లు ఉండగా ఏడాదికి సుమారుగా 14.33 మిలియన్ టన్నుల వంట గ్యాస్‌ను వినియోగిస్తున్నారు. గతంలో ఎల్‌పిజిని కేవలం పట్టణాల్లోని ఎగువ మధ్య తరగతి ప్రజలు వినియోగించే వారు కాగా తాజా లెక్కల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోని 19 మిలియన్ ఇళ్లలో ఎల్‌పిజి వినియోగిస్తున్నట్లు తేలింది. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పిస్తామని, మహిళల కంట నీరు రాకుండా చేస్తామని బీరాలు పలికిన ప్రభుత్వ పెద్దలు గ్యాస్ సబ్సిడీ కోతలతో మరింత బాధ పెడుతున్నారు. 2015 నాటికి ఇంకా ఐదున్నర కోట్ల మంది గ్రామీణ వినియోగదారులకు ఎల్‌పిజిని అలవాటు చేయాలని ఎల్‌పిజి వినియోగానికి సంబంధించిన విజన్ డాక్యుమెంటులో ఆయిల్ కంపెనీలు రాసుకున్నాయి. గ్యాస్ వాడకాన్ని అలవాటు చేసి ఆ తరువాత సబ్సిడీ కుదింపు పేరుతో వినియోగ దారులను చక్రబంధంలో ఇరికించడం ఏపాటి ధర్మమో పాలకులకే తెలియాలి. మరో పక్క కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2011-12 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని ఆయిల్ కంపెనీలు రూ. 1,38,541 కోట్లు నష్టాలకు గురయ్యాయి. 2014-15 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం ఈ నష్టం రూ. 46 వేల కోట్లు. ఈ మొత్తంలో స్వచ్ఛందంగా ఎల్‌పిజి రాయితీ వదులుకున్న కారణంగా రూ. 850 కోట్లు మిగిలాయి. తరువాత రోజువారీ ధరల సవరణకు దిగిన తరువాత అదనంగా వెయ్యి కోట్ల మేరకు నష్టాలు తగ్గాయి. ఇప్పుడు పెంచుతున్న ధరల వల్ల మరి రెండు సంవత్సరాల తరువాత రూ. 20 వేల కోట్లు మిగులుతాయని అంచనా. ఆ సమయానికి కేంద్రం ఖజానాపై భారం మరి రూ. 20 వేల కోట్లు ఉండవచ్చని నిపుణుల భావన. దానిని కూడా తగ్గించేందుకు పన్ను చెల్లించే వారికి గ్యాస్ రాయితీని, పెట్రో రాయితీని తొలగించాలనే ఆలోచనలో మోడీ ప్రభుత్వం ఉంది. సబ్సిడీలో కోత ద్రవ్య క్రమశిక్షణను మరింత దృఢం చేస్తుంది. గడచిన కొన్ని సంవత్సరాలుగా నేరుగా నగదు బదిలీ విధానం అమలు నిరుపేదలకు సబ్సిడీలను మరింత అర్థవంతం చేయడానికి దోహదం చేసింది. తద్వారా అనవసర వ్యయాన్ని గణనీయంగా తగ్గించగలిగారు. అదే కాలంలో చమురు ధరల పతనం వల్ల వినియోగదారులను అంతగా నొప్పించకుండా వంట గ్యాస్ సబ్సిడీని ఉపసంహరించేందుకు ఇదే అనువైన సమయం అని ప్రభుత్వం భావించి ఉండవచ్చు. దాదాపు 18 కోట్ల మంది ప్రజలు సబ్సిడీ గ్యాస్ సిలిండర్లపై ఆధారపడుతున్నారని అంచనా. వారిలో అధిక సంఖ్యాకులు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు. అందువల్ల ఎల్‌పిజి సబ్సిడీని పూర్తిగా రద్దు చేయడం వారికి నష్టదాయకం కాదని వాదించడం కష్టం కాగలదు. వాస్తవానికి మున్ముందు చమురు ధరలు పెరిగిన పక్షంలో ఆ భారాన్ని భరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నా ఆశ్చర్యపోనక్కరలేదు. ఎందుకంటే అలా చేయడం వల్ల వినియోగదారులకు నష్టాన్ని తగ్గించవచ్చు. అయితే, ప్రస్తుతం చమురు ధరలు తక్కువగా ఉన్న పరిస్థితిని ప్రభుత్వం సద్వినియోగం చేసుకునే విధంపైనే అది ఆధారపడి ఉంటుంది. వంట గ్యాస్ ధర శాశ్వతంగా తక్కువ స్థాయిలో ఉండేలా చేయడం ప్రధాన లక్ష్యం కావాలి. తద్వారా సబ్సిడీల నిర్వహణ బాధ్యత నుంచి ప్రభుత్వాన్ని తప్పించాలి.

దీర్ఘ కాలంలో వినియోగదారులపై భారాన్ని సడలించడానికి, అంతర్జాతీయ చమురు ధరల ఒత్తిడి నుంచి బడ్జెట్‌కు విముక్తి కలిగించడానికి ఇది ఏకైక మార్గం. వంట గ్యాస్‌కు సంబంధించిన మార్కెట్‌ను ప్రభుత్వ పరిధిలో నుంచి తప్పించడం వల్ల మార్కెట్‌లో పోటీ మరింత పెరుగుతుంది. అది కూడా వినియోగదారులకు మేలు చేస్తుంది.

పునర్విభజన ప్రయోజనమెవరికి



దుర్గం రవిందర్

- పునర్విభజనను వ్యతిరేకిస్తున్న బిజెపి
- తటస్థంగా కాంగ్రెస్
- నియోజకవర్గాల పెంచాలంటున్న టిడిపి
- వ్యతిరేకిస్తున్న వైసిపి పార్టీ
- ఎటూ తేల్చని కేంద్రం



రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అసెంబ్లీ సీట్ల పెంపుదలకు పట్టుదలతోనే ఉన్నారు.కాని ఆగస్టు మొదట్లో వచ్చిన వార్తలను బట్టి తెలంగాణా ముఖ్య మంత్రి కొంత పట్టు సడలించినట్లు తెలుస్తున్నది..తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల గడువు ప్రకారం 2019 ఏప్రిల్‌లో వచ్చేట్లయితే 2018 బడ్జెట్ సమావేశాల లోపు నియోజక వర్గాల పునర్విభజన బిల్లు ఆమోదం పొందాలి. చట్టసవరణ జరిగి కొత్త అసెంబ్లీ నియోజక వర్గాలు ఏర్పడితే తెలంగాణలో 119 నుంచి 153కు ఆంధ్రలో 175 నుంచి 225కు పెరుగుతాయి. అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన జరిగితే స్థూలంగా ఒక్కో పార్లమెంట్ సెగ్మెంట్ లో రెండు అసెంబ్లీ స్థానాలు పెరుగుతాయి

అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజనపై బీజేపీలో తర్జన భర్జనలు జరుగుతున్నాయి. సీట్ల పెంపుదల వెనక ప్రధాన రాజకీయ పార్టీల వారికి ఎవరి వ్యూహాలు వారికి ఉన్నాయి,ఉంటాయి . తెలంగాణలో2019 నాటికి ప్రాధాన శక్తిగా ఎదగాలన్న ఆలోచన బీజేపీ కుంది.అసెంబ్లీ సీట్లు పెంచకుంటే టిఆర్ఎస్, కాంగ్రెస్‌లోని అసంతృప్తనేతలు తమ వైపునకు వస్తారని తద్వారా తమ పార్టీ బలపడుతుందని తెలంగాణా బీజేపీనేతలు భావిస్తున్నట్లు కథనాలు వెలువడ్డాయి. కారణాలు ఏమయితేనేమి రాష్ట్రపతి ఎన్నికలతో పాటు గతంలో పలు బిల్లులకు టిఆర్ఎస్ కేంద్రానికి బేషరతు మద్దతునిచ్చింది. డీమానిటైసెషన్ ,బ్యాంక్ ల వీలినం,స్వచ్ఛభారత్ లాంటి అనేక అంశాల్లో తెలంగాణా కేంద్రానికి తల ఊపింది.అయినా కేంద్రం టి ఆర్ ఎస్ పట్ల సానుకూలంగా లేదు. తెలంగాణా లో తను బలపడాలంటే టి ఆర్ ఎస్ బలహీన పడాలన్నది బి జె పి నీతిగా ఉన్నది. అసెంబ్లీ సీట్ల పెంపుదలకు కేంద్రం అవసరమైన చట్ట సవరణ చేయాల్సి ఉంది. రాజ్యాంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఆర్టికల్ 170 కి మొత్తంగా సవరణ చేయనవసరం లేదు. ప్రతిపాదిత మార్పు కేవలం రెండు రెండుష్ట్రాలకు పరిమితమైనందున ఈ చట్ట సవరణకు రాజ్యసభలో సాధారణ మెజారిటీ సరిపోతుంది. అలాగే సవరణ బిల్లు సగం రాష్ట్రాలు లేదా పది రాష్ట్రాల అసెంబ్లీలో ఆమోదం పొందాలని కుడా లేదు. కేంద్ర మంత్రి మండలిలో అసెంబ్లీ స్థానాల పెంపుదలకు ఆమోదం పొందిన వెంటనే పునర్విభజన ప్రక్రియ ప్రారంబం అవుతుంది.

రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజనకు అవసరమైన చట్టపరమైన బాధ్యతలు పూర్తిచేసి నియోజకవర్గాల తుది ముసాయిదా రూపొందించటానికి డీలిమిటేషన్ కమిషన్‌కు గరిష్టంగా 6 నెలలు సరిపోతుంది. కొత్త నియోజకవర్గాలను నోటిఫై చేసిన తర్వాత ఎన్నికలకు మరో ఆరు నెలలు సరిపోతుంది. అనగా సీట్ల పెంపు సవరణ బిల్లు 2018 ఫిబ్రవరి లోపు పార్లమెంటు ఆమోదం పొందితేనే సీట్ల పెంపుదల సాధ్యం అవుతుంది.మనది ఎంత ప్రజాస్వామ్యం అనుకున్నా ఇక్కడ ముఖ్యమైన నిర్ణయాలన్నీ అంతిమంగా ప్రదానమంత్రి అభిష్టం మేరకే జరుగుతాయి. ఆయన ఊ అంటేనే అన్ని ఫార్మాలిటీలు చక చక అయి పోతాయి.లేదంటే అ గొంగడి వేసిన చోటే ఉంటుంది.

రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించి, కేంద్రంలో కొంత కదలిక కనపడింది.కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు ఈ విషయంలో కొంత చొరవ తీసుకున్నారు.లెజిస్లేటివ్ డిపార్ట్ మెంట్ క్యాబినెట్ నోట్‌తో పాటు నియోజక వర్గాల పునర్విభజన ముసాయిదా బిల్లునూ రూపొందించి, మూడు ఆప్షన్స్‌తో న్యాయశాఖ ఆమోదంతో హోం శాఖకు పంపిందని సమాచారం వచ్చింది. ఆర్టికల్ 170 లోని మూడవ క్లాజ్ ప్రకారం,2026 తర్వాత ప్రచురితమైన మొదటి జనాభా లెక్కలతోనే పునర్విభజన చేయాలి. క్లాజ్ లోని నిబంధన ఏపీ ఆర్గనైజేషన్ యాక్ట్2014 లోని సెక్షన్ 26 లో వున్న అసెంబ్లీ సీట్ల పెంపుదల అమలు తెలంగాణ,ఏపీ రాష్ట్రాలకు ఆ క్లాజ్ వర్తించదు, కాని రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే క్లాజ్ 3 లో వున్న నిబంధన కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలకు వర్తించదు. 2026 దాకా నియోజక వర్గాల పెంపు లేదన్న నిబంధన లోక్‌సభా స్థానాలకే గానీ అసెంబ్లీ స్థానాలకు వర్తించదు అని కుడా సవరణ చేయాలి. ఈ మూడు ఆప్షన్స్ లో ఒక దాన్ని తొలుత కేంద్ర హోం శాఖ ఆమోదించాలి. ఆ తర్వాత క్యాబినెట్‌కు తుది ముసాయిదా పంపి ఆమోదం పొందాలి. ఇందుకు సీట్ల పెంపుసవరణ బిల్లు 2018 ఫిబ్రవరి లోపు పార్లమెంటు ఆమోదం పొందాలి

రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాలలో జనాభా దాదాపు సమానంగావుండాలి. లేదా 10శాతం కంటే ఎక్కువ లేదా తక్కువ ఉండవచ్చు. కానీ పార్లమెంటరీ నియోజక వర్గం సరిహద్దు మార్చకుండా దాని పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలనుఏడూ నుంచి 9 చేస్తే తెలంగాణలోని మల్కాజ్‌గిరి, చేవెళ్ల, సికింద్రాబాద్, వరంగల్,ఆంధ్రాలో విశాఖ, విజయవాడ అసెంబ్లీ నియోజకవర్గాలలో జనాభా సగటుకంటే 20 నుంచి 80 శాతం అధికంగా వుంటుంది. దీంతో రాజ్యాంగ ఉల్లం ఘన క్రింద న్యాయస్తానాలలో కేసులు దాఖలయ్యే అవకాశమున్నది.2026 వరకు పార్లమెంటరీ నియోజకవర్గాల సంఖ్య మార్చకూడదని వుంది కానీ సరిహద్దులు మారకూడదని లేదు. అందుకే తెలంగాణలోని (పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురయ్యే)ఏడు మండలాలను ఆంధ్రకు బదలాయించిన తరువాత కేంద్ర హోంశాఖ, ఎన్నికల సంఘం వాటిని రాజమండ్రి , ఏలూరు లోక్‌సభ నియోజక వర్గాలలో కలిపింది. దీనివల్ల ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల సరిహద్దులు మారాయి,ఓటర్ల సంఖ్యలోను మార్పు వచ్చింది.

బీజేపీ రాష్ట్రపతి అభ్యర్థికి మద్దతునిచ్చిన నేపథ్యంలో అసెంబ్లీ సీట్ల పెంపుదల వద్దని వైయస్సార్‌సిపి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.తెలంగాణలో సీట్ల పెంపుదల పట్ల కాంగ్రెస్ నిరాసక్తంగానే ఉంది. అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన జరిగితే అప్పుడు ఆలోచిద్దాం లే అనే ధోరణిలో ఉంది. కొత్త నియోజక వర్గాల లో సరైన నాయకత్వం లేక ఇబ్బందులు పడతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుకుంటూన్నట్లు వార్తలు వచ్చాయి. కానీ వారు బయటపడి వ్యతిరేకించడం లేదు.కావాలని డిమాండ్ కుడా చేయడం లేదు.ఏ.పి లో మాత్రం నియోజక వర్గాల పునర్విభజన వద్దని అంటున్నారు.

తెలంగాణలో జిల్లాల సంఖ్య పెంపు పలు కొత్త సమస్యలను సృష్టించింది.ఒక అసెంబ్లీ సెగ్మెంట్ పరిది ఒకే జిల్లాలో ఉండాలన్నది సాదారణ పరిపాలనా సూత్రం.చట్టం,న్యాయస్తానాలు తమ తీర్పుల్లో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నాయి కుడా. అందుకే జిల్లా యూనిట్ కాకుండా పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోనే అసెంబ్లీ స్థానాలను పునర్విభజన చేయాలని టి అర్ ఎస్ అంటున్నది. ఎస్సీ అసెంబ్లీ, పార్లమెంటరీ స్థానాలు ఆయా జిల్లాలు, రాష్ట్రంలో ఒకేచోట లేదా పక్కపక్కన ఎక్కువ వచ్చినప్పుడు వాటిని ఇతర ప్రాంతాలకు పంపిణీ చేసే వెసులు బాటును డీలిమిటేషన్ ఆక్ట్ సెక్షన్ 9/1 సి కలిపిస్తున్నది. పునర్విభజనను ఇప్పుడు 2001 జనాభా ప్రకారం కాకుండా 2011 జనాభా లెక్కల ప్రకారమే జరపాలి, లేని పక్షంలో కొన్ని జిల్లాలకు వచ్చే అసెంబ్లీ నియోజక వర్గాల సంఖ్య, అలాగే ఎస్సీసీట్ల సంఖ్యలో తేడా వచ్చే తగ్గే అవకాశముంది.

2011 సెన్సస్ ప్రకారం కులాల జనాభాను దృష్టిలో పెట్టుకొని ఆయా నియోజకవర్గాల రిజర్వేషన్లు, సరిహద్దులు మార్చాలని 2018 లో కేంద్రప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు కేంద్రం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఆ తరువాత పార్లమెంటులో బిల్లు పెట్టి, అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాలలో మార్పులు చేసింది. డీలిమిటేషన్ ఆక్ట్ ప్రకారం పునర్విభజన ప్రక్రియలో భాగంగా వర్కింగ్ పేపర్‌ను అనుబంధ సభ్యులు (శాసనసభ్యులు, ఎంపీలు)తో చర్చించి, సలహాలు తీసుకొని ప్రజలకు నివేదించడానికిగాను ముసాయిదా తయారుచేసి వారి అభ్యంతరాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాలి. ఈ ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ తర్వాతనే తుది ముసాయిదా ప్రకటించాలి. రాష్ట్ర విభజనచట్టం లో ఈ ప్రక్రియ గురించిన ప్రస్తావన లేదు. కేంద్ర హోం శాఖకు పంపిన ముసాయిదా బిల్లులోని మూడు అంశాలపై కేంద్ర ప్రభుత్వం న్యాయ సలహాలు తీసుకోవాలి. వాటిని సవరించకుండా అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను చేపడితే అది వివాదాస్పదమయ్యే అవకాశముంది

చరిత్రలో ఈరోజు


ఆగస్టు 5

జననాలు
1908: చక్రపాణి, బహుభాషావేత్త, తెలుగు రచయిత
1930: నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, చంద్రుడిపై కాలు పెట్టిన మొదటి మనిషి.
మరణాలు
1895: ఫ్రెడరిక్ ఎంగెల్స్, జర్మన్ సామాజిక శాస్త్రవేత్త, రచయిత, రాజకీయ సిద్ధాంతవాది, తత్త్వవేత్త.
1991: సొయిచిరో హోండా, హోండా కంపెనీని స్థాపికుడు
1984: రిచర్డ్ బర్టన్, హాలీవుడ్ నటుడు
1997: బోడేపూడి వెంకటేశ్వరరావు, కమ్యునిష్టు నాయకుడు.

చక్రపాణి

ఆలూరు వెంకట సుబ్బారావు (ఆగస్టు 5, 1908 - సెప్టెంబరు 24, 1975) (కలంపేరు చక్రపాణి) ప్రఖ్యాతి పొందిన బహుభాషావేత్త, తెలుగు రచయిత, పత్రికా సంపాదకుడు, సినీ నిర్మాత, దర్శకుడు. చందమామ-విజయా కంబైన్స్ నిర్మాణ సంస్థను స్థాపించిన వారిలో ఒకడు. 1949-1950లో నాగిరెడ్డి, చక్రపాణి కలవడం, కలసి విజయా ప్రొడక్షన్స్ స్థాపించి, సినిమాలు తీయాలని నిర్ణయించడం జరిగింది. అప్పటి నుంచి వాహినీ స్టుడియోలో తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషలలో దాదావు 35 చిత్రాలను రూపొందించారు. ఇద్దరూ కలసి షావుకారు, పాతాళ భైరవి, మాయాబజార్, గుండమ్మ కథ, మిస్సమ్మ, అప్పు చేసి పప్పుకూడు లాంటి ప్రముఖ సినిమాలు తీశారు. సినిమాలే కాక చక్రపాణి నాగిరెడ్డితో కలసి పిల్లల కోసం చందమామ కథల పుస్తకం ప్రారంభించాడు.

ఫ్రెడరిక్ ఎంగెల్స్



ఫ్రెడరిక్ ఎంగెల్స్ (నవంబరు 28, 1820 ఆగస్టు 5, 1895) ఒక జర్మన్ సామాజిక శాస్త్రవేత్త, రచయిత, రాజకీయ సిద్ధాంతవాది, తత్త్వవేత్త, మరియు కార్ల్ మార్క్సుతో పాటు మార్క్సిస్టు సిద్ధాంతానికి పితామహుడు. 1845లో తన వ్యక్తిగత పరిశీలనలు, పరిశోధన ఆధారంగా ఇంగ్లాండులోని కార్మిక వర్గాల యొక్క స్థితిగతులపై పుస్తకాన్ని ప్రచురించాడు. 1848లో కార్ల్ మార్క్సుతో పాటు కమ్యూనిస్టు మానిఫెస్టోని రచించాడు, ఆ తరువాత దాస్ క్యాపిటల్ రచించడానికి మరియు పరిశోధించుటకు మార్క్సుకు తన ఆర్థిక సహాయాన్ని అందించాడు. ఆయన, కారల్ మార్క్సుతో రచించిన కమ్యూనిస్టు మానిఫెస్టో వర్గ పోరాట సిద్ధాంతాన్ని ప్రవచించింది (క్లాస్ స్ట్రగుల్). గతితార్కిక భౌతిక వాదాన్ని కూడా వివరించింది.

నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్




నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ (ఆగస్టు 5, 1930 - ఆగష్టు 25, 2012) అమెరికాకు చెందిన ఒక పూర్వపు వ్యోమగామి, పరీక్షా చోదకుడు (పైలట్), విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్, మరియు యు.ఎస్. నావికదళ చోదకుడు (అవియేటర్). ఇతను చంద్రుడిపై కాలు మోపిన మొదటి మానవుడు. ఇతడి మొదటి అంతరిక్ష నౌక జెమినీ 8 1966లో ప్రయోగింపబడినది, దీనికి ఇతను మొదటి కమాండ్ పైలట్. ఈ కార్యక్రమంలో, మొదటి మానవ సహిత అంతరిక్ష నౌకలో తోటి పైలట్ డేవిడ్ స్కాట్తో ప్రయాణించాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ యొక్క రెండవ మరియు ఆఖరి దఫా అంతరిక్ష ప్రయాణం అపోలో 11 చంద్రుడిపై యాత్ర మిషన్ కొరకు జూలై 20 1969 న అమలుపరచబడింది. ఈ మిషన్‌లో ఆర్మ్‌స్ట్రాంగ్ మరియు బజ్జ్ ఆల్డ్రిన్ చంద్రుడిపై కాలుమోపి రెండున్నర గంటల సమయం సంచరించారు. ఆ సమయంలో మైకేల్ కాలిన్స్ కమాండ్ మాడ్యూల్ నందే ఉండి కక్ష్యలో పరిభ్రమించసాగాడు. అపోలో-11 నింగికెగిసిన తరువాత ఆర్మ్‌స్ట్రాంగ్ గుండెలయ నిముషానికి 109 చొప్పున విపరీతంగా పెరిగింది. జెమిని-8 వాహనంలో ఉన్న శబ్దంకన్నా విపరీత స్థాయిలో అపోలో 11 శబ్దం ఉంది.

బడుగుల ఆత్మ గౌరవం



డా॥ చలమల్ల వెంకటేశ్వర్లు 9346311388

- తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బిసిలలో ఆత్మ గౌరవం
- ఎక్స్‌గ్రేషియా 2 లక్షల నుండి 5 లక్షలకు పెంపు
- వృత్తులను కాపాడుకుంటూనే ఆధునికీకరణ
- బిసిలకై 119 రెసిడెన్షియల్ పాఠశాలలు
- మార్కెట్ కమిటీలలో బిసిలకు రిజర్వ్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బడుగు బలహీన వర్గాల్లో ముఖ్యంగా బిసిలలో ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం పెరిగిందనడంలో సందేహం లేదు. ఆంధ్ర పరాయి పాలన నుండి తెలంగాణ విముక్తి ఒకఆత్మ గౌరవం, అస్థిత్వం, స్వయంపాలన ఈ నేలకు ఆ లక్షణాలు ఉన్నాయనడంలో అతిశయోక్తి కాదు. వివిధ కులవృత్తులకు తెలంగాణ ప్రాంతం మాగాణం. నేత, గీత, గొర్ల, చేపల పెంపకం కానుండి మొదలు పెడితే గ్రామీణ ప్రాంతం మొత్తంగా వివిధ వృత్తులతో ఉండేది. కాని ప్రపంచీకరణ వచ్చాక వృత్తులన్ని ధ్వంసం అయి ఆకలి చావులు, ఆత్మ హత్యలతో ఉండే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక పథకాలు తెలంగాణ సబ్బండ సమాజానికి ఒక దిక్సూచయ్యాయి. అది మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, హరితహారం, డబుల్ బెడ్రూమ్, టి.హబ్, గ్రామ జ్యోతి, నిరంతర విద్యుత్తు, ఆసరా, సన్న బియ్యం ఆహారం, రూ॥ కె.జి బియ్యం, టి.ఎస్.ఐ.పాస్, షీటీమ్, కళ్యాణ లకీ, షాది ముబారక్, రైతు ఋణ మాఫి, కెజి టు పిజి. స్వచ్ఛ తెలంగాణ మొ॥ దేశానికి ఆదర్శం.బిసి వృత్తి కులాల్లో ప్రత్యేకంగం ఆత్మ విశ్వాసం నింపే ప్రయత్నం జరుగుతున్నది. ఇది ఉమ్మడి రాష్ట్రంలో విధ్వంసమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో ప్రభుత్వం కుల వృత్తులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలనే 4 వేల కోట్లతో 86 లక్షల మంది గొల్లకుర్మలకు గొర్రెల పంపిణీ చేపడుతున్నారు. ముదిరాజ్‌ల తెలగ / గంగ పుత్రులకు 70 కోట్ల చేప పిల్లలను అందిస్తున్నారు. చేనేతకు 1200 కోట్లు కేటాయించారు. ఇటీవలనే నేతన్నకు చేయూత పథకాన్ని పోచంపల్లిలో ప్రారంభించారు. గీత వృత్తిదారు / కార్మికులకు హరితహారంతో తాటి, ఈత, ఖర్జూర మొక్కలను పెంచడం గత రెం డు సంవత్సరాల నుండి ప్రారంభించారు. ఎక్స్‌గ్రేషియా 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచారు. హైదరాబాద్‌లో కల్లు దుకాణాలు తెరిపించడం, ఇటీవలనే ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావు గారు ఆధునిక యంత్రాలను కేరళ మాదిరిగా తెప్పించడం జరిగింది. ఇవి ఇంకా పూర్తిగా వినియోగంలోకి రావాల్సిన పరిస్థితి వుంది.

ఎంబిసిలకై కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తంగా బిసి కమీషన్‌ను నియమించడం జరిగింది. వృత్తులను కాపాడుకుంటూనే ఆధునికీకరణ వైపు మళ్ళుతూ విద్యను ఒక ఆయుధంగా చేసుకోవాలనే ఆశయంతో రాష్ట్రంలో బిసిలకై 119 రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. బాలికలకు ప్రత్యేక గురుకులాలు మరియు వీరిలో విశ్వాసం పెంపొందించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.

రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం బిసిలకు అనేక పథకాలను ప్రారంభిస్తున్నది. వీటి ఫలాలు అందాలంటే సమయం పడుతుంది. ఐతే ఈ నేపథ్యంలో అనేక రకాలుగా ప్రతి పక్షపార్టీలు, విమర్శకులు విమర్శలు చేయడం కాకుండా ఎలా చేయాలో సూచించి తాత్కాలికంగా, మధ్యామిక, దూరదృష్టి, ప్రణాళికలను రూపొందించే ప్రయత్నం చేయాలి. ఇపుడిపుడే యూనివర్సిటీలలో దీనికై పరిశోధనలు మొదలయ్యాయి. ఈ పరిశోధనలు పూర్తి రూపం రావాలంటే ఇంకా సమయం పడుతుంది.

రాష్ట్రంలో ఏ పథకాలు ప్రారంభించినా మొత్తంగా రాష్ట్రంలో మెజారిటీగా వున్న వెనుకబడిన తరగతికి చెందుతాయి అనే భావన ప్రజల్లో ఉంది. అవి కళ్యాణ లక్ష్మీ, ఒంటరి మహిళ పించన్లు, డబుల్ బెడ్రూమ్ కావచ్చు. షాది ముబారక్, విద్యకై అనేక పథకాలు మొ॥ స్త్రీల అభివృద్ధికి వారిలో ఆత్మ విశ్వాసం నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఏది ప్రవేశపెట్టినా అత్యధిక సంఖ్య వున్న 50 శాతం బిసిలకి అనేది గుర్తెరగాలి. ఏ ప్రభుత్వాలు ప్రవేశపెట్టినా క్రింది స్థాయికి అందాలంటే చిత్తశుద్ధి ఉన్న పరిపాలన దిశగా అధికారులు కూడా వుండాలి. కేవలం ప్రభుత్వాలు ప్రారంభించి దీనికై క్రమశక్షణతో సుపరిపాలన దిశగా తీసుకెళ్ళాలంటే అధికారులు అలసత్వం వీడాలి. అవినీతికి తావులేకుండా ఆయా పథకాలను ముందుకు తీసుకెళ్ళాలి. అంతేకాని ప్రతిదానికి విమర్శ చేయకుండా సరైన ప్రణాళికలతో సలహాలు, సూచనలు చేయాలి. దీనికై ప్రభుత్వంలో ఉన్న బిసి మంత్రులు ఈటెల రాజేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తీగుళ్ళ పద్మారావు గౌడ్ మరియు జోగు రామన్నలు నిరంతరం సమీక్షలు, సమావేశాలు పెట్టి బిసిల బాగుకై అభివృద్ధి పనులను సియం సహకారంతో చేస్తున్నారు. బిసి సబ్ ప్లాన్‌కై ప్రభుత్వం కూడా సానుకూలంగా వుందనేది పలు సందర్భాల్లో మనకు మంత్రుల మాటలతో తెలుస్తున్నది.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బిసి కమీషన్‌ను నియమించాక బిసిలలో ఒక సామాజికంగా కదలిక వచ్చింది. బిసి కమీషన్‌లో వున్న అనుభవజ్ఞులైన కమీషన్ చైర్మన్, బిఎస్. రాములు, మిగతా సభ్యులు డా॥ ఆంజనేయగౌడ్, డా॥ వకుళాభరణం కృష్ణ మోహన్, జూలూరి గౌరీ శంకర్ బిసిలపై సమగ్ర అవగాహన వున్నవారు కావడంతో బిసిల సమస్యలు రూపొందిచాల్సిన ప్రణాళికలను చాలా చురుకుగా పనిచేస్తున్నారు. ఈ సమీక్ష సమావేశాల్లో రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో పరిపాలనీ వికేంద్రీకరణ ఆయా సామాజిక వర్గాలు (బిసిలు) పొందుతున్న లబ్ధి, జీవన ప్రమాణాలు, నైపుణ్యాలు, ప్రజలు కూడా ఏం కోరుకుంటున్నారు అంశాలపై బిసి కమీషన్ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ మొదలు పెట్టింది. ఈ సమీక్షలు, సమావేశాలు బిసిల అభ్యున్నతికై రూపొందిస్తు న్నారు అనడంలో సందేహం లేదు. బిసిల వృత్తి విద్య ఉపాధికై బిసి కమీషన్ రాబోయే కాలంలో అనేక సూచనలు, సలహాలు ఇచ్చే విధంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. బిసిల అభ్యున్నతిపై కార్పొరేషన్‌లను ప్రభుత్వం బలోపేతం చేస్తున్నది.బిసిలలో సంఖ్య ఎక్కువ ఉన్న గౌడ్లలు, పద్మశాలీలు, మున్నూరు కావు, యాదవులు, ముదిరాజ్‌లు, తెలగలు మొ॥ వాటికై వృత్తులతో పాటు ఆధునికీకరణ వైపు ప్రభుత్వాల కృషి చేస్తూనే ఉంది. ఉదాహరణకు గౌడ్లలకై నీరా ప్రాజెక్టు, తాటి ఈత ఉత్పత్తి కేంద్రాలు, మరుగుజ్జు తాటి, ఈత చెట్ల పెంపకం మొ॥ ప్రవేశ పెడితే యవతకు ఉపాధి, నైపుణ్యాలు, విద్యకై ప్రోత్సా హం మొ॥ కల్పించాలి. దీనికై ప్రభుత్వ విధానం కూడా కృషి చేస్తున్నది. దీంతో కెసిఆర్ ప్రభుత్వం చరిత్రలో చిరస్థాయిగా మిగిలి పోతుంది. దీనికి ఇంకా ముందుకు తీసుకుపోయే ప్రభుత్వ ప్రయత్నంకై కృషికి అభినందించాలి. మహిళల రాజకీయ రిజర్వేషన్లకై చట్టసభల్లో ప్రభుత్వం మొద టి సంవత్సరంలో 33% రిజర్వేషన్లకై ప్రదానికి ఉత్తరం రాసి తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. దీనికై ప్రభుత్వం ఇంకా చొరవ తీసుకోవా ల్సిన అవసరం వుంది. బిసిల రిజర్వేషన్ శాతాన్ని తమిళనాడు ఒతనరహాలో పెంచే యోచనలో ప్రభుత్వం వుందనేది ఇటీవలి ప్రభుత్వ నిర్ణయాల్లో తెలుస్తున్నది. దీనికి అనుగుణంగానే మున్సిపాలిటి, మార్కెట్ కమిటీలలో బిసిల కు రిజర్వ్ చేయడం జరిగింది. ఇది చారిత్రాత్మక మలువు మరియు బిసిల ఎదుగుదలకు ప్రోత్సాహం. గత ప్రభుత్వాలు బిసిలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసాయి. నేడు వీరికి అధికారంలో భాగస్వామ్యం కల్పిస్తూ తెలంగాణ ప్రభు త్వం చేపడుతున్న అనేక పథకాలు బిసిలలో ఆత్మగౌరవం పెంచుతున్నాయి.



అప్పుపై తత్కాల్ టికెట్ - భారీ ఆఫర్ ఇచ్చిన ఐఆర్‌సీటీసీ

న్యూఢిల్లీ: అత్యవసరంగా ఎక్కడికైనా దూర ప్రయాణాలు చేయాల్సి వచ్చినప్పుడు పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కాదు. ముఖ్యంగా రైళ్లలో ప్రయాణించాలంటే, చాంతాడంత వెయిటింగ్ లిస్టులు ఎక్కిరిస్తుంటాయి. కనీసం తత్కాల్ లోనైనా సీటు దొరుకుతుందా అంటే గ్యారెంటీ ఉండదు. ఒకవేళ టికెట్ ఉన్నా, డబ్బు చెల్లించే వెసులుబాటు ఉండకపోవచ్చు. అటువంటి వారి కోసం ఐఆర్‌సీటీసీ (ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్) భారీ ఆఫర్ ను ప్రకటించింది. టికెట్ ను ఆన్ లైన్ లో తక్షణం బుక్ చేసుకుని డబ్బును ఆ తరువాత చెల్లించే వెసులుబాటును దగ్గర చేసింది. ఆ డబ్బులు ఇంటి వద్దకు వచ్చే తమ ప్రతినిధికి చెల్లించవచ్చని ఐఆర్‌సీటీసీ ఓ ప్రకటనలో తెలిపింది. ఐఆర్‌సీటీసీ వెబ్ సైట్లో ఇప్పటివరకూ సాధారణ రిజర్వేషన్లకు ఈ సదుపాయం ఉండగా, ఇకపై తత్కాల్ కింద బుక్ చేసుకున్న టికెట్లకు కూడా వర్తించేలా నిబంధనలు మార్చినట్టు పేర్కొంది. ఈ సదుపాయం కావాలంటే 'ఐఆర్‌సీటీసీ డాట్ పే ఆన్ డెలివరీ డాట్ కో డాట్ ఇన్'లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ సమయంలో ఆధార్, పాన్ వివరాలు ఇవ్వాలి. టికెట్ బుకింగ్ వేళ, పే ఆన్ డెలివరీ ఆప్షన్ ఎంచుకోవాలి. ఆపై టికెట్ ను కేటాయించే ఐఆర్‌సీటీసీ, 24 గంటలలోపు పేమెంట్ కోసం ఉద్యోగిని పంపుతుంది. అతను వచ్చే లోపు డెలివరీ క్యాన్సిల్ చేసుకుంటే, భారీ జరిమానాతో పాటు, ఐఆర్‌సీటీసీ ఖాతా పర్మినెంట్ గా తొలగిపోతుంది. ఇక ఇంటివద్ద డెబిట్, లేదా క్రెడిట్ కార్డుతో కూడా టికెట్లకు డబ్బులు కట్టవచ్చని వెల్లడించింది.




4-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	32,187.25
గరిష్ఠం	32,494.61
కనిష్ఠం	32,121.63
ముగింపు	**32,325.41**
మార్పు (పా)	87.53
మార్పు (శా)	0.34

నిఫ్టీ	
ఆరంభం	10,008.60
గరిష్ఠం	10,075.25
కనిష్ఠం	9,988.35
ముగింపు	**10,066.40**
మార్పు (పా)	52.75
మార్పు (శా)	0.53

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,454.53	+61.42	+0.59
S&P BSE SENSEX Next 50	33,926.26	+260.18	+0.77
S&P BSE 100	10,444.69	+64.36	+0.62
S&P BSE MidCap	15,436.95	+101.83	+0.66

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
UNITECH	8.23	+0.74	+9.88
TITAN	610.45	+52.90	+9.49
HINDPETRO	431.65	+34.35	+8.65
IOC	417.80	+30.90	+7.99
M&MFIN	423.45	+28.40	+7.19

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
HDIL	75.75	-7.70	-9.23
CEATLTD	1734.10	-168.25	-8.84
BIOCON	357.35	-17.95	-4.78
MRF	66395.10	-2781.15	-4.02
HCC	39.40	-1.55	-3.79

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
PEL	2937.70	225.23	771888
FRETAIL	402.05	90.59	2261792
MRF	66395.10	74.67	11047
IOC	417.80	72.64	1785973
SPICEJET	128.20	68.94	5506854

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	64.0683	యూరో	75.7415
యన్	58.1200	పౌండ్	84.6214

కాగ్నిజెంట్‌కు 4 వేల మంది రాజీనామా

- మార్చి నాటికి కాగ్నిజెంట్‌లో 2.61 లక్షల మంది ఉద్యోగులు
- జూన్‌నాటికి 2.56 లక్షలకు తగ్గిన సంఖ్య
- అందరూ స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు
- సంస్థ సీఎఫ్ఓ కరెన మెక్ లౌగ్లిన్
- వ్యాపారం, ఆదాయాలపై ప్రభావం లేదని వెల్లడి

న్యూఢిల్లీ: అమెరికా కేంద్రంగా పని చేస్తున్నా, ఇండియాలో వేలాది మంది ఐటీ నిపుణులకు ఉపాధిని కల్పిస్తూ, ప్రముఖ ఐటీ సేవల సంస్థగా పేరు తెచ్చుకున్న కాగ్నిజెంట్ నుంచి, గడచిన మూడు నెలల కాలంలో 4,400 మంది టెక్కీలు రాజీనామా చేసి వెళ్లడం కలకలం రేవుతోంది. మార్చి నెలాఖరునాటికి 2.61 లక్షల మంది ఉద్యోగులు కాగ్నిజెంట్ లో పని చేస్తుండగా, జూన్ చివరికి వారి సంఖ్య 2.56 లక్షలకు చేరింది. సాధారణ స్థాయికన్నా అట్రిషన్ లెవల్ తమ కంపెనీలో అధికంగా ఉందని అంగీకరించిన కాగ్నిజెంట్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కరెన్ మెక్ లౌగ్లిన్, ఉద్యోగులంతా స్వచ్ఛందంగానే రాజీనామాలు చేశారని అన్నారు. బీపీఓ, ట్రయినీ విభాగాల నుంచి అత్యధికులు వెళ్లిపోయారని, వార్షిక అట్రిషన్ రేటు 23.6 శాతంగా ఉందని ఆయన అన్నారు. వీరి రాజీనామా సంస్థ సేవలపై ఎటువంటి ప్రభావాన్నీ చూపబోదని, తమ డిజిటల్ బిజినెస్ నిరాటంకంగా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సమీప భవిష్యత్తులో అట్రిషన్ రేటు దిగివస్తుందని భావిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం మేలో 'వాలంటరీ సపరేషన్' పేరిట ఉద్యోగులను స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని సంస్థ కోరగా, పలువురు ఉన్నతోద్యోగులు వీడిన సంగతి తెలిసిందే. కాగా, స్వచ్ఛందంగా రాజీనామాలు చేసే వారికి 9 నెలల వేతనాన్ని సంస్థ అందించింది.

ఉద్యోగులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన టెక్ దిగ్గజం 'డెల్': తమ సంస్థలో పని చేస్తున్న ఐటీ ఉద్యోగులకు టెక్ దిగ్గజం డెల్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. మారుతున్న టెక్నాలజీ పట్ల ఎవరికి వారే స్కిల్స్ ను పెంపొందించుకోవాలని... లేకపోతే కంపెనీ నుంచి వైదొలగడానికి సిద్ధంగా ఉండాలని డెల్ సీఐఓ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ బాస్క్ స్పష్టం చేశారు. తమ సంస్థలో పని చేస్తున్న ఐటీ ఉద్యోగులంతా కంపెనీ రెవెన్యూను పెంచే దిశగా సన్నద్ధం కావాలని ఆయన తెలిపారు. ఉద్యోగుల స్కిల్స్ ను ఏ ఆర్గనైజేషన్ పెంచలేదని... ఎందుకంటే ఉద్యోగులను ఎందులో ట్రైన్ చేయాలో కంపెనీలకు కూడా అవగాహన ఉండదని చెప్పారు. భవిష్యత్తు అవసరాలను ఉద్యోగులే అంచనా వేసుకోవాలని... దానికి తగ్గట్టుగా ఎవరికి వారు అప్ డేట్ కావాలని సూచించారు. కొత్త టెక్నాలజీలను ఉద్యోగులు అందిపుచ్చుకోవాలని అన్నారు.

త్వరలో బెంగళూరులో హెలికాప్టర్ టాక్సీ: దేశంలోనే మొదటిసారిగా హెలికాప్టర్ టాక్సీ సర్వీసులను బెంగళూరులో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది నవంబర్లో బెంగళూర్ సిటీ నుంచి కెంపెగౌడ విమానాశ్రయం వరకు ఈ హెలికాప్టర్ టాక్సీ సేవలు ప్రారంభించనున్నారు. ఈ మేరకు తుంబి ఏవియేషన్, బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్లు ఒప్పందం చేసుకున్నాయి. ఈ హెలీ టాక్సీ సేవల ద్వారా రోడ్డు మార్గంలో రెండు గంటలు పట్టే ప్రయాణాన్ని కేవలం 15 నిమిషాల్లో పూర్తి చేసే అవకాశం కలుగుతుంది. ఈ టాక్సీకి సంబంధించిన రేట్లను ఇంకా నిర్ణయించలేదు. కాకపోతే అందరికీ అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా కోరినట్లు సమాచారం. బెంగళూరు తర్వాత ఇతర ప్రాంతాల్లో కూడా హెలీ టాక్సీ సేవలను అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తామని మంత్రి తెలిపారు.



4జీ వేగంలో రిలయన్స్ జియో టాప్

ట్రాయ్ నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ: టెలికాం నెట్‌వర్క్ రిలయన్స్ వారి జియో అత్యంత వేగంగా 4జీ ఇంటర్నెట్ సేవలు అందిస్తోందని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నివేదిక వెల్లడించింది. జూన్ నెలలో జియో నెట్వర్క్ సెకనుకు 18 మెగాబిట్ల సరాసరి డౌన్లోడ్ స్పీడ్ అందించినట్లు నివేదికలో ఉంది. కేవలం 8.91 ఎంబీపీఎస్ సరాసరి డౌన్లోడ్ స్పీడ్తో భారతీ ఎయిర్‌టెల్ చివరి స్థానంలో నిలిచింది. ఇటీవల ఓ ప్రైవేట్ సంస్థ నివేదికలో ఎయిర్టెల్ అత్యంత వేగవంతమైన 4జీ సేవలు అందిస్తున్న నెట్‌వర్క్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. జియో తర్వాత రెండో స్థానంలో వొడాఫోన్ నిలిచింది. కానీ వొడాఫోన్తో పోల్చినపుడు జియో 68 శాతం మెరుగైన 4జీ సేవలు అందిస్తున్నట్లు ట్రాయ్ నివేదిక తెలిపింది. మూడో స్థానంలో ఐడియా, చివరి స్థానంలో ఎయిర్టెల్ నెట్వర్కు ఉన్నాయి. గత ఏడు నెలలుగా ట్రాయ్ సర్వేల్లో జియో మొదటిస్థానంలో నిలుస్తోంది. ఇక 3జీ స్పీడ్ విషయంలో వొడాఫోన్ మొదటిస్థానంలో నిలవగా, ఎయిర్టెల్, ఐడియా, ఎయిర్సెల్, బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 'మై స్పీడ్' యాప్ ద్వారా వినియోగదారుల నుంచి 4జీ నెట్వర్క్కు సంబంధించిన వివరాలను ట్రాయ్ సేకరిస్తుంది.

జియోకు షాకిచ్చిన జేపీ మోర్గాన్ సంస్థ నివేదిక: రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ భారత్ లోని టెలికాం వ్యాపారులకు షాక్ ఇస్తూ జియోను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఊహించని రీతిలో భారత్ టెలికాం రంగంలో జియో పెను ప్రకంపనలు రేపింది. జియో రాకతో ఇతర టెలికాం సంస్థలన్నీ ఊహించని నష్టాల్లో కూరుకుపోయాయి. వాటి నుంచి బయటపడేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నాయి. ఇంతలోనే తాజాగా జరిగిన సర్వసభ్య సమావేశంలో 4జీ ఫీచర్ ఫోన్ ను కేవలం 1500 రూపాయలకు అందుబాటులోకి తెస్తున్నామని, మూడేళ్ల తరువాత ఆ ఫోన్ కు చెల్లించిన డిపాజిట్ ను వెనక్కి ఇచ్చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఆఫర్ లో మూడేళ్ల లాకింగ్ పీరియడ్ ప్రతిబంధకంగా మారనుందని న్యూయార్క్ కు చెందిన బ్రోకరేజ్ సంస్థ జేపీ మోర్గాన్ సంచలన నివేదిక బయటపెట్టింది. వినియోగదారుల ఆకాంక్షలకు అనుగుణంగా జియో లేదని తెలిపింది. మూడేళ్లు ఖాతాదారులను తన నెట్ వర్క్ మాత్రమే వాడేలా రిలయన్స్ వేసిన ఎత్తుగడ వారిని ఆ ఫోన్ కి దూరం చేసే అవకాశం ఉందని చెప్పింది. జియో ఫీచర్ ఫోన్ తోపాటు నెలకు 153 రూపాయలు రీఛార్జ్ చేసుకుని అన్ని సేవలు పొందవచ్చని జియో పేర్కొందని జేపీ మోర్గాన్ గుర్తుచేసింది.

నెలకు 153 రూపాయల రీఛార్జ్ చేసుకోగల స్తోమత ఉన్నప్పుడు మూడేళ్ల పాటు జియోను అంటిపెట్టుకుని ఉండాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించింది. అదే సమయంలో మూడేళ్లలో ఎన్నో కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఫోన్లు మార్కెట్ లోకి వచ్చే అవకాశం ఉందని తెలిపింది. దీంతో మూడేళ్ల పాటు కస్టమర్లను అట్టిపెట్టుకుంటామన్న జియో ప్లాన్ విజయం సాధించడం కష్టమని చెప్పింది. అదే సమయంలో ప్రత్యర్థులు ఇతర ఫోన్ తయారీ కంపెనీలతో ఒప్పందం చేసుకుని బండిల్ ఆఫర్లు ప్రకటించే అవకాశం ఉందని జేపీ మోర్గాన్ స్పష్టం చేసింది.

అభివృద్ధిలో భారత్ దూసుకుపోతోంది

చైనా మీడియా ప్రశంసలు




న్యూఢిల్లీ: ఓపక్క సరిహద్దులో డోక్లామ్ వివాదం రేగిన నాటి నుంచి చైనా, ఇండియాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ సరిహద్దులో వేడిని రాజేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా భారత్ ను చైనా ప్రశంసల్లో ముంచెత్తింది. చైనా అధికార పత్రిక గ్లోబల్ టైమ్స్ ఈమేరకు ఓ వ్యాసాన్ని ప్రచురించింది. భారత్ అన్ని రంగాలలోను అభివృద్ధిని సాధిస్తూ, అద్భుతమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోందని అందులో పేర్కొంది. భారతీయ యువపారిశ్రామిక వేత్తలు సరికొత్త ఆవిష్కరణలతో అభివృఎద్ధికి దోహదం చేస్తున్నారని ప్రశంసించింది. భారత్ లో జనాభా అధికంగా ఉంటుందని, పేదరికం ఎక్కువగా ఉంటుందని చైనీయులు భావిస్తుంటారని, అందుకు భిన్నంగా జరుగుతున్న అభివృఎద్ధి అంశాన్ని కూడా గుర్తించాలని చెప్పింది. భారత్ లో బిలియనీర్లు పెరుగుతున్నారని పేర్కొంది. విధానపరమైన నిర్ణయాలను చైనా త్వరగా తీసుకుంటుందని, భారత్ లో నిర్ణయాలు తీసుకోవడం ఆలస్యం అవుతుందని చైనా మీడియా పేర్కొంది.

చిదంబరం కుమారుడిపై సీబీఐ లుకౌట్ నోటీసు




చెన్నై: కేంద్ర ఆర్థికశాఖ మాజీ మంత్రి చిదంబరం కుమారుడు కార్తీ చిదంబరంపై సీబీఐ లుకౌట్ నోటీసులు జారీ చేసింది. దేశం విడిచి ఆయన వెళ్లకుండా ఉండేందుకు ఈ మేరకు సర్క్యులర్ ను విడుదల చేసింది. కార్తీ అవినీతి ఆరోపణలపై విచారణ కొనసాగుతున్న తరుణంలో ఆయన విదేశీ టూర్లకు ప్లాన్ చేస్తున్నారని... దీంతో, ఆయన దేశం విడిచి వెళ్లిపోతారేమో అనే ఆందోళన తమకు ఉందని... తాము అనుమతి ఇచ్చాకే ఆయన విదేశాలకు వెళ్లేలా కోరుతూ, లుకౌట్ నోటీసులు జారీ చేస్తామని ప్రభుత్వానికి సీబీఐ తెలిపింది. ఈ మేరకే నోటీసులు జారీ చేసింది. మరోవైపు, ఈ నోటీసులను సవాల్ చేస్తూ మద్రాస్ హైకోర్టులో కార్తీ పిటిషన్ దాఖలు చేశారు.

ఎగ్జిక్యూటివ్‌ల రాజీనామాలపై స్పందించిన విశాల్ సిక్కా



న్యూఢిల్లీ: గత కొన్ని నెలలుగా తమ కంపెనీలో కొనసాగుతున్న ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల రాజీనామాల పర్వంపై ఇన్ఫోసిస్ సీఈఓ విశాల్ సిక్కా స్పందించారు. ఈ రాజీనామాల వెనక ఎలాంటి బలమైన కారణం లేదని, ఇవి సాధారణంగా జరుగుతున్నవేనని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా మిగతా కంపెనీలతో పోల్చినపుడు తమ కంపెనీలో ఎగ్జిక్యూటివ్ బోర్డు రాజీనామాల సంఖ్య చాలా తక్కువగా ఉందని తమ సర్వేలో తేలినట్లు సిక్కా వివరించారు. ఇన్ఫోసిస్ సీఈఓగా మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిక్కా మీడియాతో మాట్లాడారు. 'రాజీనామాలు అనేది అన్ని కంపెనీల్లో జరుగుతాయి. మా కంపెనీ నిర్వహించిన సర్వే ప్రకారం మిగతా కంపెనీల్లో కూడా ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల రాజీనామాలు అధికంగానే ఉన్నాయి' అని ఆయన అన్నారు. రాజీనామాలు చేస్తున్న వారిలో ఎక్కువ మంది విశాల్ సిక్కాతో పాటుగా జర్మన్ కంపెనీ శాప్ నుంచి వచ్చినవారే కావడంతో కంపెనీలో అంతర్యుద్ధం ఏదో జరుగుతున్నట్లుగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారం అసత్యమని సిక్కా ప్రకటించారు. కంపెనీకి అంతర్గతంగా సమస్యలు ఉన్న మాట నిజమేగానీ, అవి ఉద్యోగులకు సంబంధించినవి కావని, కంపెనీ అభివృద్ధికి సంబంధించిన సమస్యలని ఆయన స్పష్టం చేశారు.

10 లక్షల బహుమతి ప్రకటించిన అమెజాన్ కిండెల్



హైదరాబాద్: ఆంగ్ల భాషలో రచించే రచనల మధ్య పోటీని నిర్వహించి రూ. 10 లక్షల బహుమతులను అందించనున్నట్టు అమెజాన్ కిండెల్ ప్రకటించింది. ఈ పోటీలో గెలిచిన అభ్యర్థి రచించిన పుస్తకాన్ని తామే స్వయంగా ప్రచురించి బహుమతిని అందిస్తామని, ఈ పోటీకి న్యాయమూర్తులుగా బెస్ట్ సెల్లింగ్ ఆథర్స్ జాన్ కోలిన్స్, చేతన్ భగత్, అశ్విన్ సంఘీ వ్యవహరిస్తారని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. విమర్శకులు, కథాంశాలలోని కథనం, రచనలో క్వాలిటీ తదితర అంశాల ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తామని, నిలిచిన పుస్తకాన్ని తామే ప్రచురిస్తామని అమెజాన్ తెలిపింది.

ఎలక్ట్రానిక్ సిగరెట్లపై నిషేధ అంతర్జాతీయ విధానానికి వ్యతిరేకం

న్యూఢిల్లీ: ఎలక్ట్రానిక్ సిగిరెట్లపై నిషేదం విధించడం వల్ల అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ మరియు అంతర్జాతీయంగా సాంకేతికంగా వస్తున్న ఆవిష్కరణలపై తీవ్ర ప్రభావం పడనుందని, దీనివల్ల సమతుల్యమైన విధానాలు తీసుకున్న ఇతర దేశాలతో పోలిస్తే నిర్మాణాత్మకంగా ఇండియాకు ప్రతికూలంగా మారే అవకాశాలున్నాయని నిపుణులు హెచ్చరించారు. అంతర్జాతీయంగా యుఎస్, యుకె,ఈయూ దేశాలు సహ 160 దేశాలు ఈ విధానంపై నిషేదం విధంచలేదని, గతంలో నిషేదం విధించిన న్యూజిలాండ్, కెనడాలు సైతం తమ నిర్ణయాన్ని సవరించుకున్నాయని అంటున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనాల ప్రకారం 2015లో అంతర్జాతీయంగా 10 బిలియన్ యుఎస్ డాలర్లు. 2030 నాటికి ఇది 60 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగి ఉండనుందని, ఈ విధానంపై నిషేధం వద్దని కోరుతున్నారు.

బిజినెస్ రంగంలోకి దిగిన సమంత



న్యూఢిల్లీ: తెలుగు తెరపై వెలుగొందుతోన్న కథానాయికలు, ఒక వైపున సినిమాలు చేస్తూనే మరో వైపున సొంత వ్యాపారాలు ఆరంభించేస్తున్నారు. వరుస షూటింగుల్లో పాల్గొంటూనే వ్యాపార వ్యవహారాలను చక్కబెడుతున్నారు. అలా ఇప్పటికే తమన్నా జ్యుయలరీ బిజినెస్ ను .. రకుల్ జిమ్ బిజినెస్ ను స్టార్ట్ చేశారు. తాజాగా ఈ జాబితాలో సమంత కూడా చేరిపోయినట్టు తెలుస్తోంది. ఒక వైపున సినిమాలు చేస్తూ .. మరో వైపున చేనేత కార్మికులకు అండగా నిలబడుతోన్న సమంత, సామాజిక కార్యక్రమాలతో ఎప్పుడూ బిజీగానే ఉంటుంది. అలాంటి సమంత ఎస్.వి.ఎస్.పార్ట్ నర్స్ – ఎల్. ఎల్.సి పేరుతో ఓ సంస్థను స్థాపించింది. ఈ సంస్థను స్థాపించడం తన కల అనీ .. దీని ద్వారా తన కలను సాకారం చేసుకుంటానని చెప్పింది.


వచ్చే ఏడాది నుంచి జీఎస్టీ, నోట్ల రద్దు పాఠాలు

న్యూఢిల్లీ: 2018–19 విద్యాసంవత్సరం నుంచి పాఠ్యపుస్తకాల్లో వస్తు సేవల పన్ను (జీఎస్టీ), నోట్ల రద్దుపై పాఠాలు పొందుపరచాలని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఈఆర్టీ) నిర్ణయించింది. ఇందుకు సంబంధించి అర్థశాస్త్రం, వ్యాపార విద్య, అకౌంటెన్సీ, పొలిటికల్ సైన్స్ పుస్తకాల్లో మార్పులు చేయనున్నట్లు మానవ వనరుల శాఖ సహాయ మంత్రి ఉపేంద్ర కుశ్వాన తెలిపారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) పరిధిలోకి వచ్చే కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, నవోదయ పాఠశాలలతో పాటు ఎన్సీఈఆర్టీ విధానం పాటించే అన్ని రాష్ట్రాల్లోనూ ఈ పాఠాలను ప్రవేశపెట్టనున్నారు.

బంగారానికి శ్రావణ కళ

- రూ. 190 పెరిగిన పది గ్రాముల బంగారం ధర
- శ్రావణ శుక్రవారం సందర్భంగా పెరిగిన అమ్మకాలు
- కిలో వెండి రూ. 39 వేలకు





న్యూఢిల్లీ: గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర శుక్రవారం వుంజుకుంది. శ్రావణమాసం సందర్భంగా బంగారం డిమాండ్ పెరిగింది. శుక్రవారం 10 గ్రాముల బంగారం ధర రూ.190 పెరిగి రూ.29,620కి చేరుకుంది. అంతర్జాతీయ పరిస్థితులు, స్థానిక ఆభరణాల తయారీదారుల దగ్గర నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో పసిడి ధర వుంజుకున్నట్లు బులియన్ మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. బంగారం బాటలోనే వెండి పయనించి రూ.39వేల మార్కును చేరుకుంది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పెరగడంతో కిలో వెండి ధర రూ.39,000కు చేరుకుంది. అంతర్జాతీయంగా బంగారం ధర 0.08శాతం పెరగడంతో ఔన్సు ధర 1,268.90 డాలర్లు పలికింది.

రెండు రోజుల తరువాత లాభాల్లో మార్కెట గత రెండు రోజులుగా నష్టాల్లో కూరుకుపోయిన స్టాక్‌మార్కెట్లు వారాంతంలో కోలుకున్నాయి. ఆసియా మార్కెట్ల ప్రభావంతో ఆరంభంలో నష్టాలను చవిచూసినప్పటికీ.. మధ్యాహ్నానికి లాభాల బాటపట్టాయి. బ్యాంకింగ్ రంగాల షేర్లు, ఆయిల్ కంపెనీల అండతో లాభాలతో ముగిశాయి. క్రితం రెండు సెషన్లలో 337 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్.. ఈ ఉదయం కూడా నష్టాలతోనే ప్రారంభమైంది. ట్రేడింగ్ ఆరంభంలో 76 పాయింట్ల నష్టంతో మొదలైన సూచీ.. ఒక దశలో 32,112 వద్ద కనిష్ఠ స్థాయికి పడిపోయింది. అయితే బ్యాంకింగ్ రంగాల షేర్లు మెరుగుపడటంతో మధ్యాహ్నానికి కోలుకున్న సెన్సెక్స్.. మార్కెట్ ముగిసే సమయానికి 87 పాయింట్ల లాభంతో 32,325 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా ఆరంభ ట్రేడింగ్‌లో నష్టాలను చవిచూసి.. చారిత్రక 10వేల మార్క్ కిందకు పడిపోయింది. ఆ తర్వాత కోలుకున్నప్పటికీ.. 10వేల పాయింట్ల వద్ద వూగిసలాడింది. చివరకు 53 పాయింట్లు లాభపడి.. 10,066 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 63.65 వద్ద కొనసాగుతోంది.

ఎన్ఎస్ఈలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ షేర్లు భారీగా లాభపడ్డాయి. ఒక్కో షేరు విలువ 8శాతం పెరిగింది. ఇక భారత్ పెట్రోలియం, టాటాస్టీల్, ఐషర్ మోటార్స్, కోల్‌ఇండియా షేర్లు కూడా లాభపడగా.. డాక్టర్ రెడ్డీస్, టాటాపవర్, అరబిందో ఫార్మా, సన్‌ఫార్మా, బాష్ లిమిటెడ్ షేర్లు నష్టపోయాయి.



అమెరికా సెనేట్ ఉన్నత పదవుల్లో ముగ్గురు భారత అమెరికన్ల నియామకం

వాషింగ్టన్: డొనాల్డ్ ట్రంప్ పరిపాలనా విభాగంలోని కీలక పదవుల్లో ముగ్గురు భారత అమెరికన్లు నీల్ ఛటర్జీ, విశాల్ అమీన్, కృఎష్ణా ఉర్సులను నియమిస్తూ అమెరికా సెనేట్ ఉత్తర్వులు జారీచేసింది. నీల్ను ఫెడరల్ ఎనర్జీ రెగ్యులేటరీ కమిషన్లో సభ్యుడిగా, విశాల్ను ఇంటలెక్చువల్ ప్రాపర్టీ ఎన్ఫోర్స్మెంట్ కోఆర్డినేటర్గా, కృష్ణాను పెరూ దేశంలో అమెరికా రాయబారిగా నియమించారు. నిక్కీ హేలీ తర్వాత అమెరికా రాయబారి పదవి పొందిన రెండో భారత సంతతి వ్యక్తి కృష్ణా ఉర్సు. ప్రస్తుతం నిక్కీ హేలీ ఐక్యరాజ్య సమితిలో అమెరికా రాయబారిగా పనిచేస్తున్నారు. విశాల్ పనిచేయనున్న ఇంటలెక్చువల్ ప్రాపర్టీ విభాగంలో భారత్ – అమెరికాలకు కొన్ని విభేదాలు ఉన్నాయి. ఈయన రాకతో వాటిలో కొన్ని సద్దుమణిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇన్‌స్టాగ్రామ్‌లో పడి కొట్టుకుపోతున్న యువత

న్యూఢిల్లీ: ఫేస్‌బుక్‌కు చెందిన ఫొటో షేరింగ్ యాప్ ఇన్‌స్టాగ్రామ్‌లో పడి యువత కొట్టుకుపోతోందని తేలింది. 25 ఏళ్ల కంటే తక్కువ వయసున్న యువత రోజుకు 32 నిమిషాలు ఇన్‌స్టాగ్రామ్‌లోనే గడుపుతున్నట్టు కంపెనీ పేర్కొంది. 25 ఏళ్లు పైబడిన వారు మాత్రం రోజుకు 24 నిమిషాలు అందులో గడుపుతున్నారని తెలిపింది. ఈ యాప్‌లో యూజర్లు కొద్ది నిడివి ఉన్న వీడియోలను అప్‌లోడ్ చేసుకోవచ్చు. అయితే 24 గంటల తర్వాత అవి యాప్ నుంచి మాయమవుతాయి. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌ను రోజుకు 25 కోట్ల మంది ఉపయోగిస్తున్నారు. తాజా గణాంకాలు స్నాప్‌చాట్‌కు షాకిచ్చాయి. దీనికి 16.6 కోట్ల మంది వినియోగదారులున్నారు. కాగా, తొలి త్రైమాసికంలో స్నాప్‌చాట్‌లో యూజర్లు రోజుకు 30 నిమిషాలు గడిపినట్టు తేలింది.

హ్యాకైన ఊబర్ యాప్

న్యూఢిల్లీ: క్యాబ్ సర్వీసింగ్ యాప్ ఊబర్ హ్యాక్కు గురవడం వల్ల తనకు తెలియకుండా రష్యాలో క్యాబ్ బుక్ అయిందని ఢిల్లీకి చెందిన వ్యక్తి తెలిపాడు. ఈ విషయాన్ని తాను వెంటనే గుర్తించి ఊబర్ వారికి ఫిర్యాదు చేయడం వల్ల ఎలాంటి ఆర్థిక నష్టం జరగలేదని ఆయన చెప్పాడు. మీర్ రఫే ఓ టీవీ ఛానల్లో ఉద్యోగం చేస్తున్నాడు. ఫోన్ ఛార్జింగ్ పెట్టినపుడు ఊబర్ నుంచి ఒక నోటిఫికేషన్ వచ్చిందని, దాన్ని ఓపెన్ చేసినపుడు తన అకౌంట్ ద్వారా రష్యాలో క్యాబ్ బుక్ అయినట్లుగా తెలిసిందని చెప్పాడు. తాను వెంటనే అప్రమత్తమై క్యాబ్ బుకింగ్ రద్దు చేసినట్టు మీర్ వివరించాడు. తర్వాత యాప్లో భద్రపరిచిన తన క్రెడిట్ కార్డు వివరాలను కూడా డిలీట్ చేసినట్లు తెలియజేశాడు.

జాతీయ ఆహార భద్రత పథకానికి రూ.1720 కోట్లు

న్యూఢిల్లీ,సూర్యప్రతినిధి: జాతీయ ఆహార భద్రత పథకానికి ఈ ఏడాది రూ.1720 కోట్లు కేటాయించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా చెప్పారు. ఈమేరకు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు శుక్రవారం రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2017-18లో జాతీయ ఆహారభద్రత పథకం నిధుల్లో 20శాతం ఈ పథకాన్ని అమలుచేస్తున్న రాష్ట్రాల్లో అధిక దిగుబడులు ఇచ్చే హైబ్రీడ్ విత్తనాల పంపిణీకోసం కేటాయించినట్లు కూడా మంత్రి వెల్లడించారు. అలాగే, 2016-17లో రైతుల ఉత్పాదనలకు గిట్టుబాటు ధర లభించకపోవడానికి కారణాలు, పంట చేతికి వచ్చాక గిట్టుబాటు ధరలు లభించక రైతులకు వాటిల్లుతున్న నష్టాల నేపథ్యంలో మార్కెటింగ్ వ్యవస్థలను పటిష్టం చేయడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడతుందో వివరించాలంటూ అడిగిన ప్రశ్నకు కూడా స్పష్టమైన సమాధానం ఇచ్చారు. మరోపక్క, దక్షిణ మధ్య రైల్వేకి క్లెరికేజ్ చార్జీల కింద వచ్చిన ఆదాయంపై ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు రైల్వేశాఖ సహాయమంత్రి రాజన్ గోహైన్ సమాధానం తెలిపారు. 2016-17లో రిజర్వడ్ టిక్కెట్ల కేన్సిలేషన్ ద్వారా దక్షిణ మధ్య రైల్వేకు రూ.103.27కోట్ల ఆదాయం లభించినట్లు వివరించారు. 2015-17లో రిజర్వడ్ టిక్కెట్ల ద్వారా రైల్వేలకు ఏటా లభించే ఆదాయం దాదాపు 25 శాతం పెరిగినట్లు ఆయన వివరించారు. ఇక టిక్కెట్ కేన్సిలేషన్ ద్వారా 2016-17లో దేశ వ్యాప్తంగా రైల్వేకు రూ.1400కోట్ల ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.

మరణానికీ ఆధార్ అవసరం

న్యూఢిల్లీ : చనిపోయిన వారి వివరాలను నమోదు చేయడానికి ఆధార్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 1 నుంచి ఈ ఉత్తర్వులు అమలులోకి వస్తాయని తెలిపింది. జమ్మూ కాశ్మీర్, అస్సాం, మేఘాలయ రాష్ట్రాలకు మినహా దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ నియమం వర్తిస్తుందని హోమ్ మంత్రిత్వశాఖ తెలియజేసింది. ఆధార్ గుర్తింపులో అవకతవకలను తొలగించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం చెప్పింది. మరణ నమోదులో ఆధార్ నంబర్ తెలియజేయడం ద్వారా అదే నంబర్‌తో మరో ఆధార్ కార్డును జారీ చేసే అవకాశం ఉండదని పేర్కొంది.

పద్మభూషణ్ అవార్డు గ్రహీత డా.భార్గవకు ప్రభుత్వం నివాళి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ప్రముఖ శాస్త్రవేత్త, పద్మభూషణ్ అవార్డు గ్రహీత డా. పి.ఎం.భార్గవ పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ హైదరాబాద్ లో సి.సి.ఎం.బి. ఏర్పాటు చేయడంతో పాటు, కణజీవ శాస్త్రంలో భార్గవ చేసిన కృషి అపారమని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాడ సానుభూతిని తెలియచేశారు.

గ్రీన్‌ఫీల్డ్ ఎలక్ట్రానిక్స్ క్లసర్‌కు కేంద్రం ఆమోదం

ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్

న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : చిత్తూరు జిల్లా ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో గ్రీన్ ఫీల్డ్ ఎలక్ట్రానిక్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆర్థిక ఆమోదం తెలిపింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో గ్రీన్ ఫీల్డ్ ఎలక్ట్రానిక్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆర్థిక ఆమోదం తెలిపినట్లు ఎపి భవన్ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. ఎలక్ట్రానిక్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ప్రాజెక్ట్ పథకం క్రింద చిత్తూరు జిల్లా ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో 501.40 ఎకరాల్లో 339 కోట్ల 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో గ్రీన్ ఫీల్డ్ ఎలక్ట్రానిక్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటుకు గాను 111కోట్ల 43లక్షల రూపాయల గ్రాంట్ ఇన్ ఎయిడ్ కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆమోదం కొరకు సమర్పించిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మంత్రిత్వ శాఖ ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- సెప్టెంబర్ 17న భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం
- వచ్చే ఎన్నికల్లో ఇదే మా అజెండా
- కాంగ్రెస్ విధానాలనే కొనసాగిస్తున్న కేసీఆర్
- ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేపడతాం
- తెలంగాణ విమోచన కమిటీ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 17 వరకు దీనికోసం తమ పార్టీ కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం బీజేపీ తెలంగాణ విమోచన కమిటీ సమావేశమయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం జరుపుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రభుత్వం ఏదంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు. ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 17న బహిరంగ సభ జరుపుతామని వెల్లడించారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌తో పల్లె నుంచి ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఉద్యమంలో ఉన్నప్పుడు అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారని, అప్పుడు పదవులకు రాజీనామా చేయాలని మంత్రులను డిమాండ్ చేశారని కానీ, ఇప్పుడెందుకు మాట మార్చారని ఆయన ప్రశ్నించారు. పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక విమోచన దినోత్సవాలు జరుపుకుంటుండగా అధికారంలోకి వచ్చాక టీఆర్‌ఎస్ ఎందుకు మాట మార్చిందని ఆయన ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తేనే ఇది సాధ్యం.. వచ్చే ఎన్నికల్లో ఇదే అజెండాగా ఉంటుందని వివరించారు. కాంగ్రెస్ పాపాలను కడుగుతున్న అని చెప్పుకుంటున్న సీఎం కేసీఆర్.. కాంగ్రెస్ తప్పిదాలను ఎందుకు కొనసాగిస్తున్నారన్నారు. ఇదంతా మజ్లిస్ పార్టీ మెప్పు, మచ్చిక కోసం పడే తాపత్రయమేనని తెలిపారు. రజాకార్ల మెప్పు కోసం సెప్టెంబర్ 17ను పక్కన పెట్టడం శోచనీయమన్నారు. సీఎం సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని, బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షాను చూసి ఆయన అభద్రతాభావంతో ఉన్నారని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కమిటీ చైర్మన్ శ్రీవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్.శ్రీధర్ రెడ్డి, స్వామిగౌడ్, చింతా సాంబమూర్తి, జి.ప్రేమేందర్ రెడ్డి, పాపారావు, వేముల అశోక్, అఫ్సర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులను కేటాయించాలి

రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

ఢిల్లీ,సూర్యప్రతినిధి: ప్రభుత్వరంగ సంస్థలలో నవరత్నగా అవతరించిన విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్‌కు తక్షణమే సొంత ఇనుప ఖనిజం గనులను కేటాయించాలని కోరుతూ శుక్రవారం రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రత్యేక ప్రస్తావనలో ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. విభజన అనంతరం ఏపీకి మిగిలిన ఏకైక అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ విశాక స్టీల్‌ప్లాంట్. విశాఖ సముద్ర తీరాన 22 వేల ఎకరాలో నెలకొల్పిన స్టీల్ ప్లాంట్ అతి కొద్ది కాలంలోనే నాణ్యమైన స్టీల్ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది అన్నారు. సొంత ఇనుప ఖనిజం గనుల కోసం విశాఖ స్టీల్ ప్లాంట్ చేస్తున్న ప్రయాత్నలు దశాబ్దాలు గడుస్తున్నా నెరవేరని దుస్థితి. దేశంలో ఒక్క విశాఖ స్టీల్‌కు తప్ప ప్రభుత్వ రంగ స్టీల్ ప్లాంట్‌లన్నింటికీ సొంత గనులు ఉన్నాయి. విశాక స్టీల్‌కు గనులు కేటాయించే విషయంలో స్టీల్ మంత్రిత్వ శాఖ అనుసరిస్తున్న ఉదాశీన వైఖరి వలన ఈ రోజు అత్యంత భారీ స్టీల్ ప్లాంట్ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభించిన 15 ఏళ్ళ కాలంలో తొలిసారిగా 2015-16లో 1,421 కోట్ల రూపాయల నష్టాలను చవి చూసింది. సొంత గనులు కలిగిన ఇతర స్టీల్ ప్లాంట్‌లకు ఇనుప ఖనిజం టన్ను 500 రూపాయాలకు దొరుకుతుంటే, సొంత గనులు లేని విశాఖ స్టీల్ ప్లాంట్‌కు టన్ను ఇనుప ఖనిజానికి 4500రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. అయితే మార్కెట్‌లో మాత్రం ఉత్పత్తుల అమ్మకాలలో ఇతర స్టీల్ ప్లాంట్‌లతో పోటీ పడి మార్కెట్ రేట్‌కు విక్కయించాల్సి రావడంతో విశాఖ స్టీల్ క్రమంగా నష్టాలో ఊబిలో కూరుకుపోతుందన్నారు. ఈపరిస్థితి నుంచి నవరత్న సంస్థను కాపాడుకోవాలే తక్షణమే సొంత ఇనుప ఖనిజం గనులను కేటాయించాలని ,ఈ విషయంలో ఎలాంటి తాత్సారం జరిగిన అది ఆసంస్థ మనుగడకే ప్రమాదం మని విజయసాయిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ,పీఎం తక్షణమే జోక్యం చేసుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులను సమకూర్చేలా గనుల మంత్రిత్వ శాఖను ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తెలుగు రాష్ట్రాల్లో శ్రావణ శోభ

వరలక్ష్మీ దేవి రూపంలో బెజవాడ కనకదుర్గమ్మ



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రావణమాసం సందడి నెలకొంది. శ్రావణమాసం రెండో శుక్రవారం కావటంతో పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారిని వరలక్ష్మిదేవి రూపంలో అలంకరించారు. గతంలో దసరా ఉత్సవాల సమయంలో మాత్రమే అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు ఉండేవి. అయితే వరలక్ష్మివ్రతం సందర్భంగా తొలిసారిగా అమ్మవారిని వరలక్ష్మిదేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. మరోవైపు మల్లిఖార్జున మహామండపం ఆరో అంతస్థులో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో మహిళలు హాజరయ్యారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ కార్యక్రమం సాగింది. దుర్గగుడి ఈ.వో సూర్యకుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శ్రావణమాసంలోని మిగతా శుక్రవారాల్లోనూ వరలక్ష్మివ్రతాలు నిర్వహించనున్నట్లు ఈ.వో తెలిపారు. అమ్మవారిని వరలక్ష్మిదేవిగా కొలవటం ద్వారా సకల కోరికలు సిద్ధిస్తాయని వేదపండితులు తెలిపారు.

ఐసీయూలోనే దిలీప్ కుమార్

పరిస్థితి మెరుగుపడలేదన్న వైద్యులు

ముంబయి : బాలీవుడ్ నిన్నటి తరం సూపర్‌స్టార్ దిలీప్ కుమార్ (94) ఆరోగ్య పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాలేదు. మూత్ర సమస్యలు, డీహైడ్రేషన్‌తో బాధ పడుతున్న ఆయనను బుధవారం ముంబయి బాంద్రాలోని లీలావతి ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఐసీయూలో ఆయనకు చికిత్స కొనసాగుతున్నట్టు ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ అజయ్ కుమార్ పాండే తెలిపారు. ఇప్పటి వరకు డయాలసిస్ ప్రారంభించలేదన్నారు. దిలీప్ కుమార్ కిడ్నీల పని తీరు సాధారణ స్థితికి చేరుకోవాల్సి ఉందన్నారు. ఆయన పరిస్థితిని చాలా దగ్గరగా పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య పరిస్థితి అంతగా బాగా లేకున్నా, విషమంగా అయితే లేదన్నారు. మరో వైపు ఆయన ఆరోగ్య పరిస్థితిలో ఏమాత్రం మెరుగుదల లేదని, క్రియాటినిన్ స్థాయిలు బాగా పెరిగిపోయాయని తెలుస్తోంది. కిడ్నీల పని తీరు మరింత క్షీణిస్తే దిలీప్ కుమార్ ఆరోగ్యం మరింత విషమంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. అయితే, ఆసుపత్రిలో చేరినప్పటి కంటే ఆయన పరిస్థితి కొంత మెరుగుపడిందని ఆయన సతీమణి సైరా బాను పేర్కొన్నారు. దిలీప్ కుమార్ ఆసుపత్రిలో ఉన్నారని తెలిసి బాలీవుడ్ ఆందోళన చెందుతోంది. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటోంది.

నేడు ఉప రాష్ట్రపతి ఎన్నిక

న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి ఎన్నికలు శనివారం జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు కూడా శనివారమే వెల్లడి కానున్నాయి. ఈ నెల 10తో ప్రస్తుత ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ పదవీ కాలం ముగియనుంది. ప్రస్తుత ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి తరపున ఎం వెంకయ్య నాయుడు, యూపీఏ కూటమి తరపున గోపాలకృష్ణ గాంధీ ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల్లో గెలిచే అవకాశాలు వెంకయ్యకే ఎక్కువగా ఉన్నాయి. ఎలక్టోరల్ కాలేజీలోని 787 వోట్లలో వెంకయ్యకు 488 వోట్లు కచ్చితంగా పడనున్నాయి. అయితే, పలు పార్టీలు ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇస్తుండడంతో వెంకయ్యకు పడే వోట్ల సంఖ్య 587 వరకు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. మరో వైపు, గోపాలకృష్ణ గాంధీ వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. తనకు వోటు వేయాలని కోరుతూ అన్ని పార్టీల ఎంపీలకు పోస్ట్ కార్డులను పంపారు.

సిస్టర్స్‌చేంజ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన స్పీకర్ సుమిత్రా



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధి: లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ శుక్రవారంనాడు సిస్టర్స్‌చేంజ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. నిజామాబాద్ ఎంపీ కవిత, తమ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో స్పీకర్ మహాజన్‌ను పార్లమెంట్ భవన్‌లో కలిశారు. ప్రతి రోజు దేశవ్యాప్తంగా హెల్మెట్ ధరించని కారణంగా సుమారు 400 మంది మరణిస్తున్నారు. అయితే హెల్మెట్స్‌పై అవగాహన పెంచాలన్న ఉద్దేశంతో ఎంపీ కవిత సిస్టర్స్‌ఛేంజ్ అనే ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. భాగంగానే వెబ్‌సైట్ ప్రారంభించారు. రాఖీ పండుగ సందర్భంగా ప్రతి ఆడపడుచు అన్నయ్యలకు రాఖీతో హెల్మెంట్‌ను బహూకరించాలన్నారు.

మొదటి పేజీ తరువాయి

అడగ్గానే పట్టాదార్ పాస్‌బుక్

కట్టలుకట్టలుగా పడి వుండే ఫైళ్లే గుర్తుకువస్తాయని, అటువంటి పరిస్థితి నుంచి చేతిలో ఉండే సెల్ ఫోన్ ద్వారానే ఫైల్ క్లియర్ చేసే సంస్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. అవినీతి, అవకతవకలకు చోటులేని అత్యంత వేగంగా పనులు జరిగే (జీరో కరప్షన్, జీరో ఎర్రర్, జీరో డిలే) విధానాలతో పూర్తి పారదర్శక పాలన అందించాలన్న లక్ష్యంతోనే సాంకేతికంగా ప్రపంచవ్యాప్తంగా వున్న అత్యుత్తమ పద్ధతులను అనుసరిస్తున్నామని అన్నారు. ప్రపంచంలో వేగంగా చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఇ-ఆఫీసు 2.0 వెర్షన్‌లో కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. సాంకేతికంగా మీ చురుకుదనం గమనించి స్ఫూర్తి పొందుతుంటామని, ఆంధ్రప్రదేశ్‌కు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు ఎన్‌ఐసీ సిద్ధంగా ఉందని నీతావర్మ ముఖ్యమంత్రికి తెలిపారు. 30కిపైగా అంశాలలో ఏపీ ముందంజలో ఉన్నట్టు ఎన్‌ఐసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డీసీ మిశ్రా చెప్పారు. మీసేవ కేంద్రాల ద్వారా, మీభూమి పోర్టల్ ద్వారా భూమి హక్కు పత్రం-పట్టాదార్ పాసుపుస్తకం ముద్రణను 15 నిమిషాల్లోనే పొందే వినూత్న సదుపాయం గురించి సీసీఎల్ఏ అనిల్ చంద్ర పునీటా ముఖ్యమంత్రికి వివరించారు. పాత పద్ధతిలో పట్టాదార్ పాస్ పుస్తకం పొందాలంటే నెల రోజులు సమయం పట్టేదని, ఇప్పుడు రూ.25 ఖర్చుతో పావుగంటలోనే దాన్ని పొందే వీలు కల్పించామని చెప్పారు. దరఖాస్తుదారుడు మీసేవా కేంద్రంలో సంప్రదిస్తే బయో మెట్రిక్ అథంటికేషన్ తీసుకుని వెబ్ ల్యాండ్‌లో పట్టాదారు పరిశీలన జరిపి ఇ-పట్టాదార్ పుస్తకాన్ని ముద్రించి అందిస్తారు. ఈ ప్రక్రియ మొత్తం 15 నిమిషాల్లోనే పూర్తవుతుంది. దీనికి పట్టాదార్ అథంటికేషన్, వెబ్ ల్యాండ్ ద్వారా ల్యాండ్ రికార్డు వాలిడేషన్, మీ సేవా ఆపరేటర్ అథంటికేషన్, యూనిక్ ఇ-పట్టాదార్ పాస్ పుస్తకం నెంబర్, క్యూఆర్ కోడ్, తహశీల్దార్ డిజిటల్ సిగ్నేచర్, ఐపీ అడ్రస్, తేదీ, సమయం వంటి భద్రతా అంశాలతో ఈ సరికొత్త ప్రక్రియను తీసుకొచ్చారు. ఈ తరహా ఎలక్ట్రానిక్ పాసు పుస్తకం తీసుకురావడం దేశంలో ఇదే తొలిసారి అని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

ఎక్కడా అవినీతికి, అవకతవకలను ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకతతో అతి తక్కువ సమయంలో పట్టాదారు పాస్ పుస్తకం రైతులకు అందించడం ఇందులో విశేషం. దీంతో పాటు భూశోధక్ అనే మొబైల్ ఆండ్రాయిడ్ అప్లికేషన్ కూడా తీసుకొచ్చారు. దీనిద్వారా ఎవరైనా పత్రాలు సరైనవో కావో పరిశీలించుకోవచ్చు. నలుగురు రైతులకు ఈ సరికొత్త విధానం ద్వారా పట్టాదారు పుస్తకాలను అక్కడికక్కడే ముద్రించి ముఖ్యమంత్రి ద్వారా అందించారు. ఇంతకుముందు పట్టాదార్ పాస్ పుస్తకం తీసుకోవాలంటే నెలల తరబడి సమయం పట్టేదని, ఇప్పుడు ఆ వ్యయ ప్రయాసలన్నీ తీరిపోయాయని పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు వ్యాఖ్యానించారు. బీటెక్ చదివిన ఒక యువరైతుకు పాస్ పుస్తకాన్ని అందించిన సీయం-గ్రామంలోని రైతులందరికీ ఈ కొత్త విధానంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉన్నత చదువులు చదివిన వాడిగా నీపై వుందని అన్నారు. ఫీల్డ్ మ్యాప్ బుక్ (ఎఫ్ఎంబీ) డిజిటలైజేషన్ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని, మొత్తం 48 లక్షల ఎఫ్ఎంబీలకు 39 లక్షల డిజిటైజేషన్ పూర్తయ్యిందని, సెప్టెంబరు నెలాఖరునాటికి మొత్తం ప్రక్రియను పూర్తిచేస్తామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. మొత్తం 17,424 గ్రామాలకు సంబంధించిన డిజిటల్ విలేజ్ ప్లాన్ల పనులు కూడా ఆక్టోబరు చివరి నాటికి పూర్తవుతుందని తెలిపారు. విజయనగరం, విశాఖపట్నం, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని 34 ఎస్టేట్, ఇనామ్ గ్రామాలలో ల్యాండ్ సర్వే చురుకుగా సాగుతోందని అధికారులు చెప్పగా, వచ్చే ఏడాది మార్చినాటికి దీన్ని పూర్తిచేసి సర్వే నెంబర్లు కేటాయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో యుఐడీఏఐ చైర్మన్ జె. సత్యనారాయణ, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సతీశ్ చంద్ర, మన్మోహన్ సింగ్, ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి ఏవీ రాజమౌళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగన్‌పై గరం గరం

ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలన్న వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై రాష్ట్ర మంత్రులు విరుచుకుపడ్డారు. భవిష్యత్తులో పొరపాటున ఆయన అధికారంలోకి వస్తే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తంచేశారు. జగన్ తాత, తండ్రులకు హింస అలవాటేనని, అది ఆ కుటుంబ నైజమేనని ఉపముఖ్యమంత్రి చినరాజప్ప, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సీహెచ్ ఆదినారాయణరెడ్డి ధ్వజమెత్తారు. సాక్షాత్తూ సీఎంనే లక్ష్యంగా చేసుకున్నారంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటనేది ప్రజలే ఆలోచించాలన్నారు. జగన్ తన తండ్రి వైఎస్ హయాంలో నంద్యాలలో పేదల ఇళ్ల కోసం కేటాయించిన 50 ఎకరాలను కమీషన్‌కు ఆశపడి ఒక ప్రైవేటు కంపెనీకి కట్టబెట్టేశారని విరుచుకుపడ్డారు. ఏపీలో కాకుండా ఎక్కడో ఉంటున్న జగన్ రాష్ట్రానికి ఎప్పుడొచ్చినా అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వస్తున్నారు. రాజధానిని అడ్డుకోవడానికి వచ్చారు. పోలవరం, పట్టిసీమలను అడ్డుకోవడానికి వచ్చారని, విశాఖలో పెట్టుబడుల సదస్సును అడ్డుకోవడానికి వచ్చారన్నారు. ఇప్పుడు నంద్యాలలో అభివృద్ధిని అడ్డుకోవడానికి వచ్చారని, హింసను ప్రేరేపించాలని చూస్తున్నారని, అది ఆయన కుటుంబంలో మొదట్నుంచీ భాగమేనని, కుల హింసను కూడా ప్రేరేపిస్తున్నారు అని ఏపీ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మండిపడ్డారు.

ఎక్కడైనా తాము చర్చకు సిద్ధం : మంత్రి ప్రత్తిపాటి

నంద్యాలలో గెలవలేమనే నైరాశ్యం జగన్‌లో కన్పించిందన్నారు. తాత, తండ్రి వారసత్వపు ఫ్యాక్షనిజాన్ని జగన్ రగిలిస్తున్నారని ఆరోపించారు. నీతి, నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు అని పేర్కొన్నారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపులకు నాంది పలికింది వైఎస్సేనని విమర్శించారు. ఎవరేం అభివృద్ధి చేశారో ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

నంద్యాలలో పులివెందుల రాజకీయాలు : కె. అచ్చెన్నాయుడు

జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. సీఎంను కాల్చిచంపుతాననడంతో జగన్ స్థాయి ఏంటో అర్థమవుతోందని అన్నారు. విశ్వసనీయత కలిగిన నేతగా చంద్రబాబుకు పేరు ఉంటే లక్ష కోట్లు దోచుకున్న నేతగా జగన్‌కు పేరు ఉందని ఆరోపించారు. జగన్‌ది చిన్నప్పటి నుంచి నేర ప్రవృత్తేనని అన్నారు. జగన్ అవినీతి దాహానికి అధికారులు జైలుపాలయ్యారని పేర్కొన్నారు. నంద్యాలలో పులివెందుల రాజకీయాలను జొప్పిస్తున్నారని ధ్వజమెత్తారు.

మా నాయకుడు సహనంతో ఉన్నారు : మంత్రి సోమిరెడ్డి

తమ నాయకుడు చంద్రబాబు పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నారని, ఆ సమయంలో జగన్ తండ్రి, ఇతరులు అవమానించినా ఎన్నడూ సహనం కోల్పోలేదని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ప్రజల్లో ఉంటూ ప్రజాస్వామ్యయుతంగా సీఎంగా ఎన్నికయ్యారని, కానీ నంద్యాల సభలో జగన్ పిచ్చెక్కి మాట్లాడారని, ప్రజలను భయపెట్టి అధికారంలోకి రావాలనే ఆయన నైజాన్ని చెబుతున్నాయన్నారు. ఇలాంటి వ్యక్తులను నంద్యాల ప్రజలు రోడ్లపై నడవనివ్వకూడదని, నంద్యాల పట్టణంలో ప్రభుత్వం 13వేల మందికి ఇళ్లు కట్టిస్తోందని, అందులో లోకేశ్ అవినీతికి పాల్పడి అధిక ధరకు కాంట్రాక్టులు అప్పగించారని అనడం దారుణమన్నారు. బహిరంగ టెండర్లలో ఆరు సంస్థలు బిడ్లు వేశాయని, సీఎంను నడిరోడ్డుపై కాల్చాలన్న వ్యాఖ్యలపై కేసు పెడతారా? అని ప్రశ్నించగా నంద్యాలలో ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నాయని, ఈసీనే ఆ వ్యవహారం చూసుకుంటుం దన్నారు. అవినీతి కేసుల్లో నిందితుడు ధర్మ యుద్ధం గురించి మాట్లాడేదని జగన్‌పై సోమిరెడ్డి మండిపడ్డారు. ఆయనకు ఇంకా ఫ్యాక్షన్ లక్షణాలు పోలేదని, ముఖ్యమంత్రిని కాల్చుమనే ప్రతిపక్ష నేతను ఎక్కడా చూడలేదని విమర్శించారు. 23 తేదీన ఎన్నికల్లో బ్యాలెట్ల రూపంలో ఓటర్లు వైసీపీనే చింపుతారని, ఎమ్మెల్యే రోజా ముందు భాష మార్చుకోవాలని హితవు పలికారు.

ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం : మంత్రి ఆదినారాయణరెడ్డి

జగన్ పత్రిక రోజూ తప్పుడు రాతలు రాస్తూ విష్రపచారం చేస్తోందని, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయబోతున్నామని చెప్పారు. జగన్ వచ్చి నంద్యాల్లో కూర్చున్నా గెలవడం వైసీపీ తరం కాదన్నారు. చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చాలని జగన్ ఓ వీధి రౌడీలా మాట్లాడారని ఆదినారాయణరెడ్డి దుయ్యబట్టారు. తండ్రి వయసు ఉన్న సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చిచంపాలనడం దుర్మార్గమన్నారు. క్రూరుడు కూడా ఇలాంటి మాటలు మాట్లాడడని చెప్పారు. ఫ్యాక్షన్‌కి రోల్‌మోడల్ జగన్ : టీడీపీ ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్

రాజకీయాల్లో ఉన్న వ్యక్తులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి ప్రతిపక్షనేత జగన్ నిన్న వాడిన పదజాలంపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చంద్రబాబు అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రజా సంక్షేమానికి రోల్ మోడల్‌గా ఉంటే ప్రతిపక్ష నేత రక్తచరిత్రకు, ఫ్యాక్షన్‌కి రోల్ మోడల్‌గా నిలుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఫ్యాక్షన్‌ను వదులుకొని అభివృద్ధి వైపు అడుగులేస్తుంటే జగన్ మాత్రం వారిని ఫ్యాక్షన్ వైపు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

అది జగన్ ఇంటి సంప్రదాయం : టీడీపీ నేత వర్ల రామయ్య

కాల్చడాలు, చంపడాలు జగన్ ఇంటి సంప్రదాయమని టీడీపీ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య అన్నారు. చెన్నారెడ్డిని సీఎం పదవి నుంచి దించడానికి హైదరాబాద్‌లో మత కల్లోలాలు సృష్టించి వందల మందిని చంపించిన ఘనత ఆయన తండ్రిదని వ్యాఖ్యానించారు. తాత, తండ్రి ఫ్యాక్షన్ రాజకీయాలతో కడప జిల్లాలో ఎందరిని పొట్టన పెట్టుకున్నారో అందరికీ తెలుసని, రోశయ్యను దించేయడానికి జగన్ ఎన్ని కుట్రలు చేశారో అందరికీ తెలుసని అన్నారు.

జగన్‌వి అర్థంలేని మాటలు : ఫరూక్ : చంద్రబాబుకు ముస్లింలపై ఎంత ప్రేమ ఉందో ఫరూక్‌ను అడిగితే చెబుతారని, ఈ ఉప ఎన్నికలు వచ్చేదాకా ఫరూక్‌కు అప్పాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని, ఇప్పుడు నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ పోటీ పెట్టగానే ఆయనను ఎమ్మెల్సీని చేశారంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను ఫరూక్ ఖండించారు. అవి అర్థంపర్థంలేని మాటలని తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి 2014 వరకు తనకు టీడీపీలో అవకాశాలు దక్కుతున్నాయన్నారు. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారీ తనకు మంత్రి పదవి దక్కిందన్నారు. ఈ మూడేళ్లలో తనకు పదవులు రాకుండా అడ్డుకున్నది శిల్పా సోదరులేనని చెప్పారు. జగన్‌పై కేసు నమోదుకు డిమాండ్ : జగన్‌పై కేసు నమోదు చేయాలని కర్నూలు జిల్లా పరిషత్ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ జిల్లా ఎస్పీ గోపీనాథ్‌జెట్టిని కోరారు.

మొదటి పేజీ తరువాయి

రాహుల్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి

నరేంద్ర మోడీకి జై' అంటూ భారీ ఎత్తున నినాదాలు చేయడంతో షాకవడం రాహుల్ వంతైంది. అంతటితో ఆగని కొందరు అల్లరి మూకలు ఏకంగా ఆయన కాన్వాయ్‌పై రాళ్ల దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటన బనాస్కాంత జిల్లాలో శుక్రవారం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. బీజేపీ గూండాలు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆరోపించారు. ఇటీవల ఉత్తర గుజరాత్‌ను వరదలు ముంచెత్తాయి. వరదల కారణంగా దాదాపు 200 మంది ప్రాణాలు కోల్పోగా, 4.5 లక్షల మంది బాధితులుగా మారారు. నష్టపోయిన రైతులను, ఆయా ప్రాంతాల బాధితులను పరామర్శించేందుకు రాహుల్ గాంధీ శుక్రవారం గుజరాత్‌లో పర్యటించారు. జనాస్కాంత జిల్లాలోని ధనేరా పట్టణంలో రాహుల్ గాంధీకి చుక్కెదురైంది. ఆయన రావడంతోనే దారి పొడుగునా నల్ల జెండాలతో స్వాగతం పలికారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాహుల్ కాన్వాయ్ వెంట పడి రాళ్ల దాడికి దిగి వాహనాన్ని పాక్షికంగా ధ్వంసం చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఓ కార్యకర్తను అదుపులోకి తీసుకున్నారు. రాళ్ల దాడిలో రాహుల్ వాహనం ముందు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని, ఆయనకు ఎలాంటి గాయాలూ కాలేదని ఎస్పీ నీరజ్ బద్గుజర్ తెలిపారు. ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు వివరించారు. తనపై బీజేపీ కార్యకర్తలు జరిపిన దాడులపై రాహుల్ గాంధీ తన ట్విట్టర్ ఖాతాలో స్పందించారు. బీజేపీ నేతల దాడులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ప్రజలకు అండగా ఉంటామని ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం వెనుకడుగు వేయనని చెప్పారు.

అటు కదలనివ్వరు... ఇటు మెదలనివ్వరు

ఉద్యమంతో కాపు నేతలు, ప్రజలు, పోలీసుల తర్జనభర్జన

కాకినాడ, సూర్య ప్రతినిధి : కాపులను బిసిల్లోకి చేర్చాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని పదే పదే డిమాండ్ చేస్తూ కాపు సామాజిక వర్గం కోసం కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అధ్యక్షతన ఛలో అమరావతి నిర్విధిక పాదయాత్ర నేపథ్యంలో ప్రజలతో పాటు ఇటు కాపు నేతలు, అటు పోలీసు యంత్రాంగం తర్జన భర్జన పడుతుంది. అటు పాదయాత్రకు కదలనివ్వడం లేదు, ఇటు జన సంచారాన్ని మెదలనివ్వడం లేదు. ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఈ ఉద్యమం రూపేణా ఎదురవుతుంది. ప్రధానంగా ప్రత్తిపాడులోని ఆసుపత్రులు, కోర్టు, ఇతర కార్యాలయాలు, ఇటు వైజాగ్ వెళ్ళాలన్నా, హైదరాబాద్ వెళ్ళాలన్నా సమీప గ్రామాల ప్రజలు ప్రత్తిపాడు మీదుగానే వెళ్ళాల్సి ఉంటుంది. 16వ నెంబర్ జాతీయ రహదారి పైనే అత్యధిక ప్రయాణీకులు ఆశ్రయిస్తారు. అయితే ఈ సామాజిక కుల పోరాట విధానంలో ఇటు ప్రభుత్వం మొండి వైఖరి, అటు ఉద్యమ పోరాటం, ఇటు పోలీసు యంత్రాంగంతో సాధారణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ తర్జన భర్జన పడాల్సి వస్తుంది. ముద్రగడ పద్మనాభం కిర్లంపూడిలో యదేచ్ఛగా ఆయన పాదయాత్రను ఆయన ఇంటి ఆవరణలో మొదలుపెడుతున్నారు. పోలీసులు అడ్డు తగులు తున్నారు. ఆ రకంగా కదలనివ్వక పోవడంతో పాటు సెక్షన్ 30, 144 సెక్షన్లు అమలులో ఉన్నాయని, ఇటు పోలీసులు ముద్రగడ నివాసం ఎదుటే బందోబస్తు నిర్వహించడం దీంతోపాటుగా సమీప ప్రాంతాల చుట్టూ కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహణ, ప్రజలు ఇబ్బందులు అనేకం ఉన్నాయి. ఈ క్రమంలోనైనా జనజీవన స్తంభన లేకుండా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. ఎందుకంటే ఇత రత్రా జిల్లాల నుండి వచ్చిన పోలీసులు అటు, ఇటు పోయే ప్రయాణీకులను మొహమాటం లేకుండా నిలిపివేస్తున్నారు. దీంతో ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.



ప్రభుత్వంపై పోరాటం!

- నేరెళ్ల సంఘటనలో ఏకమైన ప్రతిపక్షాలు
- వైద్య కళాశాల కోసం ఆమరణ దీక్షకు పూనుకున్న పొన్నం

కరీంనగర్–సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత 2014లో ముఖ్యమంత్రి కేసిఆర్ త్వరలో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. ఇది జరిగి మూడేళ్లయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఇదే కాకుండా ఐటి, లెదర్ పార్కుల ఏర్పాటు విషయంలో అడుగు ముందుకు పడకపోవడంతో ప్రతిపక్షాలు ఆందోళనకుల సిద్ధమవుతున్నారు.

రంగం సిద్ధం చేసుకుంటున్న రాజకీయ పార్టీలు

నిర్ణీత గడువుకంటే ఆరు నెలలో, ఏడాది ముందుగానో ఎన్నికలు జరుగడం ఖాయమని అంచనా వేస్తున్న రాజకీయ పక్షాలు అప్పుడే అందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. ప్రజాసమస్యలపై ఆందోళనలకు రూపకల్పన చేస్తున్నాయి. అధికార పక్షాన్ని ఇరుకున బెట్టే అవకాశమున్న ఏ అంశాన్ని ఏ సంఘటనను వదులుకోకుండా ఉద్యమాలుగా మలచి వీధుల్లోకి రావాలని భావిస్తు తమ శ్రేణులను అందుకు సిద్ధం చేస్తున్నాయి. విపక్ష కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనాతా పార్టీ ఈ విషయంలో కొంచెం దూకుడుగా వ్యవహరిస్తు రాజకీయ వేడికి రగిలిస్తున్నాయి. సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటనను బిజెపి, ఇటు కాంగ్రెసు, సిపిఐ, సిపిఎం,టిడిపి, ప్రజాఫ్రంట్, దళిత ప్రజా సంఘాలు అధికార టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా 15 రోజుల పాటు ఉద్యమాలతో, పర్యటనలతో అట్టుడికించి ఆ పక్షాన్ని డిఫెన్స్‌లో పడవేశాయి. జిల్లా నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా, ఆ రవాణా వెనుక ఉన్న శక్తులు అధికార పార్టీకి చెందిన వారేనని ఆరోపించి టీఆర్ఎస్‌ను ఇర కాటంలో పడవేసి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం అవుతున్నారు.

వైద్య కళాశాల కోసం పొన్నం నిరవధిక దీక్ష


జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల నెలకొల్పుతామని సీఎం కేసిఆర్ ఇచ్చిన హామిని అమలు చేయాలని మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నది. ప్రధానంగా కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఈ వైద్య కళాశాల స్థాపనకు ప్రభుత్వం వెంటనే ఎన్‌వోపి జారీ చేయాలని డిమాండ్ చేస్తు ఆమరణ దీక్షకు పూనుకుంటానని పలుమార్లు ప్రకటించి చివరకు ఈ నెల 5న అందుకు ముహుర్తాన్ని ప్రకటించారు.

ఇప్పటికైతే పోలీసులు నిరవధిక నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వ లేదు. అయినా దీక్ష చేపట్టడానికే పొన్నం ప్రభాకర్ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో నెలకొల్పుతామని హామి ఇచ్చిన లెదర్ పార్కు తరలి పోయిందని, ఐటి పార్కుకు స్థలం కేటాయించినా ప్రభుత్వం పార్కు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్‌తో పాటు ఇతర రాజకీయ పక్షాలు కూడా ఆరోపిస్తున్నాయి. ఈ డిమాండ్లతో ఆందోళన చేపట్టాలని కూడా వ్యూహం రూపొందిస్తున్నాయి.

ప్రభుత్వ వైద్య కళాశాల నేపథ్యం

రాష్ట్ర విభజనకు పూర్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి భాధ్యతలు చేపట్టిన ప్రస్తుత సీఎం కేసిఆర్ కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామి ఇచ్చారు. తెలంగాణకు రూపాయి కూడా విడుదల చేయం ఏం చేస్తారో చేసుకొండంటు బహిరంగంగానే వ్యాఖ్యానించిన కిరణ్ కుమార్‌రెడ్డి ఇచ్చినహామిని అంతగా ఎవరు విశ్వసించక పోయినా తెలంగాణ తొలి సీఎం కేసిఆర్ తన హామీని తప్పక నిలబెట్టుకుంటార ని అందరు భావించారు. ఏడాది, రెండు, మూడేళ్లు గడిచినా ఇక్కడ ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేసే విషయంలో ఏ చర్యా లేకపోవడంతో పాటు పక్కనే ఉన్న సిద్దిపేట జిల్లాలో కళాశాల ఏర్పాటును ప్రకటించారు. పన్నెండు రోజుల్లోనే ఎన్‌వోపి జారీ చేసి 700 కోట్ల రూపాయాలు వెచ్చించిచేందుకు పరిపాలన అనుమతిని ఇచ్చారు. ఆ తర్వాత ప్రిన్సిపల్‌ను నియమించి పాక్షిక అటానమస్ స్థాయిని కూడా కాలేజీకి కల్పించారు. ఇంత జరుగుతున్నా కరీంనగర్ కళాశాల విషయం మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉన్నది. జిల్లాల విభజన తర్వాత పూర్వ వైభవాన్ని కోల్పోయిన కరీంనగర్ జిల్లా ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్న వైనాన్ని గుర్తించిన జిల్లా మంత్రి, ఎంపిలు జిల్లాను విద్యా, వైద్య రంగాలకు,ఐటి, టూరిజం రంగాలకు హబ్‌గా మారుస్తామని దీంతో కరీంనగర్‌లో సరికొత్త అభివృద్ధి సాకారమవుతుందని చెప్పారు. వైద్య కళశాల ఏర్పాటు ప్రశ్నార్ధకంగా మారడంతో ప్రజలు ఇప్పుడు ఆ మాటలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు.

ప్రభుత్వ వైద్య, కళాశాల ఏర్పడితే దానికి అనుబంధంగా టీచింగ్ హస్పటల్‌గా ఉండడానికి జిల్లా కేంద్రంలోని ప్రధాన వైద్యశాలకు అన్ని అర్హతలు ఉన్నాయి. 350 పడకలతోఉన్న ఈ ఆసుపత్రిలోకొత్తగా 150 పడకల మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని స్కూల్ కూడా నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలను పెంచడానికి కూడా ఖాళీ స్థలం అందుబాటులో ఉండడంతో పాటు శాతవాహన పీజి సెంటర్‌కు సంబంధించిన 20 ఎకరాల భూమిని కూడా దీనికి కేటాయించడానికి కలెక్టర్ ప్రతిపాదనలు పంపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాలకు కేసిఆర్ హామీ ఇవ్వగా ఎనిమిది నెలల్లో కళాశాలకు సంబంధించిన అన్ని నిర్ణయాలు జరుగడంతో కరీంనగర్ కళాశాల వ్యవహారం పెండింగ్‌లో పడినట్లేనని భావిస్తున్నారు. కరీంనగర్ జిల్లాకు పూర్వ వైభవం రావాలంటే తప్పకుండా ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. ప్రజల్లో వైద్య కళాశాల ఏర్పాటు విషయంలో పాదుకుంటున్న అభిప్రాయాన్ని గమనించిన జిల్లా మంత్రి ఈటెల రాజేందర్ వైద్య, ఆరోగ్య శాఖమంత్రి లక్ష్మారెడ్డి ఇటివల జిల్లా కేంద్రంలో మాతాశిశు సంరక్షణ కేంద్రం ప్రారంభించిన



సందర్భంలో అన్ని పాత జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలను నెలకొల్పుతామని ప్రకటించారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల విషయంలో స్థలం కేటాయిం చినా స్పష్టమైన ఆదేశాలుగాని, కళాశాల ఏర్పాటుకు ఎన్‌వోపిని జారీ చేసి మొదటి అడుగు వేయడం గాని జరగక పోవడంతో ప్రజల్లో కళాశాల ఏర్పాటుపై ఉన్న అనుమానాలు తొలగిపోలేదు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి పొన్నం ప్రభా కర్ ఏకంగా ఆమరణ నిరహార దీక్షకు పూనుకోవడం ప్రాధాన్యాన్ని సంతరించు కున్నది. రాజకీయ ఆస్త్రంగా దీన్ని ప్రయోగిస్తున్నా ప్రజల మద్దతు ఉండడంతో అండగా నిలిచే అవకాశాలున్నాయని భావిస్తున్నారు.

ఆమరణ నిరహార దీక్ష చేసి తీరుతా : పొన్నం ప్రభాకర్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డకుంలు సృష్టించిన వైద్య కళాశాల కోసం ఆమరణ నిరహార దీక్ష కొనసాగిస్తానని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో ముందుకు సాగుతానని ఆయన అన్నారు. కరీంనగర్ లో మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆయన శనివారం నుంచి ఆమరణ నిరహార దీక్ష చేపట్టనున్నారు. మెడికల్ కాలేజిపై వెనక్కి తగ్గేది లేదని మాజీ ఎంపి పొన్నం అన్నారు. రాజకీయ భీక్ష పెట్టిన కరీంనగర్‌ను కాదని సిద్దిపేటకు సీఎం కేసిఆర్ మెడికల్ కాలేజి ఇవ్వడం దారుణమన్నారు. కేసిఆర్‌ను చూసి ఎమ్మెల్యేలు, ఎంపిలు భయపడుతున్నారని ఆయన అన్నారు. జిల్లాకు కాలేజీ ఇచ్చేవరకు ఆమరణ దీక్ష కొనసాగిస్తానని పొన్నం అన్నారు. అయితే దీనికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. నేడు తలపెట్టనున్న దీక్షలో భాగంగా శుక్రవారం ఆయన వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. స్థానిక నాయకులు ఆయనకు మద్దతు పలికారు.

ఓరుగల్లు కాంగ్రెస్‌ను వెంటాడుతున్న గ్రూపు తగాదాలు?

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : ఓ వైపు అధికార టిఆర్ఎస్ తన దూకుడును కొనసాగిస్తుంది. కాంగ్రెస్‌లో కీలక నేతలను పలు కేసులు వెంటాడుతున్నాయి. తాజాగా టిఆర్ఎస్ కార్పోరేటర్ అనిశెట్టి మురళీ హత్య కేసులో డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి పేరును పోలీసులు తెరపైకి తీసుకు వచ్చారు. ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. అయినా జిల్లా కాంగ్రెస్ నేతలు మాత్రం ఆయనను కనీసం పరమార్శించడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు టిఆర్ఎస్ పార్టీ వలసలను ప్రోత్సహిస్తూ ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసే పనిలో బిజీగా ఉంది. కారు స్పీడ్‌కు సైకిల్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు ఏర్పడగా, కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బలు తగులుతున్నాయి. ఈ పరిస్థితులలో ఏకతాటిపై ఉంటూ పార్టీని ముందుకు నడిపించాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గ విభేదాలతో రచ్చకెక్కుతున్నారు.

ఉత్తర తెలంగాణకు కీలకమైన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. రాష్ట్రంలో అధికారం కోల్పోయినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుంది. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి విజయం సాదించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇపుడు జిల్లాలో పార్టీకున్న ఏకైక ఎమ్మెల్యే. అయితే మాజీ పిసిసి చీఫ్ పొన్నాల వైఖరి వల్లే తనకు టికెట్ రాలేదని ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన లక్ష్మ య్య తో కలసి పనిచేయడానికి ఆసక్తి చూపడం లేదు. వరంగల్ పార్ల మెంటు ఉప ఎన్నికల సమయంలోను ఆయన ఒంటరిగానే ప్రచారం నిర్వహిం చారు. ఇప్పటివరకు వీరిద్దరు కలసి పాల్గొన్న మీటింగ్ ఒక్కటి కూడా లేకపోవ డం గమనార్హం. ఎమ్మెల్యేగా ఓటమి తరువాత పొన్నాల కూడా వరంగల్ జిల్లా లో పర్యటించడం దాదాపుగా మానేశారు. వచ్చిన ఒకటి రెండు సందర్భాలలో తన సొంత నియోజకవర్గమైన జనగామకే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు, డిసిసిబి ఛైర్మన్ జంగా రాఘవరెడ్డిల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. మండలాల వారిగా నిర్వహిస్తున్న పార్టీ కార్యకర్తల సమావేశంలోను దుగ్యాల పాల్గొనడం లేదు. రేపో, మాపో ఆయన బిజెపిలో చేరతారనే ప్రచారం జరుగుతుంది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న గొట్టిముక్కల



రమాకాంత్‌రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు పిసిసి నేతలు ప్రకటించారు. ఆయనతోపాటు అనుచరులు, ఆయన భార్యను కూడ కాంగ్రెస్ నుండి సాగనంపారు. ఎక్కడ ఏమి లేకుండా ఆయనను పార్టీ నుండి పంపించి వేయడం ఇపుడు ఓరుగల్లు జిల్లాలో హట్ టాపిక్ అయింది. వాస్తవానికి ఆయన సస్పెన్షన్ వెనకాల పెద్ద తతంగమే నడిచిందని సమాచారం.

క్షేత్రస్థాయి సమావేశాలలో బయటపడుతున్న విభేదాలు...

రాష్ట్ర స్థాయిలో పార్టీ నుండి వలసలు కొనసాగుతున్న నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఏఐసిసి నేతలు నిర్ణయించారు. గ్రామాలు, మండలాల వారీగా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర పార్టీ నేతల ను ఆదేశించారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా వారం రోజులుగా సభలు కొనసాగు తున్నాయి. ఇందులో నాయకుల మధ్య ఉన్న విభేదాలు బట్టబయల వుతున్నాయి. డోర్నకల్, మహబూబాబాద్ వంటి చోట్ల కనీసం క్యాడర్ కూడ హజరుకాలేకపోతున్నరు. అక్కడ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, మాజీ ఎమ్మెల్యే ఆయన కూతురు కవిత పార్టీ మారిన తరువాత ఇప్పటి వరకు క్యాడర్‌ను పట్టించుకున్న నాయకుడు లేకుండా పోయారు. మాజీ కేంద్ర మంత్రి పోరిక

వరంగల్ కాంగ్రెస్ పార్టీలో మొదలైన గ్రూపుల గొడవలు

అనిశెట్టి హత్యలో నాయిని పేరు తెరపైకి తెచ్చిన పోలీసులు

అయినా పరమార్శించని పలువురు సీనియర్ నేతలు

పొన్నాలతో కలసి పనిచేసేది లేదంటున్న దొంతి

వరంగల్ పశ్చిమ ఇన్‌చార్జి కోసం కుస్తీ పడుతున్న నేతలు

ఇప్పటికే పార్టీని విడిచి వెళ్లిన పలువురు నాయకులు

రాష్ట్ర పార్టీ ఆదేశాలను పాటించలేక చేతులెత్తేస్తున్న లీడర్స్

కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలిపై మండిపడుతున్న క్యాడర్

[illegible] ప్రయత్నం చేసిన క్షేత్ర స్థాయిలో మాత్రం అది సత్ఫలితాలనివ్వలేదు. ఢిల్లీ పెద్దల ఆశీస్సులు [illegible] కొండేటి శ్రీధర్ [illegible] మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో ఈ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యక్రమాలు [illegible] వ్యక్తమవు [illegible] ప్రస్తుతం వరంగల్ జిల్లా కాంగ్రెస్‌పార్టీలో ఆ పార్టీకి పెద్ద దిక్కుగా జంగా రాఘవరెడ్డి ఉన్నారు. ఈ మధ్య జరిగిన కార్పోరేషన్ ఎన్నికలలో ను ఆయన తన ముగ్గురు అనుచరులను ఒంటి చేత్తో కార్పోరేటర్లుగా గెలిపించుకున్నారు. ప్రతిపక్ష పార్టీలో కొనసాగుతూ డిసిసిబి డైరక్టర్లను ఆయన కాపాడుకుంటున్నారు. ఇప్పటివరకు ఒక్క డైరక్టర్ కూడ పార్టీని వదిలిపెట్టి వెళ్లలేదు. అయితే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పై కన్నేసిన జంగా ఇక్కడ తనకు వ్యతిరేకంగా బలమైన గ్రూపుగా ఎదుగుతున్న రమాకాంత్‌రెడ్డిని పార్టీ నుండి పంపించి వేయడంలో విజయం సాదించారు. గతంలో ఒకటి రెండు సందర్బాలలో జంగాకు వ్యతిరేకంగా ప్రకటనలు చేసిన యువనేతను సస్పెండ్ చేయించి పార్టీలో తన పట్టును నిరూపించుకున్నారు.

ఈయనకు డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి సహకరించారు. వరంగల్ పట్టణంలో బలహీనంగా ఉన్న కాం గ్రెస్‌కు తిరిగి జవసత్వాలు నింపడమే తమ పని అని ఇద్దరు నేతలు ప్రకటిం చడం కొసమెరుపు. జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్, పరకాల తదితర నియోజక వర్గాలలోను పార్టీ పరిస్థితి పెద్దగా మెరుగుపడలేదు. ఇంఛార్జీలుగా ఉన్న విజయరామారావు, ఇనుగాల వెంకట్రాంరెడ్డిలు క్యాడర్‌ను పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నా యి. కేవలం ఎన్నికల సమయంలోనే తిప్పుకోవడం ఆ తరువాత వదిలేయడం వీరికి సహజమని ఇక్కడి కార్యకర్తలు అంటున్నారు. మొత్తమ్మీద టిఆర్ఎస్ రాష్ట్రంలోని ఇతర పార్టీలను బలహీన పరుస్తూ జెట్‌స్పీడ్‌తో దూసుకు పోతుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం గిల్లీ కజ్జాలతో కాలం వెళ్లదీస్తున్నారు.

కాకినాడ మునిసిపల్ ఎన్నికలపై కదలిక

- చివరి నిముషంలో వాయిదాకు అధికార పార్టీ యత్నం
- విలీన గ్రామాలతోనే ఎన్నికల ప్రక్రియకు సన్నాహాలు

కాకినాడ, సూర్య ప్రతినిధి : సుమారు 7 సంవత్సరాల పైగా వాయిదా పడుతూ వస్తున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను గురువారం ప్రకటించడంతో ప్రధాన పార్టీల్లో ఇప్పటి వరకూ ఆయా డివిజన్లలో కార్పొరేట్ సీట్ల కోసం ప్రయత్నిస్తున్న ఆశావహుల్లో గుబులు ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకటించినప్పటికీ కాకినాడ రూరల్‌కు చెందిన కొందరు హైకోర్టును ఆశ్రయించి, ఈ ప్రక్రియను అడ్డుకునేందుకు, స్టే తెచ్చేందుకు చివరి ప్రయత్నాలు చేశారు. అయితే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత వాయిదే వేసే అవకాశముండదని తెలుస్తోంది. గురువారం సాయంత్రం నుండి వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం కన్పిస్తుండగా, టిడిపిలో మాత్రం ఇది వాయిదా వేస్తున్నారనే ప్రచారంతో ఒక నిర్లిప్తత చోటు చేసుకుంది. కాకినాడ సిటీ ఎమ్మెల్యే నంద్యాల ఎన్నికలకు సంబంధించి నగరం లో లేనప్పటికీ ఆ పార్టీ కార్యాలయం నుండి టిడిపి నాయకులకు వచ్చిన ఫోన్ మెసేజ్‌లో ఎన్నికల వాయిదా పడినట్టు స్పష్టం చేశారు. ఇదిలా వుండగా ఓ పక్క ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఎన్నికలు వాయిదా పడినట్టు సమాచారం ఉండ గా, మరోపక్క హైకోర్టులో మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎలక్షన్ కమిషనర్ హాజరై ఎన్నికల నిర్వహణ పూర్తి చేస్తున్నట్టు స్పష్టం చేయడం విశేషం. 2013లో గ్రామాల విలీన ప్రతిపాదన చేయగా ఆయా గ్రామ పంచాయతీలు కోర్టుకు వెళ్లి దీనిని రద్దు చేసుకునేందుకు ప్రయత్నించారు. అయితే ఈ కేసును కోర్టు కొట్టేసింది. కాగా ఎన్నికలను జాప్యం చేసే ప్రయత్నంలో భాగంగా విలీన మైన తూరంగి, ఎస్. అచ్యు తా పురం, స్వామినగర్, టీచర్స్ కాలనీలను పక్కనపెట్టి మున్సిపాలిటీ ప్రత్యేక ప్రతిపా దనలు రూపొందించారు. అయితే ఈ అదనపు ప్రతిపాదనల వల్ల సుమారు సంవత్సరంన్నర నుండి ఎన్నికల ప్రక్రియలో జాప్యం జరగడంపై హైకోర్టు ఎన్నికల కమిషనర్‌ను, చీఫ్ సెక్రటరీని ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

ఈ అదనపు ప్రతిపాదనలు తొలగించాలని కోర్టు ఆదేశిం చిన నేపథ్యంలో విలీన గ్రామాలతో కలిపి 50 డివిజన్ల వారీగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుంది. కాగా ఈ ఎన్నికల్లో కాకినాడ నగరపాలక సంస్థకు వైసీపీకి అత్యధిక స్థానాలు లభించే అవకాశ మున్నప్పటికీ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు మాత్రం అధికార పార్టీయే దక్కించుకునే అవకాశం కన్పిస్తోంది. ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యులు సుమారు 10 మంది ఎక్స్ అఫీషియో సభ్యులుగా కాకినాడ నగరపాలక సంస్థ లో చేరే అవకాశ ముండటంతో పోటీ జరిగే 50కి ఈ పది కలుపుకొని 60 మంది సభ్యులు అయ్యే అవకాశముంది.

తాడేపల్లిగూడెంలో జగన్ దిష్టిబొమ్మ దగ్ధం


తాడేపల్లిగూడెం మేజర్‌న్యూస్ : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఆ పార్టీ నాయకుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడినా అనుచిత వ్యాక్యలను ఖండిస్తు దానికి నిరసనగా శుక్రవారం తాడేపల్లిగూడెంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు జగన్ దిష్టబోమ్మను దహనం చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర హస్తకళల చైర్మన్ పాలి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య



మంత్రి స్థానంలో వున్న నార చంద్రబాబు నాయుడుపై ఆసభ్య పదజాలంతో నడిరోడ్డుపై కాల్చి చంపాలని వై.యస్. జగన్ చేసిన వ్యాక్యాలు ఖండిస్తున్నామని అన్నారు. జగన్‌ను వేంటనే అరేస్టు చేయాలని డిమాండ్ చేసారు. మాజీ ఎంఎల్‌ఏ, నియోజకవర్గ సమన్వయకర్త యీలి నాని మాట్లాడుతూ ప్రతి పక్షనాయకుడుగా ప్రజా సమస్యలు,అబివృద్ధిపై మాట్లాడాలిగాని వ్యక్తిగతంగా వ్యక్తిని కించపరిచే విదంగా మాట్లాడటం రాజకీయం అనిపించుకొదని అన్నారు.తండ్రి వైయస్ రాజశేఖరెడ్డి చనిపోతే ఆ శవాన్ని అడ్డుపెట్టుకుని సిఎం కుర్చికోసం రాజకీయాలు నడిపిన జగన్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును అనే అర్హత లేదన్నారు. ఆర్ధిక నేరాలకు పాల్పడిన వాడు ఏన్నడు అధికారంలోకి రాడని విమర్శించారు. వైయస్ఆర్ ముఖ్యమంత్రిగా వున్న వ్పుడు ప్రతిపక్ష నాయకునిగా వున్న చంద్రబాబు నాయుడు పై 17సార్లు సిబిఐ ఎంక్వాయిరి వేసిన దానిలో నిర్దోషిత్వాన్ని నిరూపించుకున్న మహ నాయకుడు నారా చంద్రబాబు నాయుడని కొనియాడారు.

జగన్ చేసిన వ్యాక్యలకు వేంటనే చంద్రబాబుకు క్షమాపన చెప్పాలని లేకుంటే ఆరెస్టు చేసే వరకు పోరాడతామని యీలి నాని డిమాండ్గ చేసారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పాల జగదీష్ బాబు, మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎయంసి చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి,వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్,డిసిసిబి డైరక్టర్ దాసరి అప్పన్న,జెడ్పిటిసి కిలపర్తి వేంకటరావు, గూడెం మండల అధ్యక్షులు కోరశిక మునేశ్వరావు, పెంటపాడు మండల అధ్యక్షులు మట్ట సత్యనారాయణ, బడుగు వేంకటేశ్వర రావు (పెద్ద), గొర్రెల శ్రీధర్, తెలుగుదేశం పార్టీ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

'అహంకార ధోరణితో సిఎం కెసిఆర్ మాట్లాడుతున్నారు'



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. సిఎం కెసిఆర్ అహంకార దోరణీతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కమ్యూనిస్టులను ఉద్దేశించి ఆయన మాట్లాడిన భాష సరిగా లేదని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు కేవలం 10 వేల ఉద్యోగాలు భర్తీ మాత్రమే పూర్తయిందని విమర్శించారు. శుక్రవారం వరంగల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే లక్షా ఏడు వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న హమీతో అధికారంలకి వచ్చిన కెసిఆర్ ఇపుడు పట్టింపులేని ధోరణితో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దీంతో నిరుద్యోగ యువతీ యువకులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయ ఉద్యోగాలలో భర్తీ కోసం నియమ నిబంధనలు అడ్డగోలుగా పెట్టడం సరికాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యేలను చేర్చు కోవడం ద్వారా టిఆర్ఎస్ ప్రజలలో అపహస్యం పాలవుతుందని విమర్శిం చారు. ఎంపిలకు జాతీయ పార్టీ నాయకులకు సిఎం కెసిఆర్ కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ పేరును మారిస్తే ఊరుకోమని హెచ్చరించారు. టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దోపిడీలపై ప్రజలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు శ్రీనివాసరావు, కర్ణాకర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే ఓరుగల్లులో జంక్షన్‌ల సుందరీకరణ



కుడా చైర్మన్ యాదవరెడ్డి

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధి : రాబోయే నెల రోజుల లోపే గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ పరిదిలోని జంక్షన్‌ల అభివృద్ధి ప్రక్రియ ను పూర్తి చేస్తామని కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసి న విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుడా భూములను స్వాధీనం చేయాలని చూసే వారు ఎంతటి వారైనా వదిలేది లేదని హెచ్చరించారు. లే అవుట్ కోసం దరఖాస్తు చేసుకోనే వారికి మూడు నెలలలో పర్మిషన్ ఇస్తున్నామన్నారు. కుడాలో అవినీతి పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలేది లేదన్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు నగరాభివృద్ధిలో కుడా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రాబోయే రెండేళ్లలో అధికారులంతా కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని యాదవరెడ్డి విగ్నప్తి చేశారు. అవినీతి రహితంగా పాలన కొనసాగించేందుకు సిఎం కెసిఆర్ అహర్నిషలు కష్టపడుతున్నారని కొనియాడారు. ఈ విలేఖరుల సమావేశంలో కార్పోరేటర్లు బోడ డిన్నా, జోరిక రమేశ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే కాంగ్రెస్‌నేతల రాద్ధాంతం




రాష్ట్ర ఆర్థికమంత్రి ఈటల రాజేందర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉందని, ఉనికిని చాటుకునేందుకు ప్రతి చిన్న విషయంపై రాద్ధాంతం చేస్తోందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ విమ ర్శించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లాలో పర్యటించిన ఆయన స్థానిక మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కళ్లుండి చూడ లేని కాంగ్రెస్‌నేతలకు మేము చేసే అభివృద్ధి కనిపించదని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమంలో కాళ్లల్లో కట్టెపెట్టే విధంగా, వ్యవహరించి కాంగ్రెస్ నేతలు అబాసుపాలయ్యారని గుర్తు చేశారు. ఇప్పుడు అదేరీతిలో వ్యవహ రిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణలోని పాత 10 జిల్లాల్లో మెడికల్ కాలేజీల మంజూరుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్‌లో ఇప్పటికే రెండు ప్రయివేట్ మెడికల్ కాలేజీలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ సాధ్యం కాదని ఎంసీఐ నివేదిక ఇచ్చిందన్నారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగమని, హామీ ఇచ్చి మూడేళ్లయినా ఇంతవరకూ దాని ఊసే ఎందుకు ఎత్తడం లేదని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజల ఆకాంక్ష తెలియజేసేలా న్యాయబద్ధమైన డిమాండ్ సాధించేందుకు పొన్నం ప్రభాకర్ శనివారం నుంచి ఆమరణ నిరాహార దీక్షకు దిగనున్నారని చెప్పారు..ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూడేళ్ల క్రితం కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చాలంటూ దీక్ష చేసి తీరుతానని జీవన్‌రెడ్డి తెలిపారు.

కేసీఆర్ ఎక్కడికెళితే.. నేనక్కడికి వెళ్తా

ఆయన భాగోతాన్ని ప్రజలకు వివరిస్తా



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు ఎక్కడకు వెళితే తానక్కడకు వెళ్లి ఆయన భాగోతాన్ని ప్రజలకు వివరిస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. రాష్ట్రాభివృద్ధిని కాంగ్రెస్‌పార్టీ అడ్డు కుంటోందని విమర్శిస్తూ ఆయన రాష్ట్ర వ్యాప్త పర్యటన చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో, హన్మంతరావు ఫైరయ్యారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అసలు ఇంగితజ్ఞాన ముందా?, పేదలు చనిపోతుంటే లెక్కలేదా? అని ప్రశ్నించారు. సిరిపిల్లలో నేడు మరొక రోడ్డు ప్రమాదం జరిగిందన్న హన్మంతరావు, కేసీఆర్‌కు డబ్బు పిచ్చి పట్టిందని ఆరోపించారు. రక్షణశాఖకు చెందిన బైసన్ పోలో గ్రౌండ్ కోసం అవసరం లేకున్నా యత్నిస్తున్నారని, అక్కడ కొత్త సచివాలయం కడితే మంచిదని చిన్నజీయార్ స్వామి చెప్పడంవల్లే ఈ పనికి సిద్ధమయ్యారని ఆయన ఆక్షేపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో హన్మంతరావు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి సెక్రటేరియేట్‌కు వచ్చే ఉద్దేశం లేనప్పుడు, ఇంకా కొత్త సెక్రటేరియేట్ నిర్మాణం ఎందుకనీ అని ప్రశ్నించారు. స్వామీజీలను కలవడానికి, పెళ్లి పత్రికలు తీసుకోవడానికి మాత్రమే ముఖ్యమంత్రికి సమ యం ఉంటుందని, కానీ రైతులను కలిసేందుకు సమయం ఉండదా? అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నేరేళ్ల ఘటనలో దళితులపై కేసులు పెట్టడం కాదని ముఖ్యమంత్రి, ఆయన కుమారుడిపై కేసులు పెట్టా లన్నారు. ప్రతి నెల ఇంత కలెక్షన్ రావాలని ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ షరతు పెట్టడం వల్లే వాహన దారులపై ఇబ్బడి, ముబ్బడిగా ఛలాన్లు బాదుతున్నారని వీహెచ్ ఆరోపించారు. అంబర్‌పేటలో ఒక షాప్ ముందు వాహనాన్ని పార్కింగ్ చేశారని అతనికి 3వేల రూపాయల ఛలాన విధించారని వీహెచ్ తెలిపారు. ఒక్క రాజ్యసభ స్థానం కోసం బీజేపీ ఈడీని వాడు కుంటుందని విమర్శించారు.

షష్ట్యబ్దిపూర్తికి సీఎం బాబును ఆహ్వానించిన శిద్ధా



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఒంగోలు లో ఈ నెల 11వే తారీఖున జరిగే తన షష్ట్యబ్ధిపూర్తి మహోత్సవానికి హాజరుకావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర పర్యావరణ, అడవులు, శాస్త్ర మరియు సాంకే తిక శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు, శిద్ధా సుధీర్ దంపతులు శుక్రవారం ఆహ్వానించారు.

జడ్పీ పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు

ప్రత్తిపాటి పుల్లారావు ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి

చిలకలూరిపేట, సూర్య ప్రధాన ప్రతినిధి : యడ్లపాడు మండలం లింగారావుపాలెం గ్రామంలో డిజిటల్ క్లాస్‌రూంలను ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రతిపాటి పుల్లారావు ప్రారంభించారు. గ్రామంలోని జడ్పీ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 3 డిజిటల్ క్లాస్‌రూంలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం హాజర య్యారు. తరగతుల ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు కరణం బలరాం, రామకృష్ణ, జడ్పీ ఛైర్మన్ జానీమూన్, పంచాయితీ రాజ్ కమీషనర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే ఉన్నత స్థానాల్లో ఉన్నారని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. డిజిటల్ తరగతులు ద్వారా విద్యాభ్యాసం సులభతరమవు తుందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నారని, ఈ అవకాశాలను సద్విని యోగం చేసుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు నిచ్చారు.



ప్రజా పంపిణీ వ్యవస్థలో నగదు రహిత లావాదేవీల అమలులో

ఏపికి ప్రపంచ సమ్మిట్ అవార్డు

- **రాష్ట్ర ప్రభుత్వం తరపున అవార్డు అందుకున్న రియల్ టైమ్ గవర్నెన్స్ సి.ఈ.వో బాబు ఎ.**
- **ఎపిలో అమలు చేస్తున్న రియల్‌టైమ్ గవర్నెన్స్ భేష్... డబ్ల్యూ.ఎస్.ఎ. బృంద సభ్యులు**

విజయవాడ, సూర్యప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరవున డబ్ల్యూ.ఎస్.ఎ సమిట్ అవార్డును రియల్ టైమ్ గవర్నెస్ (ఆర్.టి.జి) సి.ఈ.వో బాబు ఎ., శుక్రవారం న్యూఢిల్లీలో అందుకోవడం జరిగింది. దేశంలోనే ప్రధ మంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో నగదు రహిత లావాదేవిలను విజయ వంతం గా అమలు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ సమ్మిట్ అవార్డు లభిం చింది. దేశంలో డి.మోనిటైజేషన్ అమలు చేసిన సందర్భంలో నగదు రహిత విధానం లో ఆధార్ అనుసంధాన ప్రక్రియను సమర్ధవంతంగా ప్రజలల్లోకి తీసుకు వెళ్లడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలి చింది. డబ్ల్యూ.ఎస్.ఎ (వరల్డ్ సమిట్ అవార్డు) అవార్డును అత్యవసర పరిశీలన మరియు పరిశోధన తరువాత, సుమారు 178 దేశాల నుండి వచ్చిన 400 ప్రతిపాదనలలో ప్రముఖమైన 40 ప్రాజెక్టులలో నగదులేని ఎ.ఈ.పి.డి.యస్ పొందిన వాటిని పరిశీలించారు.

ఆర్.టి.జి ఆలోచన అమలు భేష్.. సమ్మిట్‌లో సభ్యుల ప్రశంస

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలే ముందు నినాదంతో 1100 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా క్రొత్త కార్యక్రమానికి దేశంలోనే ప్రప్రధమంగా అమలు చేసే విధి విధానా లను సమ్మిట్‌కు హాజరైన పలువురు ప్రతినిధులు అభినందనలు తెలిపారని బాబు ఎ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వినూత్నమైన విధానంలో వాస్తవికత విధానంలో సమస్య పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం అభినందనీ యమని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల నుండి స్పందనకు వేదికగా ఆర్.టి.జి నిలుస్తుందని బాబు ఎ వివరించారు. ప్రభుత్వం సి.యం డ్యాష్ బోర్డు ద్వారా ఎప్పటికపడు రాష్ట్రంలో జరిగే అన్ని శాఖ ల పనితీరుకు స్టార్ రేటింగ్ ఇవ్వడం ద్వారా ప్రోత్సాహన్ని అందిస్తోందని ఆయన తెలిపారు. ఇన్మర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అందరికి అందుబాటుల్లోకి రావడానికి ఇన్మర్మేషన్ సోసైటీ జెనీవాలో యునైటెడ్ నేషన్స్ వరల్డ్ సమీట్2003 లో వరల్డ్ సమీట్ అవార్డులను ప్రారంభించింది. విజేతలను రెండు ప్రజాస్వామ్య రౌండ్‌లలో అంతర్జాతీయ నిపుణుల జ్యూరి అవార్డును ఎంపిక చేసింది. పేదరికం యొక్క ప్రపంచ అభివృద్ధి సవాళ్లను అధిగమించడంలో సహాయపడే వినూత్న డిజిటల్ ప్రాజెక్టులను అవార్డు గుర్తిస్తుంది. అహారం మరియు పౌషకభద్రత, సమానత్వం, ప్రజాసాధికారిత, సామర్థ్యం, స్థిరమైన అభివృద్ధికి మార్గం సుగుమం వంటి వివిధ వర్గాల క్రింద అవార్డులు ఇవ్వబడ తాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా లక్షలాది మందికి నగదు రహిత లావాదేవిల ద్వారా నిత్యవసర సరుకులను సరఫరా చేసి ప్రజలకు ఆసాధారణ సౌలభ్యం మరియు సంతృప్తి లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో దాదావు



70 శాతం పైగా లబ్దిదారులు తమ నెలసరి నిత్యవసర సరుకులను నగదు రహిత విధానం ద్వారా పొందుతున్నారు. ఈ విధానం దేశంలోని వివిధ రాష్ట్రాలు ఒక నమూనాగా తీసుకుని అమలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తు న్నారు. మనదేశం నుండి జాతీయ నిపుణులచే వరల్డ్ సమీట్ అవార్డుకు ఈ పథకాన్ని ప్రతిపాదించడం జరిగింది. నిపుణుల జ్యూరి మరియు డబ్ల్యూ.ఎస్.ఎ డైరెక్టర్ల బోర్డు అమోదంతో ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లాకు సమిట్ అవార్డును ప్రకటించడం జరిగింది.

అటవీ ఉత్పత్తులకు ప్రోత్సాహం

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆనంద్‌బాబు



అమరావతి, సూర్యప్రత్యేక ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల ఆటవీ ఉత్పత్తులకు వ్యవ సాయ పంటలకు తగిన ప్రోత్సాహాన్ని అందించ డంలో ఆగ్రగ్రామిగా నిలుస్తోంది. క్రొత్త ఉత్పత్తులను మార్కెట్‌లో ప్రవేశపెట్టడం ద్వారా గిరిజనులకు ఆర్థికంగా చేయూతను అందించేందుకు గిరిజన సహకార సంస్థ క్రొత్తగా రెండు ఉత్పత్తులను "గిరి జన్ బ్రాండ్‌తో" మార్కెట్‌ల్లోకి నాణ్యమైన, సహజ మైన ఉత్పత్తులను తీసుకురావడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 5న శనివారం విజయవాడలోని మురళీ ఫార్చున్ టెల్‌లో 'నన్నారి షర్బత్ టెట్రాఫ్యాక్', 'త్రిఫలా షర్బత్"లను రాష్ట్ర గిరి జన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు చేతుల మీదుగా మార్కెట్‌ల్లోకి విడుదల చేయడం జరుగు తోంది. తొలి దశలోనే ఈ ఉత్పత్తులకు విశేషమైన మార్కెటింగ్ ఆర్డర్లు రావడం జరుగుతున్నట్లు జి.సి.సి ఆధికారులు తెలియ జేస్తున్నారు. నాణ్యతా ప్రమాణా లకు జి.సి.సి ఆధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సహజమైన ప్రకృతి ఒడిలో పెరిగే ఉత్పత్తులకు దేశ విదేశాలలో మంచి డిమాండ్ ఉంటోంది. ఇప్పటికే ఆర కు కాఫీ తనదైన ముద్రను వేయడం గమనార్హం.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ విమర్శలు



మంత్రి కె.ఎస్ జవహర్

అనంతపురం, సూర్య ప్రధాన ప్రతి నిధి : అనంతపురం జిల్లా గోరంట్ల లో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్. జవహర్ పాల్గొ న్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆర్థిక లోటులో ఉన్నప్పటికి చంద్రబాబు అనేక సంక్షేమ పథ కాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి జగన్మోహనరెడ్డి ఓర్వలేక పోతున్నారని పేర్కొన్నారు. తండ్రిని అడ్డం పెట్టుకుని దోచుకున్నది చాలకే పాదయాత్రకు సిద్ధమవుతున్నారని జవహర్ విమర్శించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేశారు. దీనిలో భాగంగానే చిత్రావతి నదిపై కాజ్వే నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దేవినేని ఉమామహేశ్వర రావు, పరిటాల సునీత, ఎంపీ కృష్ణప్ప, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

సీఎంను జగన్ విమర్శించడమా?

ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ

అమరావతి, సూర్యప్రత్యేక ప్రతినిధి : దేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తి , సినీయర్ రాజకీయ వేత్త అని, అలాంటి వ్యక్తిపై ప్రతిపక్ష నేత జగన్ నడిరోడ్డుపై చంపాలని మాట్లాడటం ఆయన ఫ్యాక్షన్ రాజకీయాలకు అద్దం పడుతుందని ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ ఛైర్మన్ కారెం శివాజీ చెప్పారు. శుక్రవారం స్ధానిక స్టేట్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని, మానవత్వాన్ని మంటగలిపే విధంగా వై.సి.పి నేత జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై మాట్లాడటం హేయమైన చర్యగా వర్ణించారు. నంద్యాల ఉప ఎన్నికలలో మీ పార్టీకి ఓట్లు వేయకుంటే ప్రజలందరిని కూడా అలాగే కాల్చి చంపుతారా అని ప్రశ్నించారు. తండ్రి శవాన్ని ప్రక్కన పెట్టుకుని ముఖ్యమంత్రి పీఠం కోసం ఎమ్మెల్యేలతో సంతకాలు పెట్టించుకున్న దౌర్భాగ్యుడు జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. తండ్రి సంపాదించిన ఆస్తికోసం చెల్లెలను, బావ అనిల్‌ను ఇబ్బందులకు గురి చేసిన వ్యక్తి జగన్ అని ఎద్దేవా చేశారు. నంద్యాల నియోజకవర్గంలో 50 ఎక రాల భూమిని ఆడ్డగోలుగా అమ్మేస్తే సి.బి.ఐ జగన్‌మోహన్‌రెడ్డిపై 2012 లో కేసు పెట్టలేదా అని ప్రశ్నిస్తున్నానన్నారు. ఇలాంటి దుర్మార్గాలు చేస్తున్నాడని వై.యస్ రాజశేఖరరెడ్డి జగన్‌ను బెంగుళూరు పంపించడం నిజం కాదా అని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును ఇలాంటి ఆరాచక శక్తుల చేతుల్లో పెడితే మా పిల్లల భవిష్యత్తు సంగతి ఏంటని తెలిపారు. రక్త చరిత్ర కలిగిన వ్యక్తికి రాష్ట్రాన్ని అప్పజెప్పితే భవిష్యత్తు ఏమవుతుందో అందరూ ఆలోచించాలని తెలిపారు. రాజధాని నిర్మాణాన్ని అడ్డుకోవాలని పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులను పూర్తి కానివ్వకుండా రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. అధికారం కోసం ఆహర్నిశలు రగిలిపోతున్న జగన్‌మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలే మంచి సమాధానం చెబుతారన్నారు. రాజ్యాంగ పదవులలో ఉన్న మాలాంటి వ్యక్తులు ప్రజాస్వామ్య వ్యవస్థను నీరుగార్చేలాగా మాట్లాడు తుంటే సమా ధానం చెప్పాల్సిన అవసరం ఉంద˘న్నారు. రాష్ట్ర ఆధినేత ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడ్ని చెప్పుతో కొట్టాలి, కాల్చి చంపాలి అనే మాటలు మాట్లాడటం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్రపతి అభ్యర్థిగా కోవింద్ రాష్ట్రానికి వచ్చినపడు ఆయన కాళ్లమీద పడి కేసులు మాఫీకి ప్రయ త్నిస్తారన్నారు. ఒక చేతితో బైబిల్ పట్టుకుని, మరో చేతితో యజ్ఞాలు, యాగాలు చేయడం నీకే చెల్లిందన్నారు.



నీవు మనిషివేనా, నీకు జ్ఞానం ఉందా, మనస్సు ఉందా అని ప్రశ్నించారు. రాజ్యాంగ పదవులలో ఉన్న వ్యక్తులపై బాధ్యతా రాహిత్యంగా మాట్లాడటంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడిన మాటలను ఖండిస్తున్నా మన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మాల మహానాడు, ఎం.ఆర్. పి.యస్, ఎరుకుల, దళిత, గిరిజన ప్రజాసంఘాల ఐక్య వేదిక, స్టెడ్‌వా, ముస్లిం ఐక్య పోరాట సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ఏపీ భవన్ నూతన
రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ ప్రకాష్



న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ భవన్ నూతన్ రెసిడెంట్ కమిషన్‌గా ప్రవీ ణ్ ప్రకాష్ గతంలో కేంద్ర పట్టణా భివృద్ధి శాఖ స్వచ్ఛ భారత్ మిషన్ అధికారిగా ప్రవీణ్ ప్రకాష్ పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్ళాల్సిన కీలక బాధ్యత తనపై ఉందని, కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన నిధులు పెండింగ్ అం శాల సాధనకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. గడిచిన మూడు నెలల్లో ప్రత్యేకంగా ఏడుగురు లైజన్ అధికారులను నియమించి ఒక్కో అధికారికి 10 విభాగాలు అప్పగించి పెండింగ్ అంశాలను పరిశీలిస్తున్నామని, గత ఏడాది కేంద్రం నుండి 3వేల కోట్లు వచ్చాయని, ఈ సంవత్సరం 5 వేల కోట్ల నిధులు కేంద్రం నుండి వచ్చాయన్నారు. ఢిల్లీలో ఉంటున్న నాలుగ్ల్లక్షల కుటుంబాలకు జన్మభూమి, మా ఊరు పథకాలను చేరువ చేసేందుకు ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు. ఢిల్లీకి వచ్చే తెలుగు వారికి ఎటువంటి సమస్య ఉన్నా ఆంధ్రా భవన్ అధికారులు సిద్దంగా ఉంటారని ప్రవీణ్ ప్రకాష్ చెప్పారు.

నోరు అదుపులో పెట్టుకో

- **స్థాయికి మించి మాట్లాడితే ఊరుకోం**
- **చంద్రబాబును విమర్శించే స్థాయి నీకు లేదు**
- **బాధ్యతగా మాట్లాడు.. లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారు**
- **నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం మాదే**
- **నీ ప్రవర్తనను ప్రజలు అసహ్యించుకుంటున్నారు**
- **రాష్ట్ర అభివృద్ధికి అవరోధంగా ప్రతిపక్ష నేత జగన్**
- **మీడియాతో మంత్రి శిద్దా రాఘవరావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నంద్యాల బహిరంగ సభలో వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడుపై చేసిన విమర్శలను మంత్రి శిద్దా రాఘవరావు తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విమర్శించే స్ధాయి నీకు లేదని మంత్రి శిద్దా హితవు పలికారు. శుక్రవారం నగరంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ప్రతిపక్ష నేత జగన్ తీరుపై ధ్వజమెత్తారు. ఇలాంటి వ్యక్తి ప్రతిపక్ష నాయుడుగా ఉండటం దురదృష్టకరమన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కల్గిన 9 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా, 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును దూషించిన జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించచారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడి సృష్టించి దాని ద్వారా లబ్ధి పొందాలని జగన్ ప్రయత్నిస్తున్నాడన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రినే కాల్చేయలన్న జగన్ రేపు నంద్యాల ప్రజలే ప్రశాంతంగా3 ఉండనిస్తాడా అని అనుమానం వ్యక్తం చేశారు. చెన్నారెడ్డికి ముఖ్యమంత్రి పదవి నుంచి దించడానికి హైదరాబాదులో మతకల్లోలాలు సృష్టించి వందలాది మంది ప్రాణాలు తీసినర చరిత్ర ఎవరిదో ప్రజలకు తెలుసన్నారు. తాత, తండ్రి దగ్గర నుంచి పుణికి పుచ్చుకున్న ఫ్యాక్షన్ రాజకీయాలకు జగన్ వారసుడు అని పేర్కొన్నారు. పులివెందల మార్క్ ఫ్యాక్షన్



రాజకీయాలకు సమాధి కంటే రోజు అతి దగ్గరలోనే ఉందని మంత్రి హెచ్చరిం చారు. గత మూడేళ్ళలో కర్నూల్, నంద్యాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్, కాంగ్రెస్ హాయంలో జరగలేదన్నారు. నంద్యాలల్లో జరుగుతున్న ఎన్నిక లు అభివృద్ధికి, అడుగడునా రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకంటున్న జగన్మోహన్ రెడ్డికి మద్యే అన్నారు.

ఎన్ని ప్రలోబాలకు గురి చేసినా ఆర్య వైశ్యులంతా తెలుగు దేశంతోనే ఉంటా రని స్పష్టం చేశారు. జగన్ చెప్పేవి నవ రత్నాలు కాదు నకిలీ రాళ్లు అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న జగన్ చర్యలను ప్రజలు ఒక కంట కంటున్నాడని అవి పగటి కలలుగానే మిగిలపోతాయని అన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి మారుపేరైనా తెలుగు దేశానికి నంద్యాల ప్రజలు పట్టం కడతారని, ఫ్యాక్ష నిజానికి కాదని మంత్రి శిద్ధా రాఘవరావు స్పష్ట చేశారు.

క్యాష్‌లెస్ లావాదేవీలపై అవగాహన కలిగిఉండాలి



రీజనల్ బ్యాంక్ డైరక్టర్

నరసాపురం,మేజర్‌న్యూస్ః నేటి యువత క్యాష్ లెస్ ట్రాన్స్‌క్షన్స్‌పై అవగాహన కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఏపి తెలంగాణా) రీజనల్ డైరక్టర్ డా॥ సుబ్బయ్య అన్నారు. శుక్ర వారం స్థానిక వైయన్ కళాశాల లోని హెఆర్‌డి సెంటర్ ఆధ్వర్యం లో 'ఆర్థిక అక్షరాస్యత' అనే అంశంపై విధ్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని మాట్లాడారు. విధ్యార్థులు ఆర్థికంగా ఏ విధంగా ప్రణాళిక రూపోందించుకోవాలి , భవిష్యత్ అవసరాలకు ఎలా పొదుపు చేసుకోవాలి అనే విషయాలపై చక్కటి అవగాహన కల్పించారు. మరో ముఖ్య అతిధి రిజర్బ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ (ఎఫ్‌డిఐ) డా॥సుబ్బయ్య మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ప్రవేశ పెట్టిన నూతన పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని, క్రిడెట్ కార్డు, డెబిట్ కార్డు,, ఆన్‌లైన్‌లో జరిపే లావాదేవిలపై విధ్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని, ఆ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దే శం ఇదేనన్నారు. క్యాష్‌లెస్ లావాదేవిలు, డిజటల్ పేమెంట్సు తదితర విష యాలపై విధ్యార్థులకు పలు విషయాలు తెలియజేసారు.వారి అనుమా నాలు, సందేహాలు నివృత్తి చేసారు. రిజర్వ్ బ్యాంక్ ప్రవేశ పెట్టిన నూతన విధానాలు పల్లె ప్రాంతాల ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వై.యన్ కళాశాల సెక్రటరీ అండ్ కర స్పాండెంట్ డా॥చినిమిల్లి సత్యనారాయణ ఈ అవగాహన సదస్సుకు అధ్యక్షత వహించగా బిఇడి కరస్పాండెంట్ పోలిశెట్టి రఘురామ్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా॥ కె. వెంకటేశ్వర్లు, హెఆర్‌డి డైరక్టర్ డా॥చినిమిల్లి శ్రీనువాసు, డా॥ దిరిశాల వెంకటేశ్వరావు, డా॥ రంగినీడి పార్ధసారధి తదితరులు పాల్గోన్ని విధ్యార్థులనుద్ధేశించి మాట్లాడారు. డా॥మల్లేశ్వరావు, డా॥ రామకృష్ణ తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే టిడిపి ప్రభుత్వం అజెండా

నిడదవోలు ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు



ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ :: పేద మరియు మధ్యతరగతి ప్రజల సంక్షేమాభివృద్ధే ధ్యేయం గా టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందని నిడదవో లు నియోజకవర్గ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషా రావు అన్నారు. శుక్రవారం ఉదయం నిడద వోలు పురపాలక సంఘ కార్యాలయం వద్ద సుమారు 156 మంది లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. అలాగే సమిశ్ర గూడెం ఎండిఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 256 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ రాష్ట్ర విడిపోయిన తరువాత లోటు బడ్జెట్‌లో ఉన్నా చంద్రబాబు అహర్నిశలు కృషిచేస్తూ రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తున్నారన్నారు. ఇన్ని రకా లుగా రాష్ట్రాభివృద్ధి కొరకు చంద్రబాబు పాటుపడుతున్న ప్రతిపక్షనేత వైయస్ జగన్ ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని తన నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని అతని మాటలలో అతనిలోఉన్న ఫ్యాక్షనిస్ట్ బయటపడుతున్నాడని అటువంటి నాయ కులకు ఓట్లువేసి గెలిపిస్తే రాష్ట్రాన్ని ప్యాక్షనిస్టులే పరిపాలిస్తారని అన్నారు. అటువంటి వారికి ఓట్లువేయవద్దని ఆయన కోరారు. ఈ ఘనతంతా మన సీఎం చంద్రబాబుకే దక్కుతుందని శేషారావు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లో మొదటి ప్రాధాన్యతగా రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి కల్పన, వీధిదీపాలు, మరు గుదొడ్లకు ప్రాధాన్యత నిస్తున్నా మని శేషారావు అన్నారు. ఈ కార్యక్రమంలో పెనన్లు లబ్ధిదారులతోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, వార్డు కౌన్సిలర్లు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


డాక్టర్లు ఎల్లప్పుడు వైద్యసేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్

ఏలూరు, బ్యూరో మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండి మరింత సమర్ధవంగా వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టరు డా॥ కాటంనేని భాస్కర్ అన్నారు. స్థానిక జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టరు డా॥ భాస్కర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో కొంత మంది డాక్టర్లు బయోమెట్రిక్ హాజరువేసి వెళ్ళిపోతూ రోగులకు అందుబాటులో ఉండటంలేదని తనకు సమాచారం అందుతోందని డాక్టర్లు చిత్తశుద్ధితో రోగు లకు వైద్యసేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టరు కోరారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 40 సిసి కెమెరాలు ఉన్నాయని వాటికి తోడు ఆసుపత్రి ఆవరణలోనూ గేటు దగ్గర కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేయ వలసిందిగా కలెక్టరు ఆదేశించారు. దానివలన డాక్టర్లు ఏఏ సమయాలలో వచ్చి వెళుతున్నదీ ఆసుపత్రికి విధులకు వచ్చి వెళుతున్నదీ ఆసుపత్రి ఆవరణలోకి ఏఏ వాహనాలు వస్తున్నదీ తెలుసుకోవడానికి వీలవుతుందన్నారు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఏర్పాటుచేసిన వాహనాల షెడ్డులు సరిపోకపోవడం వలన మరికొన్ని ఏర్పాటుచేసి అంబులెన్స్‌లు కూడా ఆసుపత్రిలోనే అందుబాటులో ఉండే విధం గా ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఖాళీ ఉన్న వైద్య ఉద్యోగా లలో పిహెచ్‌సిలో పనిచేసే డాక్టర్లు ఎవరైనా పనిచేయడానికి ఉత్సాహం చూపితే వారి సేవలు ఉపయోగించేకోవాలని ఇంకా అవసరమైన వైద్య సిబ్బందిని కాం ట్రాక్టు పద్ధతిలో తీసుకునేలా చర్యలు చేపట్టాని కలెక్టరు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికమిటీ ఛైర్మన్ రాము సూర్యారావు మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధి లో భాగంగా సుమారు 50 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. 50 వేల రూపాయలతో 5 హాట్‌వాటర్ గ్రీజం లను ఏర్పాటుచేస్తున్నామని అలాగే సుమారు 425000 రూపాయలతో ఐసియు రైయిలింగ్ కోట్స్ చర్యలు తీసుకుంటున్నామని రాము సూర్యారావు తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో చదువుకునే 50 మంది విద్యార్థులకు ఆర్‌యస్‌ఆర్ పౌండేషన్ తరపున ఉచితంగ అందించిన వస్త్రాలను కలెక్టరు డా॥ కాటంనేని భాస్కర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సమావేశంలో డియంహెచ్‌ఓ డా॥ కోటేశ్వరి, డిసిహెచ్‌యస్ డా॥ శంకరరావు పాల్గొన్నారు.



సిఎస్‌ఆర్ ఫండ్స్ నుండి నిధులు మంజురు చేయాలి



నరసాపురం, మేజర్‌న్యూస్ : నరసాపురం ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ఇటీవల జరిపిన న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా హడ్కో ఛైర్మన్ , మేనేజింగ్ డైరక్టర్ ఎం. రవికాంత్‌ను కలిసారు. ఈ సందర్భముగా ఆయన సిఎస్‌ఆర్ పండ్స్ నుండి నియోజకవర్గా భివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పలు అభివృద్ధి ప్రతిపాధనలు అందజేసారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ హడ్కో మేనేజింగ్ డైరక్టర్ పుట్టిపెరిగిన నియోజకవర్గం లోని మల్లవరం లంక గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే రూ. 68.80 లక్షలు మంజూరు చేసారన్నారు. నిధులు మంజూరుపై కృతజ్ఞతలు తెలియజేయడంతోపాటు నూతన ప్రతిపాధనలు అందజేసామని ఎమ్మెల్యే బండారు తెలిపారు. అందజేసిన ప్రతిపాధనలకు ఛైర్మన్ రవికాంత్ సానుకూ లంగా స్పందిచారని తెలిపారు. ఆయనతోపాటు పశ్చిమ గోదావరి డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్ పి. రామరాజు ఉన్నారు.



అమృత వాక్కులు

- భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పారమార్థికులు కాలేరు. అందులో చెప్పబడిన ధర్మాలు ఆచరిస్తే సార్థకత.
- భగవత్సాక్షాత్కారానికి మనస్సును పూర్తిగా స్వాధీన పరచుకోవాలి. యోగి మనస్సుకు లొంగకుండా, మనస్సునే ఎల్లప్పుడూ తన స్వాధీనంలో ఉంచుకోవాలి.

సప్తశృంగీదేవి అర్ధ శక్తిపీఠం

మహారాష్ట్రలో నెలకొన్న మూడు సుప్రసిద్ధ శక్తిపీఠాలలో అర్థపీఠమైన సప్తశృంగి దేవీ పీఠం ఒకటి. ఇది నాసిక్‌కు 65 కిలోమీటర్ల దూరంలో నెలకొని ఉంది. ఈ పీఠం సహ్యాద్రి పర్వత శ్రేణికి చెందిన ఒక కొండపై ఉంది. ఇది సముద్ర మట్టానికి 4,800 అడుగుల ఎత్తున ఉంది. దీనికి ఒకవైపున లోతైన లోయ ఉండగా మరోవైపున చుట్టూ పచ్చగా ఉండే ఎత్తన పర్వతాలు ఉంటున్నాయి. ఇక్కడ నిలబడి చూస్తే దేవీ మాత మిమ్మలను అందమైన ప్రకృతి ఒడిలోకి ఆహ్వానిస్తున్నట్లుగా ఉంటుంది.


పురాణ గాధ...

ఈ శక్తిపీఠం వెనుక పురాణ గాధ ఉంది. మహిషాసురుడి ఆగడాలనుంచి విముక్తి పొందడానికి సకలదేవతలూ దేవీమాతను ప్రార్థించారట. అప్పుడు దేవీ మాత సప్తశృంగిదేవి రూపంలో ప్రత్యక్షమైంది. ప్రాచీన కావ్యాలు పేర్కొన్నదాన్ని బట్టి ప్రపంచం మొత్తంలో 108 శక్తిపీఠాలు ఉండగా వాటిలో మూడున్నర శాతం పీఠాలు ఒక్క మహారాష్ట్రలోనే ఉన్నాయట. సప్తశృంగి పీఠాన్ని అర్థ శక్తిపీఠంగా భావిస్తున్నారు. ఇక్కడ తప్ప ప్రాచీన హిందూ తాళపత్రాల్లో ఏ ఇతర ప్రాంతంలోనూ అర్థ శక్తిపీఠం ఉన్నట్లు పేర్కొన్న దాఖలాలు లేవు. ఈ పీఠంలోని దేవిని బ్రహ్మస్వరూపిణిగా



కూడా పిలుస్తుంటారు. బ్రహ్మదేవుడి కమండలంనుంచి ఆవిర్భవించిన గిరిజామహానంది దేవి ఈ సప్తశృంగి రూపంలో ఉంటోందని జనం నానుడి. సప్తశృంగి దేవిని మహాకాలుడు, మహాలక్ష్మి, మహాసరస్వతిల సంయుక్త రూపిణిగా భావించి జనం పూజిస్తుంటారు. నాసిక్ లోని తపోవనానికి సీతారామలక్ష్మణులు విచ్చేసినప్పుడు ఈ పీఠాన్ని సందర్శించారని చెబుతుంటారు.

ఇక్కడి చాటువుల చెప్పే దాన్ని బట్టి, ఒకానొకప్పుడు తేనె గూడును ఛేదించాలని ప్రయత్నించిన ఓ వ్యక్తి ఈ విగ్రహాన్ని మొట్టమొదటగా చూశాడట. సప్తశృంగి దేవీ పీఠం 8 అడుగులు ఎత్తు ఉంటుంది. మహిషాసురుడి మర్దనకోసం వివిధ దేవతలు ఇచ్చిన ఆయుధాలు ఇక్కడి దేవికి ఉన్న 18 హస్తాలలో అలలారుతుంటాయి. శివుడి త్రిశూలం, విష్ణు చక్రాయుధం, వరుణుడి శంఖువు, అగ్ని జ్వాలాయుధం, వాయువు విల్లుబాణాలు, ఇంద్రుడి వజ్రాయుధం, యమదండం, దక్షప్రజాపతి స్పటిక మల్ల, బ్రహ్మ కమండలం, సూర్య కిరణాలు, కళాస్వరూపి కత్తి, క్షీరసాగరుడి హారం, కుండలం, కంకణం, విశ్వామిత్రుడి పరశు మరియు ఆయుధం ఇక్కడి దేవి చేతుల్లో అలలారుతుంటాయి. ఇక ఆలయానికి వెళ్లే దారిలో 472 మెట్లు ఉంటాయి. చైత్ర, అశ్విని నవరాత్రులలో ఇక్కడ ఉత్సవం జరుగుతుంటుంది. చైత్రమాసంలో దేవి దరహాస వదనంతో ఉండగా, నవరాత్రులలో రుదద్రూపంలో ఉంటుందని చెబుతుంటారు. పర్వతంలో 108 చిన్న మడుగులు ఉంటున్నాయి. ఇవి ఈప్రాంత సౌందర్యాన్ని ఇనుమడింప జేస్తుంటాయి.




ఎలా చేరుకోవాలి?

ఇక్కడికి సమీపంలో ముంబై లేదా పూణే విమానాశ్రయాలు ఉన్నాయి. ఇక్కడినుంచి నాసిక్ పట్టణానికి బస్సు లేదా ప్రయివేట్ వాహనంలో వెళ్లవచ్చు. అన్ని ముఖ్య నగరాలతో నాసిక్‌కు రైలు మార్గం ఉంది. కాబట్టి ఇక్కడికి రైలుప్రయాణం చాలా సులువైన మార్గం. నాసిక్‌కు 65 కిలోమీటర్ల దూరంలో సప్తశృంగి పర్వత శ్రేణి ఉంది. ఇక్కడికి చేరుకోవడానికి మహారాష్ట్ర రోడ్డు రవాణా బస్సును లేదా ప్రయివేటు వాహనాన్ని ఉపయోగించవచ్చు.

అందరివాడు హంపీ విరూపాక్షుడు






విరూపాక్ష అనగా శివుని రూపం. చారిత్రక నేపథ్యమే కాదు పూరాణ ప్రాశస్త్యం ఉన్న విరూపాక్ష దేవాలయం హంపిలో ఉంది. ఈ ఆలయం హంపిలో జరిగిన నిర్మాణ సమూహాలలో ఒక భాగం. ఇది ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు పొందింది. ఇక్కడి విరూపాక్షుని దర్శనం సర్వపాప హరణం అని భక్తుల ప్రగాఢవిశ్వాసం.

ఆలయ చరిత్ర..

హంపి వీధికి పశ్చిమ దిక్కున చివర విరూపాక్ష దేవాలయం ఉంది. 50 మీటర్ల ఎత్తు ఉన్న తూర్పు గాలి గోపురం విరూపాక్ష దేవాలయం లోనికి స్వాగతం పలుకుతుంది. దేవాలయంలో ప్రధాన దైవం విరూపాక్షుడు (శివుడు). ప్రధాన దైవానికి అనుసంధానంగా పంపాదేవి, భువనేశ్వరీ దేవి గుడులున్నాయి. ఈ దేవాలయానికి 7వ శతాబ్దం నుండి నిర్విఘ్నమైన చరిత్ర ఉంది. విరూపాక్ష-పంపా ఆలయం విజయనగర సామ్రాజ్యం కంటే ముందు నుండి ఉన్నదని శిలాశాసనాలు చెబుతున్నాయి. 10-12 శతాబ్దానికి చెందినవి అయి ఉండవచ్చని చరిత్రకారుల అంచనా. చరిత్ర ఆధారాల ప్రకారం ప్రధాన దేవాలయానికి చాళుక్యుల, హోయసళ పరిపాలనలో మార్పులు చేర్పులు జరిగాయని, అయితే ప్రధాన ఆలయం మాత్రం విజయనగ రాజు లే నిర్మించారని చరిత్ర కారులు అభిప్రాయం. విజయనగర రాజులు పతనమయ్యాక, దండయాత్రల వల్ల 16 వ శతాబ్దానికి హంపి నగరంలోని అత్యద్భుత శిల్ప సౌందర్యం నాశమైపోయింది.

విరూపాక్ష-పంపా ప్రాకారం మాత్రం 1565 దండయాత్రల బారిన పడలేదు. విరూపాక్ష దేవాలయంలో దేవునికి ధూప, దీప నైవేద్యాలు నిర్విఘ్నంగా కొనసాగాయి. 19వ శతాబ్దం మొదలులో ఈ ఆలయం పైకప్పు పై చిత్రాలకు, తూర్పు, ఉత్తర గోపురాలకు జీర్ణోద్ధరణ జరిగింది. ఈ దేవాలయానికి 3 ప్రాకారాలు ఉన్నాయి. 9 ఖానాలు కల్గి, 50 మీటర్ల ఎత్తు ఉన్న తూర్పు గోపురము లోని రెండు ఖానాలు రాతితో నిర్మించబడ్డాయి. మిగతా 7 ఖానాలు ఇటుకలతో నిర్మించబడ్డాయి. ఈ తూర్పు గోపురం నుండి లోపలికి ప్రవేశిస్తే బయటి నుండి ఆలయంలోకి వెళ్ళే మొదటి ప్రాకారం స్తంభాలు లేకుండా ఆకాశమంత ఎత్తులో దర్శనమిస్తుంది. ఈ ప్రాకారాన్ని దాటి లోపలికి వెళ్తే స్తంభాలతో కూడి, కప్పబడిన వసారా ఉంటుంది. స్తంభాలతో కూడి ఉన్న వసారాలో చిన్న చిన్న దేవాలయాలు ఉన్నాయి. దీనిని కూడా దాటి లోపలి ప్రాకారంలోకి వెళ్ళితే గర్భ గుడి ఉంటుంది,. ఇందులోనే విరూపాక్షుడు భక్తులు పూజలు అందుకుంటున్నాడు.



తుంగభద్రా నది నుండి ఒక చిన్న నీటి ప్రవాహం ఆలయంలోకి ప్రవేశించి గుడి వంట గదికి నీరు అందించి బయటి ప్రాకారం ద్వారా బయటకు వెడుతుంది. ఈ ఆలయ అభివృద్ధిలో శ్రీ కృష్ణదేవరాయల పాత్ర ఎంతో ఉదని శిలాశాసనాల ద్వారా తెలుస్తుంది. ఈ లోపలి ప్రాకారంలో ఉన్న స్తంభాల వసారాను, 1510లో కృష్ణదేవరాయలు కట్టించినట్లు కూడా శిలాశాసనాల ద్వారా తెలుస్తుంది. విరూపాక్ష దేవాలయంలోని బయటి ప్రాకారంలో ఏకశిలలో చెక్క బడిన నంది ఒక కిలోమీటరు దూరం వరకు కనిపిస్తుంది.

అలనాటి ఆలయ విశేషాలు ...

ఈ ఆలయం చాల పురాతనమైనందున, దీనిని చాల పవిత్రంగా భావించేవారు. యాత్రికులు ఎక్కువగా వస్తూ ఉండేవారు. ఈ ఆలయ ప్రధాన ద్వారంపైన అందమైన చెట్టు చిత్రం ఉంది. చుట్టూ స్త్రీ, పురుషుల చిత్రాలతో ఉండేది. ఈ ద్వారం పై అతి ఎత్తన గోపురం ఉంది. అందులో మనుషుల ఆడ, మగ చిత్రాలు ఉన్నాయి. ఈ గోపురం క్రింద నుండి పైకి పోను పోను సన్నగా ఉంది. ద్వారం గుండా లోపలికి వెళ్ళగానే, విశాలమైన ఆవరణ ఉంటుంది. అందులో మరొక ప్రవేశ ద్వారం ఉంది. ఇది మొదటి దాని లాగే ఉన్నది కాని చిన్నది. దీని లోపలికి వెళ్ళ గానే మరొక అవరణ ఉంటుంది. అందులో స్థంబాలతో నిర్మించబడిన వరండాలతోని మద్యభాగంలో గర్భ గుడి ఉంది. ఈ గర్భ గుడి ముందు నాలుగు స్తంభాలున్నాయి. అందులో రెండు బంగారు పూత తోను, రెండు రాగి రేకు తాపడంతోను ఉన్నాయి. గుడి చాల పురాతనమైనందున... స్తంభాలపై నున్న బంగారు పూత కొంత వెలిసి పోయి లోపలున్న రాగి రేకు కనిపిస్తున్నది. అంటే ఆ నాలుగు స్తంభాలు రాగివేనన్న మాట. దేవుని కెదురుగా ఉన్న స్తంభాలను ప్రస్తుతం రాజ్య మేలుతున్న రాజు శ్రీకృష్ణ దేవ రాయలు ఇవ్వగా, మిగతావి అతని పూర్వీకులు ఇచ్చారు. ద్వారానికి ముందు పై కప్పు వరకు, రాగితో తాపడం చేయబడి ఉంది. పైకప్పులో పులి లాంటి జంతువుల బొమ్మలు, చిత్రించ బడి ఉన్నాయి. విగ్రహం ముందున్న స్తంభాలలో రంధ్రాలున్నాయి. దీని తర్వాత ఒక చిన్న భూగర్భ గది ఉంది. అందులో ఒక విగ్రహం నిలబడి ఉంది. దీనికన్న ముందు మూడు తలువులున్నాయి. ఇదంతా చీకటిగా ఉంది. ఇక్కడ ఎప్పుడూ దీపం వెలుగుతూనే ఉంటుంది. పూజారి తప్ప వేరెవ్వరిని లోనికి వెళ్లరు. ఈ రెండు ద్వారాల మధ్య రెండు చిన్న విగ్రహాలున్నాయి. ఇందులోని ప్రధాన విగ్రహం ఏ అకారము లేని గుండ్రటి రాయి మాత్రమే. ఈ ఆలయం వెలుపలి భాగమంతా రాగితో తాపడం చేయబడి ఉంది. గుడి వెనక వైపున వరండాకు దగ్గిరగా తెల్లని చలువ రాతి విగ్రహం ఉంది. దానికి ఆరు చేతులు ఉంటాయి. దాని పాదాల క్రింద ఒక బర్రె, ఇంకొక వింత జంతువు ఉన్నాయి. ఈ వింత జంతువు బర్రెను చంపడానికి సహాయం చేస్తున్నట్లుంటుంది. గుడిలో నిత్యం నేతి దీపాలు వెలుగుతుంటాయి. ఈ చుట్టు ప్రక్కల ఇతర చిన్న ఆలయాలున్నాయి. ఇవి కూడా అన్ని ఆలయాల లాగే ఉన్నాయి.

ఈ ఆలయాలలో నిత్యదీపదూప నైవేద్యాది కైంకర్యాలు నిర్విఘంగా సాగడానికి దాతలు ఇచ్చిన చాల భూములు, తోటలు ఉన్నాయి. వాటిలో బ్రాహ్మణులు కూరగాయలు, ఇతర పంటలు పండించు కుంటారు. ప్రత్యేక ఉత్సవాల సందర్భాలలో చక్రాలున్న రథాన్ని గుడి ముందున్న వీధిలో లాగుతారు.

ప్రస్తుత విరూపాక్షాలయం విశేషాలు..

తూర్పు ముఖంగా ఉన్న ఈ విరూపాక్షాలయం ప్రధాన రాజ గోపురం పదకొండంతస్తులు కలిగి చాలా ఎత్తుగా ఉంటుంది. ఈ ఆలయం విజయ నగర నిర్మాణాని కన్న ముందే నిర్మితమైనది. రాజగోపురము పై స్త్రీ పురుషుల, జంతువుల, శిల్పాలు చాలా ఉంటాయి. గోపురం ద్వారం లోపల ఒక ప్రక్క ఒక చిన్న నంది, ఇంకొక ప్రక్క మూడు తలల నంది ఉన్నాయి.



హోమాలు ఎక్కడ చేయాలో తెలుసా?

హోమాలు చేయడం వల్ల ప్రయోజనాలున్నాయని పురాణ గ్రంథాల్లో చెప్పబడింది. ఈ హోమాలు అనేక రకాలున్నాయి. అందులో ఒక్కొక్కదానికి ఒక్కో ప్రత్యేక ఫలితం ఉంటుంది. సాధారణంగా హోమాలను పంట పొలాల్లో నిర్వహించాలి. పూర్వకాలంలో పంట పొల్లాలోనే హోమాలు నిర్వహించేవారు. ముఖ్యంగా చెరకు, అరటి తోటలను పండించే పంట పొలాల్లోనే నిర్వహించాలి. పంట పొలాలను ఆవులతో మేత మేయించాక శుభ్రపరిచి హోమం చేయడం ఆనవాయితీ. అయితే ప్రస్తుతం హోమాలు సైతం హైటెక్ తరహాలో జరుగుతున్నాయి. సిమెంట్ లేదా టైల్స్ నేలల్లో, ఇంటి నిర్మాణం కోసం చేపట్టే ఇసుకపై ఇటుకలను పేర్చి హోమాలు చేస్తున్నారు. ఇలా చేయడం ద్వారా చేసే హోమానికి తగిన ఫలితం లభించదని పురోహితులు చెబుతున్నారు.



ఇంకా చెప్పాలంటే.. ప్రస్తుతం హోమాలు నిర్వహించేందుకు వస్తున్న పండితులు చేతుల్లో సెలఫోన్లతో వస్తున్నారు. హోమం జరుగుతుండగానే సెల్‌ఫోన్ మోగితే మాట్లాడుతూ.. మంత్రాలు జపిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. హోమం చేస్తున్నప్పుడు కొన్ని మంత్ర పదాలను ఉచ్చరించే సమయంలో దృష్టంతా దానిపైనే ఉండాలి. అలా చేసే హోమంపై పూర్తి దృష్టిని సారిస్తేనే ప్రతిఫలం లభిస్తుందని పురోహితులు అంటున్నారు. కానీ ప్రస్తుతం పద్ధతి ప్రకారం హోమాలు నిర్వహించే పండితులు తక్కువేనని చెప్పాలి. కానీ కొన్ని సుప్రసిద్ధ ఆలయాల్లో సంప్రదాయబద్ధంగా హోమాలు నిర్వహించే పండిత కుటుంబాలు నివసిస్తూనే ఉన్నారు. ఈ పురోహితులు ఆహార నియమాలు పాటించడం, వేదాలను పఠించిన వారుగా ఉంటారు. ఎండైనా, వానైనా విధులను సక్రమంగా నిర్వర్తిస్తారు. ఇలాంటి వారు హోమం చేస్తే మంచి ఫలితాలు చేకూరుతాయి.

యజ్ఞాలు ఆరు రకాలు...

ఇక యజ్ఞాల విషయానికి వస్తే ఇవి ఆరు రకాలు. ఒక్కో ఫలితానికి ఒక్కో యజ్ఞం సూచించారు మన పెద్దలు. ఆ ప్రకారం చేస్తేనే ఆశించిన ఫలితం ఉంటుంది. లేదంటే యజ్ఞం చేసిన ఫలితం పొందలేమంటున్నారు పురోహితులు. ఆరింటిలో మొదటిది.. ద్రవ్యయజ్ఞం.... ద్రవ్యాన్ని న్యాయంగా, ధర్మంగా ఆర్జించాలి. ఆర్జించిన ధనం ధర్మకార్యాలకు వెచ్చించాలి. రెండోది... తాపయజ్ఞం....జ్ఞానాగ్నితో ఆత్మను తపింపచేసి, పునీతం, తేజోవంతం చేయడమే పవిత్రమైన తాపయజ్ఞం. ఇక మూడోది స్వాధ్యాయయజ్ఞం ... ఏ విద్యనైనా సరే, కేవలం అధ్యయనం చేయటమే కాకుండా, అర్థం చేసుకుని లోక కల్యాణానికి వినియోగించడమే స్వాధ్యాయయజ్ఞం. నాలుగో యజ్ఞం విషయానికి వస్తే... యోగయజ్ఞం.... యమ, నియమాదులతో మనస్సుపై పట్టు సాధించి, మానసిక శక్తి సంపాదించటమే యోగయజ్ఞం. ఐదోది జ్ఞానయజ్ఞం... మనిషి తానెవరు? ఎందుకు పుట్టాడు? ఏం చేయాలి? అని ఆలోచించి, తపించి ఆత్మదర్శనానుభవం పొందాలి. అదే జ్ఞానయజ్ఞం. చివరిది ఆరోది సంశితయజ్ఞం...తనలోని కామక్రోధ మద మాత్సర్యాలను జయించి, నియమబద్ధంగా కర్మాచరణ చేయడమే సంశితయజ్ఞం. మనం దేనిని ఆశించి యజ్ఞం చేస్తున్నామో ముందుగా నిర్ణయించుకుని, అర్హులైన పండితుల ద్వారా చయడం ఉత్తమం.



ఆగస్టు 15న పవన్ వస్తున్నాడు

ఈ ఏడాది వేసవి ఆరంభంలో మూడు భారీ తెలుగు సినిమాలు సెట్స్ మీదికి వెళ్లాయి. అందులో ఒకటైన పైసా వసూల్ షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు కూడా సిద్ధమైపోయింది. ఇప్పటికే ఫస్ట్ లుక్.. స్టంపర్ రిలీజయ్యాయి. త్వరలోనే ఆడియో ఆవిష్కరణ కూడా జరగబోతోంది. ఇక రెండో సినిమా జై లవకుశకు సంబంధించి లోగో.. ఫస్ట్ లుక్స్.. ఒక టీజర్ కూడా వచ్చాయి. ఇంకో రెండు టీజర్ల విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. కానీ ఈ సినిమాలతో పాటే సెట్స్ మీదికి వెళ్లిన పవన్ కళ్యాణ్-త్రివిక్రమ్ సినిమాకు సంబంధించి మాత్రం ఇప్పటిదాకా ఏ విశేషం పంచుకోలేదు. దీని టైటిల్ కూడా ఇప్పటిదాకా ప్రకటించలేదు. ఫస్ట్ లుక్ కూడా రాలేదు. దీంతో పవన్ అభిమానులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

ఐతే త్వరలోనే పవర్ స్టార్ ఫ్యాన్స్ ను మురిపించబోతున్నట్లు సమాచారం. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా పవన్-త్రివిక్రమ్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేస్తారట. అప్పుడే టైటిల్ కూడా అనౌన్స్ చేయబోతున్నట్లు సమాచారం. దీనిపై రెండు మూడు రోజుల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ చిత్రానికి ఇంజినీర్ బాబు అని.. గోపాల కృాఎష్ణుడు అని.. పరదేశ ప్రయాణం అని.. ఇలా రకరకాల టైటిళ్లు ప్రచారంలో ఉన్నాయి. ఈ పేర్లతో ఫ్యాన్ మేడ్ పోస్టర్లు కూడా బయటికి వచ్చాయి. మరి వీటిలో ఏదైనా ఒక టైటిల్ ను త్రివిక్రమ్ ఫైనలైజ్ చేస్తాడా.. లేక కొత్త టైటిల్ ఎంచుకుంటాడా అన్నది చూడాలి. ఈ చిత్రంలో పవన్ సరసన కీర్తి సురేష్.. అను ఇమ్మాన్యుయెల్ నటిస్తున్నారు.

జోకులు వేస్తున్న హీరోలు

కొంతమంది హీరోలు తమకు ఎంత బ్యాగ్రౌండ్ ఉన్నా కూడా.. బయట ప్రొడ్యూసర్లతోనే సినిమాలు చేస్తుంటారు. వాళ్లు సొంతంగా చేసుకునేవి చాలా తక్కువ. అదే ప్రొడక్షన్ రంగంలో కాకలు తిరిగిన అల్లు ఫ్యామిలీ.. దగ్గుబాటి ఫ్యామిలీ అయితే మాత్రం.. వారికివారే ఎన్నో సినిమాలు తీసుకోగలరు. ఈ మధ్య కాలంలో గీతా ఆర్ట్స్ అల్లు అర్జున్ తో సరైనోడు సినిమాను తీస్తే.. సురేష్ బాబు కొడుకు రానాతో నేనే రాజు నేనే మంత్రి సినిమాను తీశారు. ఈ రెండు సినిమాల గురించి ఒక పాయింట్ చెప్పుకోవాలి.

అప్పట్లో ఒక కార్యక్రమంలో బన్నీ మాట్లాడుతూ.. సరైనోడు సినిమాతో చాలా లాభాలు వచ్చాయి.. కాని మా నాన్నగారు నాకు ఇంకా ఏమీ ఇవ్వలేదు. ఏదన్నా ఇస్తే బాగుంటుంది అంటూ జోక్ వేశాడు. దానికి అల్లు అరవింద్ కూడా నవ్వేశారు. ఆ తరువాత నిన్న నేనే రాజు నేనే మంత్రి సినిమా ఆడియో ఫంక్షన్లో మీ నాన్నగారు నీకు ఎంత రెమ్యూనరేషన్ ఇచ్చారు అని రానాను అడిగితే.. ఏమీ ఇవ్వలేదని చెప్పాడు రానా. మరి అడగకపోయావా అంటే.. నేను ఆయన ఇంట్లోనే ఉంటున్నా.. తిండీ తిప్పలు పెట్టడం మానేస్తారు.. ఎందుకొచ్చిందిలే అంటూ జోకేశాడు. అందుకు సురేష్ బాబు కూడా నవ్వేశారు. మొత్తానికి కొడుకులు ఎంతపెద్ద స్టార్లు అయిపోతున్నా కూడా తండ్రులు మాత్రం ఇలా వారిని బ్యాలెన్స్ చేయడం పెద్ద ఆర్టే. చాలామంది ఇది నేర్చుకోవాల్సిందే.

ఇకపోతే కొంతమంది కొడుకులు అయితే తండ్రులకు సంబంధం లేకుండా తండ్రులతో సినిమాలు తీస్తున్నారు. అదిగో మొన్ననే రామ్ చరణ్ అసలు రూపాయి కూడా ఇవ్వకుండా చిరంజీవిని హీరోగా పెట్టి ఖైదీ నెం 150 సినిమాను తీశాడు. తరువాత ధనుష్ కూడా మామయ్య రజనీకాంత్ తో కాలా సినిమాను తీస్తున్నాడు. ఈ సినిమాలకు మన జూనియర్లు ఆ సీనియర్లకు పైసా కూడా ఇవ్వట్లేదట. అది సంగతి.





నా రియల్ లైఫ్‌లో అలా ఉండను - మేఘన ఆకాష్

హీరో నితిన్ చాలా గ్యాప్ తీసుకున్న తరువాత 14 రీల్స్ పథకం పై హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'లై'. ఈ చిత్రం లో నితిన్ కు గా మలయాళీ భామ మేఘా ఆకాష్ ను తొలిసారిగా తెలుగువారికి పరిచయం చేస్తున్నారు దర్శక నిర్మాతలు. ఈ నెల 11న లై విడుదల కారణంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం...

ప్ర: తమిళంలో ఏయే సినిమాలు చేస్తున్నారు ?

స : తమిళంలో రెండు సినిమాలు చేస్తున్నాను. వాటిలో గౌతమ్ మీనన్, ధనుష్ ల సినిమా ఎన్నై నోకి పాయుమ్ తోట ఒకటి. అలాగే బాలాజీ డైరెక్షన్లో ఓరు పక్క కత్తి కూడా చేస్తున్నాను. అవి రెండు చివరి దశ పనుల్లో ఉన్నాయి.

ప్ర: వాటి కంటే లై ముందుగా విడుదల అవ్వనుందా ?

స : అవును. లై నా ఫస్ట్ రిలీజవుతుంది. ఒక తెలుగు సినిమా నా మొదటి సినిమా కావడం చాలా సంతోషంగా ఉంది.

ప్ర: కథలో మీ పాత్రకు ప్రాముఖ్యత ఉంటుందా ?

స : నా క్యారెక్టర్ కేవలం పాటలు కోసం మాత్రమేకాదు నాకు కూడా కథలో ఇంపార్టెన్స్ ఉంటుంది. అంతేగాక ఆసక్తికరంగా కూడా ఉంటుంది.

ప్ర: నితిన్ తో వర్క్ ఎలా ఉంది ?

స : నితిన్ తో వర్క్ చాలా బాగుంది. అర్థం కాని విషయాల్ని ఓపిగ్గా వివరించేవాడు. ఇలా చేస్తే బాగుంటుంది అని సజషన్స్ కూడా ఇస్తుంటాడు.

ప్ర: నితిన్ సెట్స్ లో ఎలా ఉంటాడు ?

స : చాలా బాగుంటారు. డౌన్ టు ఎర్త్. కష్టపడి పనిచేస్తాడు. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతుంటారు .

ప్ర: హను రాఘవపూడి డైరెక్షన్ ఎలా అనిపించింది ?

స : హను రాఘవపూడిగారు మంచి డైరెక్టర్. ఆయన వర్క్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. ఆయనే నాకు చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చేవారు.

ప్ర: రామ్ సినిమాని ఎందుకు వదులుకున్నారు ?

స : గౌతమ్ మీనన్ సినిమాతో బిజీగా ఉండటం వలన డేట్స్ క్లాష్ వచ్చి ఆ సినిమాని వదులుకోవాల్సి వచ్చింది.

ప్ర:'లై' సినిమా అవకాశం మీకెలా వచ్చింది ?

స : గౌతమ్ మీనన్ గారితో చేస్తున్న సినిమా షూటింగ్ జరుగుతుండగా ఈ స్క్రిప్ట్ నా దగ్గరకు వచ్చింది. వినగానే నచ్చి ఒప్పుకున్నాను.

ప్ర: ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది ?

స : ఇందులో నా క్యారెక్టర్ పేరు చైత్ర. చాలా ఎనర్జిటిక్ గా ఉంటుంది. ఎప్పుడూ హుషారుగా, మాట్లాడుతూ ఉంటుంది. నిజానికి రియల్ లైఫ్ లో నేనలా ఉండను. చాలా కామ్ గా ఉంటాను.

ప్ర: మీ ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్ ఏంటి ?

స : మా నాన్న ఆకాష్ రాజా తెలుగువారు, అమ్మ బిందు రాజా మలయాళీ. చెన్నైలో పెరిగాను. అక్కడే విజువల్ కమ్యూనికేషన్స్ లో డిగ్రీ చేశాను.

ప్ర: పవన్ కళ్యాణ్ గారితో సినిమా చేయనున్నారా?

స : అవును. ఆ స్క్రిప్ట్ నాకు బాగా నచ్చింది. అందుకే చేస్తున్నా...

ప్ర: లై చిత్రం ఎక్కువ శాతం అమెరికాలో జరిగింది ఎలా అనిపించింది షెడ్యూల్ ?

స : 75 రోజుల పాటు యూఎస్ లోని లాస్ వేగాస్, శాన్ ఫ్రాన్సిస్కో, చికాగో వంటి చోట్ల షూట్ చేశాం. కష్టమైన షెడ్యూల్. అయినా మంచి టీమ్ అవడం వలన చాలా బాగా జరిగింది.

ప్ర: మీ ఫేవరెట్ హీరో హీరోయిన్లు ఎవరు ?

స : నాకు త్రిష అంటే చాలా ఇష్టం. బాలీవుడ్ లో అలియా భట్ నచ్చుతుంది. ఎందుకంటే చిన్న వయసులోనే ఎన్నో విభిన్నమైన పాత్రలు చేస్తోంది కాబట్టి. ఇక హీరోల విషయానికొస్తే తెలుగులో పవన్ కళ్యాణ్, హిందీ లో షారుఖ్ ఇష్టం అంటూ ముగించింది మేఘన ఆకాష్..



ఆగస్ట్ 7న ఏంజెల్ ట్రైలర్

శ్రీ సరస్వతి ఫిల్మ్స్ బ్యానర్ పై నాగాఅన్వేష్, హెబ్బాపటేల్ జంటగా నటించిన చిత్రం 'ఏంజెల్'. సోషియోఫాంటసీ స్టోరీతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు రాజమౌళి శిష్యుడు, నూతన దర్శకుడు బాహుబలి పళని. దాదావు 40 నిమషాలకి పైగా గ్రాఫిక్స్ హంగులతో రెడీ అవుతున్న ఈ సినిమాని తెలుగుతో పాటు తమిళ, హిందీ భాషల్లోకి విడుదల చేస్తున్నట్లుగా చిత్ర బృాఎందం ఇది వరకే ప్రకటిచింది. ఈ నేపథ్యంలో ఆగస్ట్ 7న ఏంజెల్ థియేట్రికల్ ట్రైలర్ ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా నిర్మాత భువన్ సాగర్ తెలిపారు. ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకుంటాయని, తెలుగుతో పాటు తమిళంలో కూడా ఈ సినిమా విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం ఉందని దర్శకుడు పళని తెలిపారు. ప్రస్తుతం విజువల్ ఎఫెక్ట్స్ వర్క్స్ లో బిజీగా ఉన్న ఈ సినిమాను అతి త్వరలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా దర్శకనిర్మాతలు ప్రకటించారు.

బ్యానర్ శ్రీ సరస్వతి ఫిల్మ్స్ హీరో- నాగ అన్వేష్ హీరోయిన్- హెబా పటేల్ సుమన్, సప్తగిరి, కబీర్ ఖాన్, ప్రదీప్ రావత్, షియాజీ షిండే, ప్రియదర్శి, ప్రభాస్ శ్రీను, సన ప్రొడ్యూసర్- భువన్ సాగర్ డైరెక్టర్- 'బాహుబలి' పళని సంగీత దర్శకుడు- భీమ్స్ సెసిరోలియో సినిమాటోగ్రఫీ - గుణ

సెన్సార్ పూర్తిచేసుకున్న
నేను కిడ్నాప్ అయ్యాను



మధురం మూవీ క్రియేషన్స్ పతాకంపై, 'కిడ్నాప్ డ్రామా నేపథ్యంలో' దగ్గుబాటి వరుణ్ సమ ర్పణలో మాధవి అద్దంకి నిర్మిస్తున్న చిత్రం 'నేను కిడ్నాప్ అయ్యాను'. ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుంది. సెన్సార్ సభ్యులు ఈ చిత్రాన్ని బాగా ఎంజాయ్ చేస్తూ చూసారు. బ్రహ్మానందం, పోసాని కృష్ణ మురళి మరియు తాగుబోతు రమేష్ హాస్య సన్నివేశాలకి బాగా నవ్వి దర్శకుడు శ్రీకర్ బాబుని మరియు నిర్మాత మాధవి అదంకి మంచి సినిమా చూపించారు అని మెచ్చుకున్నారు. ఇలాంటి మంచి హాస్యచిత్రాలు కుటుంబసభ్యులు అందరు చూడాలి అని మా ఈ 'నేను కిడ్నప్ అయ్యాను' చిత్రానికి క్లీన్ 'యూ' సర్టిఫికెట్ ఇచ్చారు. ఆగష్టు రెండో వారం లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత మాధవి అద్దంకి గారు మాట్లాడుతూ మా చిత్రం ఫస్ట్ కాపీ రెడీ అయ్యింది. సెన్సార్ బోర్డు మెంబర్స్ సినిమా చూసి బాగా ఎంజాయ్ చేసారు. మా టీం అందరిని బాగా మెచ్చుకున్నారు. క్లీన్ యూ సర్టిఫికెట్ ఇచ్చారు. డైరెక్టర్ శ్రీకర్ బాబు సినిమాని చాల బాగా చిత్రీకరించారు. బ్రహ్మానందం, పోసాని కృాఎష్ణ మురళి, తాగుబోతు రమేష్ లా కామెడీ తోపాటు రఘు బాబు , కృాఎష్ణ భగవాన్ మరియు పృాఎథ్వి లా హాస్యం చాల బాగుంది నటించిన సీన్లు చాల బాగా వచ్చాయి. ఆగష్టు రెండో వారం లో విడుదలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము .

దర్శకుడు శ్రీకర్ బాబు మాట్లాడుతూ అవుట్ పుట్ చాలా బాగా వచ్చింది. సెన్సార్ సభ్యుల మాటలు నాకు చాల సంతోషాన్ని కలిగించాయి . క్లీన్ యూ సర్టిఫికెట్ రావటం చాల సంతోషం గాఉంది. నిర్మాత కంప్రమైస్ కాకుండా సినిమా కి ఎంత కావాలో ఎంత ఖర్చుపెట్టారు. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్స్ మమ్మల్ని సంప్రదిస్తున్నారు. చిత్రానికి పని చేసిన యూనిట్ సభ్యులందరు చాల బాగా సపోర్ట్ చేశారు.

మాస్ పవర్ చిత్ర ప్రారంభోత్సవం

సర్వేశ్వరా మూవీస్ బ్యానర్ పై శివ జొన్నలగడ్డ, హీరో మరియు డైరెక్టర్ గా, గుద్దేటి బసవప్ప మేరు నిర్మాతగా నిర్మిస్తున్న మాస్ పవర్ చిత్రం గురువారం ఫిల్మ్ ఛాంబర్ లో ముహూర్తపు షాట్ ను చిత్రీకరించారు. ఈ ప్రారంభోత్సవానికి అతిథులు సరి పల్లి కొండల రావు క్లాప్ నివ్వగా, తుమ్మల పల్లి రామసత్యనారాయణ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, గౌరవదర్శకత్వం ముత్యాల రామ్ దాస్ వహించారు. అనంతరం ఈ చిత్ర హీరో, దర్శకుడు జొన్నగడ్డల మాట్లాడుతూ ఈ బ్యానర్ లో ఇది నా రెండవ చిత్రం మొదటిది 'పోలీస్ పవర్' ఈ చిత్రం అర్ధ శతదినోత్సవ వేడుక కూడా ఈ రోజే జరువుకోవడం కూడా ఆనందంగా ఉంది.

ఇక మాస్ పవర్ నూతన చిత్ర కథ విషయానికి వస్తే ఒక కాలనీ ను పొలిటికల్ లీడర్ అండ చూసుకొని హోమ్ మినిస్టర్ కబ్జా చేస్తే ఒక సాధారణ వ్యక్తి అటు పోలీసు , ఇటు పొలిటికల్ పవర్ ను ఎదురించి ఆ కాలనీ వాసులకు ఎలా న్యాయం చేసి వారికి అందించాడనేదే ముఖ్య కతాంశం. ఈ చిత్రం కంటిన్యూ షెడ్యూల్ ఈ నెల 10 వ తారీఖు నుండి ప్రారంభిస్తు న్నాము, ఈచిత్రం ఐదు పాటలు, ఐదు ఫైట్లు ఉన్నాయి, ఒక్కో పాటకు ఒక్కో ఫైట్ కు వేరే వేరే మాస్టర్లు కంపోస్ చేయడం జరిగింది. అతి పెద్ద రైన్ ఫైట్ చిత్రీకరణ ఈ చిత్రం లో హైలెట్ గా నిలవనుంది అని తెలిపారు. 'మాస్ పవర్ చిత్ర నిర్మాత గుద్దేటి బసవప్ప మేరు మాట్లాడుతూ మా బ్యానర్ లో వచ్చిన పోలీసు పవర్ ను విజయవంతం చేశారు ఇప్పుడు మాస్ పవర్ రానుంది దీన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను అన్నారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన సాగర్, ప్రసన్న, వెంకటేశ్వర్ రావు లు పోలీసు పవర్ చిత్ర అర్ధ శతదినోత్సవ మెమెంటోలను ఈ చిత్ర యూనిట్ కు అందచేసి అభినందనలను తెలియచేసారు.



మలయాళ హీరో దిలీప్ ఎపిసోడ్‌లో కొత్త కోణం
దిలీప్‌కు మూడు పెళ్లిళ్లు

తిరువనంతపురం : హీరోయిన్ భావన రేప్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న స్టార్ హీరో దిలీప్‌పై దర్యాప్తు చేస్తున్న పోలీసులు మలయాళ సినీ పరిశ్రమ షాకయ్యే విషయాన్ని వెల్లడించారు. దిలీప్ మొదటి భార్య మంజు వారియర్ అని, రెండో భార్యగా కావ్య నాయర్‌ను వివాహం చేసుకున్నాడని ఇంత కాలం మాలీవుడ్ భావిస్తూ వస్తోంది. అయితే, దిలీప్‌కు మూడు వివాహాలు అయ్యాయని పోలీసులు తెలిపారు. మంజు వారియర్ దిలీప్ రెండో భార్య అని, కావ్య నాయర్ దిలీప్ మూడో భార్య అని వారు తేల్చి చెప్పారు. దిలీప్ మొదటి భార్య దుబాయిలో ఉంటోందని, ఆమెకు విడాకులు ఇవ్వకుండానే దిలీప్ మంజు వారియర్‌ను వివాహం చేసుకున్నాడని వారు తెలిపారు.



భారత్ యుద్ధానికి సన్నాహాలు చేస్తోంది: చైనా ఆరోపణ

బీజింగ్ : గత నెలన్నర రోజులుగా భారత్, చైనా మధ్య వివాదాస్పదంగా మారిన డోక్లాం సరిహద్దు ప్రాంతంలో రోడ్ల బాగు చేయడం, బలగాలను మోహరించడం వంటి పనులు చేపడుతూ భారత్ యుద్ధ సన్నాహాలు చేస్తోందని చైనా విదేశాంగ శాఖ ఆరోపించింది. 'చైనా భూభాగంలో భారత్ సైన్యం అక్రమంగా ప్రవేశించడమే కాకుండా తమ వైపు భాగంలో బలగాలను మోహరిస్తోంది. ఇది నిజంగా శాంతి కోసం మాత్రం కాదు' అని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. చైనా ఆరోపణలను విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ ఖండించారు. దీనిపై ఆమె పార్లమెంట్‌కు లిఖితపూర్వక సమాధానం అందజేశారు. 'భారత్ ఎప్పుడూ ఇరు దేశాల మధ్య శాంతి సమన్వయాన్నే కోరుకుంటుంది. మన మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సజావుగా సాగాలంటే అలాగే ఉండాలి. అందుకు భారత్ కట్టుబడి ఉంది. ఈ డోక్లాం సమస్యకు ఇరు దేశాల ప్రతినిధులు చర్చించడం ద్వారానే సమాధానాన్ని వెతికే ఆలోచనలో భారత్ ఉంది' అని సుష్మా తన సమాధానంలో తెలియజేశారు.

ఉగ్రవాదులను భారీగా పంపే కుట్ర

న్యూఢిల్లీ : జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదులను దొంగ దారిలో పంపించేందుకు పాకిస్తాన్ పలు మార్లు ప్రయత్నించిందని రక్షణ శాఖ మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. సరిహద్దు గుండా దేశంలోకి చొరబడేందుకు ఉగ్రవాదులు పలు మార్లు ప్రయత్నించారని, వారికి పాకిస్తాన్ పెద్ద మొత్తంలో సహాయపడిందని, అయినా ఆ దేశానికి భారీ నష్టం జరిగిందని తెలిపారు. పలు దాడులను దేశ సైన్యం సమర్థంగా తిప్పికొట్టిందని చెప్పారు. సరిహద్దులో చొరబాట్లు, జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాద సంఘటనలు, భద్రతకు తీసుకుంటున్న చర్యలపై శుక్రవారం ఆయన లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు. 'భారతదేశంలోకి చొరబాట్లను పెంచేందుకు పాక్ ప్రయత్నించింది. అయితే, అవతలి వైపే ఎక్కువగా నష్టం చోటు చేసుకుంది. ఇది గతంతో పోలిస్తే రికార్డు స్థాయి. ఈ ఒక్క ఏడాదిలోనే కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ 285 సార్లు అతిక్రమించింది. ఇది 2016లో 228గా ఉంది. ఈ ఏడాది పాక్ జరిపిన కాల్పుల్లో సరిహద్దు వెంబడి ఉన్న గ్రామల్లో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) గస్తీ కాస్తున్న అంతర్జాతీయ సరిహద్దు వెంబడి 221 సార్లు పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. అయితే, వీటిని మన బలగాలు తిప్పికొట్టాయి. అంతే కాకుండా ఇలాంటి వాటిని ఎదుర్కొనేందుకు యాంటీ ఇన్‌ఫిల్‌ట్రేషన్ అబ్‌స్టాకిల్ సిస్టంను ప్రారంభించాం' అని జైట్లీ తెలిపారు.

చైనా సహాయంతో పీఓకేలో ఆరు డ్యామ్‌లు నిర్మిస్తున్న పాక్: భారత విదేశాంగ శాఖ: పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో సింధు నదిపై పాకిస్తాన్ ఆరు డ్యామ్‌లు నిర్మిస్తోందని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇందుకు పాకిస్తాన్‌కు చైనా సహకరిస్తున్నదని పార్లమెంట్‌కు ప్రభుత్వం తెలియజేసింది. ఈ డ్యామ్‌లు నిర్మించడంలో పాకిస్తాన్‌కు సహాయం చేస్తానని చైనా గతంలో ప్రకటించిన సంగతిని విదేశాంగ శాఖ సహాయ మంత్రి వీకే సింగ్ పార్లమెంట్‌కు గుర్తు చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పాకిస్తాన్ చేపడుతున్న ప్రాజెక్టులు భారత సార్వభౌమత్వానికి, సమగ్రతకు భంగం కలిస్తాయని ఆయన పేర్కొన్నారు. అందుకు సంబంధించి భారత మిలిటరీ ద్వారా చైనా, పాకిస్తాన్ లకు తెలియజేసేలా విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటోందని ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో పాకిస్తాన్ డ్యామ్‌లు నిర్మించడం వల్ల భారతదేశానికి భద్రత పరమైన సమస్యలు రానున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. **ప్రభుత్వాన్ని నమ్మకుండా చైనా మాటలను విశ్వసిస్తారా?** కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ చైనా రాయబారి లువో ఝావోహుల్‌ను



కలవడంపై విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. డోక్లాంలో పరిస్థితిపై ప్రభుత్వం వివరించినప్పటికీ రాహుల్ గాంధీ చైనా రాయబారిని కలవడం చాలా దురదృష్టకరమని ఆమె అన్నారు. అతిపెద్ద ప్రతిపక్షానికి నేత అయి ఉండీ ప్రభుత్వం చెప్పిన దానిని విశ్వసించకుండా చైనా వైపు నుంచి నిజాలు తెలుసుకోవాలని ఎలా భావిస్తారని సుష్మా నిలదీశారు. 1962లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు బీజేపీ సీనియర్ నేత ఏబీ వాజ్‌పేయి లేఖ రాస్తూ, ఇండియా, చైనా మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై పార్లమెంటులో ప్రత్యేక చర్చ నిర్వహించాలని కోరారని కాంగ్రెస్ నేత ఆనంద్ శర్మ గుర్తు చేశారు. ఆయన వ్యాఖ్యలపై స్పందించిన సుష్మా అప్పటిలా ఇప్పుడు ఎలా కుదురుతుందని ప్రశ్నించారు. అలాగే శ్రీలంకలోని హంబన్‌తోట, కొలంబో, పాకిస్తాన్‌లోని గ్వాదర్ పోర్టుల్లో చైనా పాగా వేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటోందన్న కాంగ్రెస్ వ్యాఖ్యలను కూడా సుష్మా తిప్పి కొట్టారు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే చైనా ఈ పోర్టుల నిర్మాణం ప్రారంభించిందని ఆరోపించారు. హంబన్‌తోట పోర్టు 2008–11లో పూర్తి కాగా కొలంబో పోర్టు 2011–14 మధ్య పూర్తి అయిందని, గ్వాదర్ కాంట్రాక్ట్‌ను 2013లో కుదుర్చుకుందని వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను తప్పు పట్టవద్దని కాంగ్రెస్‌కు సుష్మా స్వరాజ్ హితవు పలికారు.

చైనా వివాదం నేపథ్యంలో నావికా దళాన్ని శక్తిమంతం చేస్తున్న భారత్

న్యూఢిల్లీ : చర్చలకు ఒప్పుకోకుండా రోజుకో విధంగా హెచ్చరికలు చేస్తున్న చైనా ఆగడాలను దృష్టిలో ఉంచుకుని నావికా దళాన్ని బలపరిచే పనిలో భారత్ నిమగ్నమైంది. ఇందులో భాగంగా శత్రువులకు దొరకకుండా భీకర దాడి చేయగల ఐఎన్ఎస్ కల్వరి సబ్‌మెరైన్‌ను రంగంలోకి దించారు. 2005లో చేసుకున్న 3.7 బిలియన్ డాలర్ల ఒప్పందంలో భాగంగా మజ్‌గాంవ్ డాక్‌తో కలసి ఫ్రెంచ్ నేవీ సంస్థ నిర్మిస్తున్న ఆరు సబ్‌మెరైన్‌లలో ఐఎన్ఎస్ కల్వరి మొదటిది. భారతదేశ రక్షణలో భాగంగా హిందూ మహాసముద్రంలో భారత సబ్‌మెరైన్‌ల సంఖ్యను పెంచాల్సి ఉంది. ప్రస్తుతం భారత్ దగ్గర కేవలం 15 సబ్‌మెరైన్‌లు ఉన్నాయి. అదే చైనా నావికా దళంలో దాదాపు 60 సబ్‌మెరైన్‌లు ఉన్నట్లు అమెరికా రక్షణ సంస్థ పెంటగాన్ రిపోర్ట్‌లో



తేలింది. అంతే కాకుండా చైనా కూడా హిందూ మహాసముద్రంలో తమ సబ్‌మెరైన్‌లను దింపిందని, అవి రాడార్‌కు కూడా చిక్కడం లేదని సమాచారం. అలాగే పాకిస్తాన్ కూడా ఈమధ్య న్యూక్లియర్ సబ్‌మెరైన్‌ల కొనుగోలుపై దృష్టి సారించిన నేపథ్యంలో జలాంతర మార్గాల్లో భారత్‌కు యుద్ధ ప్రమాదాలు అధికంగా ఉండే అవకాశం ఉంది. దీర్ఘకాలిక ప్రణాళిక లేకపోవడం, యుద్ధం గురించిన నిర్లక్ష్యాల కారణంగా నావికా దళాన్ని శక్తిమంతం చేసుకోవడంలో భారత్ విఫలమైందని రక్షణ పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా వీలైనంత త్వరగా భారత నావికా దళాన్ని బలపరిచే ప్రయత్నాలు చేయాలని వారు సూచిస్తున్నారు.

మోడీ లేఖకు ప్రణబ్ కుమార్తె స్పందన



న్యూఢిల్లీ : మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తనకు తండ్రి వంటివారని, ఇన్నాళ్ల ప్రయాణంలో ఆయన నుంచి చాలా నేర్చుకున్నానని ప్రధాని నరేంద్ర మోడీ ఒక బహిరంగ లేఖలో రాశారు. ఆ లేఖను ట్విట్టర్ ద్వారా ప్రణబ్ ముఖర్జీ పంచుకున్నారు. మోడీ లేఖ తన మనసును హత్తుకుందని ఆయన తెలిపారు. అనంతరం ఈ లేఖపై ప్రణబ్ ముఖర్జీ కుమార్తె శర్మిష్ఠ ముఖర్జీ స్పందిస్తూ, 'థ్యాంక్యూ మోడీ సర్. కానీ ఒక ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్సీ) కార్యకర్తగా మీ ప్రభుత్వం తీసుకునే విధానాలు ప్రజలకు వ్యతిరేకంగా ఉంటే మాత్రం విమర్శిస్తాను. ఈ విధానమే ప్రజాస్వామ్యానికి అందం' అని ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు నవ్వుతున్న ఎమోజీలను కూడా ఆమె జత చేశారు.

మేమూ ప్రతీకారానికి దిగుతాం
అమెరికాకు రష్యా వార్నింగ్



మాస్కో : అమెరికాకు రష్యా తీవ్ర హెచ్చరికలు చేసింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకున్నదన్న ఆరోపణలతో పాటు ఉక్రెయిన్‌లోని క్రిమియా ద్వీపకల్పాన్ని ఆక్రమించిందని పేర్కొంటూ రష్యాపై అమెరికా కఠినమైన ఆంక్షలు విధిస్తూ బిల్లును ఆమోదించింది. ఈ బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం సంతకం చేశారు. ఈ నేపథ్యంలో రష్యా తీవ్రంగా స్పందించింది. అమెరికా ఒంటెత్తు పోకడలకు పోతోందని రష్యా మండిపడింది. ఇలా ఆంక్షలు విధించడం సరి కాదని సూచించింది. ఇది చాలా ప్రమాదకరమైన విధానమని, రష్యాపై అమెరికా చిన్న చూపును సూచిస్తోందని తెలిపింది. ఇలాంటి ఆంక్షల వల్ల ప్రపంచ సుస్థిరతకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంది. ఉక్రెయిన్ విషయంలో తాము చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడలేదని చెబుతున్నప్పటికీ, అమెరికా పట్టించుకోవడం లేదని అన్నారు. అమెరికా ఇలాగే ప్రవర్తిస్తే, తాము కూడా ప్రతీకార చర్యలకు దిగాల్సి ఉటుందని రష్యా హెచ్చరించింది.

కూతురు కోసం 25 ఎకరాల్లో
వందల కోట్ల వ్యయంతో థీమ్ పార్క్



టెక్సాస్ : పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధ పడుతున్న తన కూతురి కోసం రూ. 320 కోట్లు ఖర్చు పెట్టి ప్రత్యేకంగా థీమ్ పార్క్ నిర్మించాడు ఆమె తండ్రి. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన జోర్డాన్‌కు తన కూతురు మోర్గాన్ అంటే చాలా ఇష్టం. తన అంగవైకల్యం కారణంగా ఇతర పిల్లలు ఎవరూ మోర్గాన్‌తో కలిసేందుకు ఇష్టపడకపోయేవారు. ఇది చూసి జోర్డాన్ కూతురి కోసం ప్రత్యేకంగా 25 ఎకరాల్లో థీమ్ పార్క్ కట్టించాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన జోర్డాన్ తన ఆస్తి మొత్తం కూడబెట్టి ఈ పార్కు కట్టించాడు. ఇప్పుడు ఈ పార్కుకు 65 దేశాల నుంచి పర్యాటకులు వస్తున్నారు. అలాగే మోర్గాన్‌తో పాటు కలిసి ఆడుకోవడానికి చాలా మంది పిల్లలు ఇక్కడికి వస్తుండడం చూసి జోర్డాన్ తెగ మురిసిపోతున్నాడు. అంతే కాదు, ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది కూడా ప్రత్యేక అవసరాలు గల వాళ్లే. ఇలాంటి థీమ్ పార్క్ తమ ప్రాంతంలో కూడా నిర్మించాలని జోర్డాన్‌ను పర్యాటకులు అడిగినవుడు, ఈ పార్కు కేవలం తన కూతురు కోసమే నిర్మించానని, మరో చోట ఇలాంటివి నిర్మించనని జోర్డాన్ సమాధానమిస్తారు.

ఆపవయ్యా... ఇది కోర్టా? టీవీ స్టూడియోనా?
ప్రభుత్వ న్యాయవాదికి చివాట్లు పెట్టిన న్యాయమూర్తి



న్యూఢిల్లీ : కాశ్మీరీ వేర్పాటువాద నేత షబ్బీర్ షాను మరిన్ని రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ప్రభుత్వం తరపు న్యాయవాది వాదిస్తున్న వేళ, ఆయన మాటలు న్యాయమూర్తికి కోపం తెప్పించాయి. షబ్బీర్ షాను ఉద్దేశించి మాట్లాడుతూ, 'నువ్వు నిజంగా దేశ భక్తుడివే అయితే, భారత్ మాతాకీ జై అని గట్టిగా అరువు' అని సవాల్ విసరడంతో, విస్తుపోయిన న్యాయమూర్తి, 'ఏమిటిది? ఇదేమైనా టీవీ స్టూడియోనా? కోర్టు హాలా?' అని చివాట్లు పెట్టారు. సవాళ్లు మానేసి పాయింట్ చెప్పాలని గడ్డి పెట్టారు. కాగా, జూలై 25న పోలీసులు అరెస్ట్ చేసిన షబ్బీర్ షా తమ విచారణ లో సహకరించడం లేదని, అతని నుంచి నిజాలను రాబట్టేందుకు మరిన్ని రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని పోలీసులు పిటిషన్ వేయగా, కేసు విచార ణ సందర్భంగా ఈ ఘటన జరిగింది. తన క్లయింటును నేరం ఒప్పుకోవాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఒత్తిడి చేస్తోందని షా తరపు న్యాయవాది ఆరోపించా రు. వాదనలు విన్న న్యాయస్థానం ఆరు రోజుల కస్టడీకి అనుమతిస్తూ తీర్పు ఇచ్చింది.

మహిళల కోసం 181 నంబర్
ఏ సమస్య అయినా చెప్పుకోవచ్చు



న్యూఢిల్లీ : ఎన్ని చట్టాలు, ఎంత చైతన్యం కలిగించినా సమాజంలో మహిళలు సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. పుట్టిళ్లలో వివక్ష, మెట్టినిళ్లలో వేధింపులు సర్వసాధారణమై పోయాయి. ఈ నేపథ్యంలో మహిళలకు అండగా ఉండేందుకు విమెన్ హెల్ప్ లైన్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అందుబాటులోకి తీసుకురానున్నాయి. ఒకే ఒక్క ఫోన్ కాల్‌తో సమస్యలకు పరిష్కారాలు అందించేందుకు 181 నంబర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ నెల 15 నుంచి ఈ 181 కాల్ సెంటర్ అందుబాటులోకి రానున్నది. పోకిరీలు, అత్తమామలు, బంధువులు, ఇతర నేరస్థుల బారి నుంచి మహిళలను కాపాడేందుకు ఈ హెల్ప్ లైన్ సాయం చేస్తుంది. గతంలో 108ను నిర్వహించిన జీవీకే సంస్థ భాగస్వామ్యంతో దీనిని అందుబాటులోకి తీసుకురానున్నారు. బాధిత మహిళలు ఎదుర్కొనే సమస్య తీవ్రతను బట్టి ప్రభుత్వ శాఖలు, పోలీసులు, న్యాయ శాఖ, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమ శాఖలు జోక్యం చేసుకుని పరిష్కారం చేస్తాయి. దీనిని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ప్రభుత్వం అందుబాటులోకి తేనున్నది. కాగా, ఇప్పటికే బాలల సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా చైల్డ్ లైన్ 1098 హెల్ప్ లైన్‌ను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీని ద్వారా పలువురు బాలలను రక్షించారు. అది విజయవంతం కావడంతో దీనిని అమలులోకి తీసుకురానున్నారు.

ఇంగ్లీష్ పరీక్షలో మార్కులు తక్కువ వచ్చాయని
క్లాస్ రూమ్‌లో బాలికల దుస్తులు విప్పించిన టీచర్



రూర్కీ : ఇంగ్లీష్ పరీక్షలో మార్కులు తక్కువ వచ్చాయన్న కోపంతో తరగతి గదిలోనే ఇద్దరు బాలికల దుస్తులు విప్పించిందో టీచర్. ఉత్తరాఖండ్‌లోని రూర్కీ పట్టణంలోని ఓ ప్రైవేట్ సెకండరీ స్కూల్‌లో జరిగింది ఈ ఘటన. ఆరో తరగతి విద్యార్థులకు పెట్టిన ఇంగ్లీష్ పరీక్షలో ఇద్దరు బాలికలకు తక్కువ మార్కులు వచ్చాయి. దీంతో తొలుత వారిని మందలించిన ఉపాధ్యాయురాలు అనంతరం తరగతిలో తోటి విద్యార్థుల ముందే వారి టాప్స్ విప్పించింది. బాధిత విద్యార్థులు విషయాన్ని వారి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు స్కూలుకు చేరుకుని ఆందోళన చేశారు.

విషయం తెలిసిన పోలీసులు వారికి నచ్చజెప్పి టీచర్‌పై సెక్షన్ 509 కింద కేసు నమోదు చేశారు. దీని ప్రకారం నేరం రుజువైతే టీచర్‌కు ఏడాది జైలు శిక్ష, జరిమానా, లేదంటే రెండూ విధించే అవకాశం ఉంది.

బంగ్లాదేశ్ 'సుల్తాన్ ఆఫ్ సెక్స్' అరెస్ట్
150 మంది మహిళల వీడియోలు స్వాధీనం



ఢాకా : తనను తాను 'సుల్తాన్ ఆఫ్ సెక్స్'గా పేర్కొంటూ, మేల్ ఎస్కార్ట్‌గా ఆన్‌లైన్‌లో యువతులను, మహిళలను ఆకర్షించి వారితో తానున్న వీడియోలను చూపి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న ఫాద్ బిన్ సుల్తాన్‌ను బంగ్లాదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఢాకాలోని ఆయన ఇంటిపై దాడి చేసిన పోలీసులు ఓ ల్యాప్ టాప్, మెటాంఫిటమైన్ టాబ్లెట్లు, అశ్లీల వీడియోలను స్వాధీనం చేసుకున్నారు. ఆన్‌లైన్‌లో తనను కోరుకునేవారిని తన ఇంటికే పిలిపించుకుని, వారితో సన్నిహితంగా గడిపి డబ్బు తీసుకుని, వారికి తెలియకుండా వీడియోలు తీసి, ఆపై బ్లాక్‌మెయిల్ చేసి మరింత డబ్బు గుంజడం ఫాద్ పని. పెళ్లయిన మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ దందా సాగిస్తున్న ఫాద్ వద్ద 150 వరకూ బాధితుల నగ్న వీడియోలు ఉన్నాయని పోలీసు అధికారి ఇష్తీక్ అహ్మద్ వెల్లడించారు.

పగటి పూట రియల్ ఎస్టేట్ ఏజంట్‌గా పని చేసే ఫాద్ సూపర్ హీరో మాస్కులు ధరించి, లైవ్ స్ట్రీమింగ్‌లో వల్గర్ వీడియోలు చూపుతూ మహిళలను ఆకర్షించే వాడని తెలిపారు. లైంగిక సుఖాన్ని అందించడంలో తనకు మించిన వారు లేరని చెప్పుకునే అతను పోలీసు విచారణలో నేరాలన్నీ అంగీకరించాడని అహ్మద్ తెలియజేశారు. మహిళలు స్వీయ అంగీకారంతోనే తన వద్దకు వచ్చేవారని, తన తప్పు లేదని అతను వాదిస్తుండడం గమనార్హం. పోర్నోగ్రఫీ చట్ట వ్యతిరేకమైన బంగ్లాదేశ్‌లో ఫాద్‌పై నేరం నిరూపితమైతే పదేళ్ల వరకూ శిక్ష పడుతుందని పోలీసు వర్గాలు వెల్లడించాయి.

దుబాయిలోని 'టార్చ్ టవర్'లో భారీ అగ్ని ప్రమాదం

దుబాయి : ఆకాశహర్మ్యాలకు నెలవైన దుబాయిలోని ఓ భారీ భవంతిలో అగ్ని ప్రమాదం సంభవించింది. 676 డబుల్ బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్లతో పాటు షాపింగ్ మాల్‌లు, థీమ్ పార్కులకు నెలవైన టార్చ్ టవర్ ప్రపంచంలోనే 32వ ఎత్తయిన భవంతిగా వినుతికెక్కింది. ఈ భవంతిలోని 84వ అంతస్తులో మంటలు చెలరేగాయని సమాచారం. అయితే, వెంటనే అప్రమత్తమైన సిబ్బంది భవనంలోని అందర్నీ ఖాళీ చేయించడంతో ప్రాణ నష్టం సంభవించలేదని తెలుస్తోంది. వేగంగా స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినట్టు సమాచారం.

79 అంతస్తుల భవనం సగానికి పైగా కాలినా ఎవరికీ గాయాలు కాలేదు

దుబాయి : ప్రపంచంలోని అతి పెద్ద భవనాల్లో ఐదోదైన దుబాయిలోని మెరీనా టార్చ్ టవర్‌లో శుక్రవారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. దుబాయిలోని పర్యాటక స్థలాల్లో ఈ భవనం కూడా ఒకటి. ఈ భవనంలో ఎక్కువగా విదేశీయులే నివసిస్తుంటారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే మంటలు వ్యాపించాయి. కొద్ది సేపటికే సగానికి పైగా భవనం మంటల్లో చిక్కుకుంది. అయితే, భవనంలో ఉన్న ఏ ఒక్కరికీ గాయాలు కాలేదని దుబాయి మీడియా వెల్లడించింది. భవనంలోని అందరూ క్షేమంగా బయటపడ్డారని తెలిపింది. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే



రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అయితే, అగ్ని ప్రమాదం ఎలా సంభవించింది? అనే విషయం మాత్రం ఇంకా తెలియరాలేదు. మరో విషయం ఏమిటంటే, 2015లో కూడా ఇదే భవనంలో అగ్ని ప్రమాదం సంభవించడం.

స్వాతంత్ర్య దినోత్సవాన ఏ చీర కట్టుకోమంటారు?

న్యూఢిల్లీ : భారతదేశ 70వ స్వాతంత్ర్య దినోత్సవం నాటకి ఏ చీర కట్టుకోవాలో అర్థం కావడం లేదని, ఈ నాలుగింటిలో ఒకటి ఎంపిక చేసి పెట్టవలసిందని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయంలోని దౌత్యవేత్త మేరీ కే కార్ల్‌సన్ నెటిజన్లను కోరారు. తనకు బాగా నచ్చిన నాలుగు చీరలు కట్టుకుని ఫోటోలు దిగి, ఏది కట్టుకోమంటారో చెప్పమని కోరుతూ ఆమె ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. అంతే కాకుండా ఈ చీరలు



కట్టుకుని తాను నడిచిన వీడియోను కూడా మేరీ ట్వీట్ చేశారు. తాను చీరలు కొనడానికి వెళ్లినప్పుడు కూడా భారతీయ వస్త్రాలు తనకు బాగా నచ్చాయని వాటిని వీడియో తీసి ఆమె ట్విట్టర్‌లో పెట్టారు. ఈ విషయంలో ఆమెకు నెటిజన్లు సహాయం చేయడమే కాకుండా ఇలా భారత సంప్రదాయాన్ని గౌరవిస్తున్నందుకు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.

సర్టిఫికెట్ మాత్రమే ఇవ్వండి సెన్సార్ సంగతి మీకెందుకు?

సెన్సార్ బోర్డుపై ఆమిర్ ఖాన్ ఫైర్



ముంబయి : పహ్లాజ్ నిహలానీ నేతృత్వంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) చుట్టూ వివాదాలు ముసురుకుంటున్నాయి. నిహలానీ వివాదాస్పద నిర్ణయాలతో ఇప్పటికే మండిపడుతున్న బాలీవుడ్ మరోమారు బోర్డుపై తీవ్ర స్థాయిలో విరుకుపడింది. నవాజుద్దీన్ సిద్ధిఖీ నటించిన 'బాబుమోషాయ్ బందూక్‌బాజ్' సినిమాలో సెన్సార్ బోర్డు ఏకంగా 48 కట్‌లు చెప్పడంతో బోర్డు తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఓ చిన్న పట్టణంలో గ్యాంగ్‌స్టర్ చుట్టూ తిరిగే ఈ కథ విషయంలో సీబీఎఫ్‌సీ వ్యవహరించిన తీరును బాలీవుడ్ జీర్ణించుకోలేకపోతోంది. కాగా, బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమిర్ ఖాన్ తాజాగా సెన్సార్ బోర్డుపై దుమ్మెత్తి పోశాడు. 'సీక్రెట్ సూపర్‌స్టార్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఆమిర్ మాట్లాడుతూ, సెన్సార్ బోర్డుపై ఘాటు వ్యాఖ్యలు చేశాడు.

బోర్డు తన పని తాను చేసుకుంటే మంచిదని సూచించాడు. బోర్డు పని సర్టిఫికెట్ ఇవ్వడం మాత్రమేనని, ఆ పని చేసుకుని సెన్సార్ సంగతిని తమకు వదిలేయాలని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించాడు. 'నాకు తెలిసినంత వరకు సెన్సార్ బోర్డు పని సర్టిఫికెట్ ఇవ్వడం వరకే. సెన్సార్ చేయడం కాదు' అని పేర్కొన్నాడు. సినిమాలకు గ్రేడ్ ఇవ్వడమే దాని విధి అని స్పష్టం చేశాడు. శ్యామ్ బెనగల్ ప్రతిపాదనలు ఆ విషయాన్నే చెబుతున్నాయని పేర్కొన్నాడు. త్వరలోనే పరిస్థితులు చక్కబడతాయన్న ఆశాభావాన్ని ఆమిర్ వ్యక్తం చేశాడు.

భారతీయులను హెచ్చరిస్తున్న యూఏఈలోని ఇండియన్ ఎంబసీ




దుబాయి : భారతీయులను యూఏఈలోని భారత రాయబార కార్యాలయం హెచ్చరించింది. విజిటింగ్ వీసాలపై యూఏఈకి రావద్దని సూచిస్తోంది. ప్రతి రోజు వందలాది మంది కార్మికులు ఉపాధి కోసం వస్తున్నారని, ఇలా విజిటింగ్ వీసాలపై వచ్చే భారతీయులు భారీ ఎత్తున మోసపోతున్నారని యూఏఈలోని ఇండియన్ ఎంబసీ చెబుతోంది. చాలా మంది భారతీయులు విజిటింగ్ వీసాతో పని కోసం వస్తూ మోసపోతున్నారని తెలిపింది. తమకు రోజూ వందల కొద్దీ ఫోన్ కాల్స్ వస్తున్నాయని చెప్పింది. విజిటింగ్ వీసాలపై 2016లో యూఏఈకి వచ్చిన 225 మంది భారతీయులతో పాటు 2017లో ఇప్పటి వరకు 186 మందికి టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రభుత్వం వెనక్కి పంపిందని తెలిపింది. భారత్‌లో నకిలీ వీసాలను గుర్తించడం చాల కష్టమని తెలిపింది. దీంతో యూఏఈకి వచ్చే భారతీయులెవరైనా సరే నమ్మకమైన వారి ద్వారా కచ్చితమైన ఉద్యోగ వీసా పత్రంతో పాటు ధ్రువీకరణ పత్రాలను కూడా పొందాలని, లేని పక్షంలో కష్టాలు తప్పవని హెచ్చరించింది.

పట్టువదలని పెళ్లికొడుకు
పెళ్లి కారును స్వయంగా తోసుకుంటూ వెళ్లిన వైనం

లాహోర్ : తన పెళ్లికి వరద నీరు అడ్డం కాదని నిరూపించాడు ఈ పాకిస్తానీ పెళ్లి కొడుకు. పాకిస్తాన్‌లోని పంజాబ్ జిల్లా గుజ్రాన్‌వాలా ప్రాంతంలో వరుసగా వర్షాలు కురవడంతో రోడ్ల మీద మోకాలి లోతు నీరు చేరుకుంది. ఆ నీరు ఈ పెళ్లికొడుక్కు కష్టాలు తెచ్చిపెట్టింది. చక్కగా గులాబీ పూలతో అలంకరించిన కారులో పెళ్లి బట్టల్లో మండపానికి వెళుతున్న పెళ్లి కొడుకుకు ఈ నీరు అడ్డంకిగా మారింది. నీటిలో కారు ఇరుక్కుంది కదా అని పెళ్లికొడుకు అధైర్యపడలేదు. తానే స్వయంగా కారును పెళ్లిమండపం వరకు నెట్టుకుంటూ తీసుకువెళ్లాడు.

కోర్టుకు హాజరైన సల్మాన్ ఖాన్



జోధ్‌పూర్ : అక్రమంగా ఆయుధాలను కలిగి ఉన్నాడన్న కేసులో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ శుక్రవారం జోధ్‌పూర్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టుకు హాజరయ్యాడు. ఈ కేసులో సరైన సాక్ష్యాలు లేవని సల్మాన్‌పై కేసును గత జనవరిలో కొట్టివేసిన సంగతి తెలిసిందే. ఆ తీర్పుపై ప్రాసిక్యూషన్ అపీలుకు వెళ్లగా కేసు శుక్రవారం విచారణకు వచ్చింది. సల్మాన్ కేవలం రూ. 20 వేలు విలువ చేసే బెయిల్ బాండ్‌ను దాఖలు చేసేందుకే కోర్టుకు వచ్చాడని, ఏ విధమైన విచారణా లేదని ఆయన తరఫు న్యాయవాది హస్తిమల్ సారస్వత్ వెల్లడించారు. కాగా, కేసు తదుపరి విచారణను అక్టోబర్ 5కు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. 1998 అక్టోబర్‌లో ఓ చిత్రం షూటింగ్ నిమిత్తం జోధ్‌పూర్ ప్రాంతానికి వెళ్లిన సల్మాన్ లైసెన్స్ లేని పాయింట్ 22 రైఫిల్‌ను, పాయింట్ 32 రివాల్వర్‌లతో సంచరించి కృష్ణజింకలను హతమార్చాడని కేసు నమోదు కాగా, సుదీర్ఘ విచారణ అనంతరం సరైన సాక్ష్యాలు లేవని, కోర్టు అతన్ని నిర్దోషిగా ప్రకటించిన సంగతి విదితమే.

క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ

బెంగళూరు : బెంగళూరు బ్యాట్స్‌మన్ ప్రోలు రవీంద్ర క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డును నెలకొల్పాడు. కర్నాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన మ్యాచ్‌లో జింఖానా తరఫున బరిలోకి దిగిన రవీంద్ర 29 బంతుల్లో శతకం సాధించి సరికొత్త రికార్డు సాధించాడు. రెండు రోజుల క్రితం రాజేశ్వరి నగర్‌లో జైదుర్ క్లబ్‌తో జరిగిన మ్యాచ్‌లో రవీంద్ర ఈ ఘనతను సొంతం చేసుకున్నాడు. తద్వారా వెస్టిండీస్ విధ్వంసకర ఆటగాడు క్రిస్ గేల్ నెలకొల్పిన ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డును రవీంద్ర బ్రేక్ చేశాడు. ట్వంటీ 20 మ్యాచ్‌లో గేల్ 30 బంతుల్లో సెంచరీ చేసిన సంగతి తెలిసిందే. ఓవరాల్‌గా రవీంద్ర 58 బంతుల్లో 13 సిక్సర్లు, 4 ఫోర్లతో 144 పరుగులు నమోదు చేశాడు. దాంతో ఈ 50 ఓవర్ల మ్యాచ్‌లో జింఖానా 403 పరుగులు భారీ స్కోర్ సాధించింది. అనంతరం జైదుర్ క్లబ్ 229 పరుగులకే పరిమితమై భారీ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్ అనంతరం రవీంద్ర మాట్లాడుతూ, తన ఫాస్టెస్ సెంచరీని తన ఆదర్శ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్‌కు అంకితమిస్తున్నట్లు చెప్పాడు.



'అందుకు కారణం కోహ్లి సపోర్ట్'



కొలంబో :(శ్రీలంకతో జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో భారత ఓపెనర్ కెఎల్ రాహుల్ హాఫ్ సెంచరీ సాధించిన సంగతి తెలిసిందే. తొలి టెస్టు మ్యాచ్‌కు తీవ్ర జ్వరం కారణంగా దూరమైన రాహుల్ రెండవ టెస్టులో ఆకట్టుకున్నాడు. భారత్‌కు చక్కటి ఆరంభాన్ని అందించి అర్ధ శతకం సాధించాడు. ఇది రాహుల్‌కు వరుసగా ఆరవ హాఫ్ సెంచరీ కావడం విశేషం. తద్వారా ఈ ఘనత సాధించిన మూడవ భారత ఆటగాడిగా రాహుల్ గుర్తింపు పొందాడు. అయితే, తన ఆట తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న రాహుల్ అందుకు కారణం కెప్టెన్ విరాట్ కోహ్లినే అంటున్నాడు. తనలో ఆత్మవిశ్వాసం పెరిగి రాణించడానికి కోహ్లి ఇచ్చిన సపోర్టే కారణమన్నాడు. 'నేను గాయంతో కొన్ని నెలల పాటు జట్టుకు దూరమైన తరువాత సహచర క్రికెటర్ల నుంచి లభించిన మద్దతు మరువలేనిది. నేను సర్జరీ చేయించుకున్న తరువాత నా పరిస్థితిని తోటి క్రికెటర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండేవారు. ఇక్కడ ప్రధానంగా కోహ్లి నుంచి చక్కటి సహకారం లభించింది. నీ కోసం జట్టు నిరీక్షిస్తుందంటూ మెస్సేజ్‌లతో నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాడు. ఇదే నేను భయం లేకుండా తిరిగి జట్టులో అడుగు పెట్టడానికి కారణమైంది. కోహ్లితో పాటు సహాయక సిబ్బంది కూడా అండగా నిలిచారు. వారు చూపించిన సహకారం నా చిన్న కెరీర్‌లో కచ్చితంగా చాలా పెద్దది. నాకు ప్రతి విషయంలో కోహ్లి అండగా నిలిచాడు' అని రాహుల్ పేర్కొన్నాడు.

సెంచరీకి రహానే భార్య ఫిదా



ముంబయి : టెస్టుల్లో నిలకడలేమి ఆటతో సతమతమైన భారత వైస్ కెప్టెన్ అజింక్యా రహానే ఎట్టకేలకు గాడిన పడ్డాడు. కొలం బో వేదికగా శ్రీలంకతో జరుగు తున్న రెండవ టెస్టు తొలి ఇన్నింగ్స్ లో శతకం బాది తన సత్తా చాటా డు. టెస్టుల్లో 17 ఇన్నింగ్స్‌ల అనంతరం కెరీర్‌లో తొమ్మిదవ సెంచరీ నమోదు చేశాడు. ఈ వైస్ కెప్టెన్సీ అడప దడప అర్ధ శతకాలు సాధించినా సెంచరీ మాత్రం చేయలేదు. ఇక ఈ శతకంతో అతని భార్య రాధిక అనందానికి అవధులు లేవు. సెంచరీ అనంతరం ఆమె కేరింతలు కొడుతూ సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఈ వీడియోను బీసీసీఐ అధికారిక ట్వీటర్‌లో ఇక ఆమె అజింక్యా టెస్టు కెరీర్‌లో అద్భుత సెంచరీ సాధించాడని చెప్పుకుంటోందని క్యాప్షన్‌గా ట్వీట్ చేసింది. రహానే తన చివరి 17 ఇన్నింగ్స్‌లో కేవలం మూడు సార్లు అర్ధ సెంచరీకి పైగా పరుగులు చేసాడు.

ఒత్తిడిలో లంకేయులు

కొలంబో : భారత్‌తో జరిగిన తొలి టెస్టులో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్న శ్రీలంక రెండవ టెస్ట్ మ్యాచ్‌లో సైతం అదే దారిలో పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. కొలంబోలో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో శుక్రవారం రెండవ రోజు ఆట ముగిసే సమయానికి లంకేయులు రెండు వికెట్ల నష్టానికి 50 పరుగులు చేసి కష్టాల్లో పడ్డారు. తొలి ఇన్నింగ్స్‌లో 622/9 వద్ద డిక్లేర్ చేసిన భారత్ ఆపై మొదటి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన లంక ఓపెనర్ల వికెట్లు తీసి ఒత్తిడిలోకి నెట్టింది. ఓపెనర్లు ఉపుల్ తరంగా (0), దిముత్ కరుణరత్నే (25)లను పెవిలియన్‌కు చేర్చి విరాట్ సేన పైచేయి సాధించింది. ఈ రెండు వికెట్లు రవిచంద్రన్ అశ్విన్ ఖాతాలో చేరాయి. కుశాల్ మెండిస్ (16 బ్యాటింగ్), కెప్టెన్ దినేష్ చండిమాల్ (8 బ్యాటింగ్) క్రీజ్‌లో ఉన్నారు. అంతకు ముందు 344/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో శుక్రవారం ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన విరాట్ సేన ఆద్యంతం ఆధిపత్యం చెలాయించింది. శుక్రవారం ఆటలో చటేశ్వర్ పుజారా (133;232 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) నాలుగవ వికెట్‌గా నిష్క్రమించగా, ఆపై అజింక్య రహానే (132;222 బంతుల్లో 14 ఫోర్లు) ఐదవ వికెట్‌గా అవుటయ్యాడు. దానితో లంచ్ సమయానికి భారత్ జట్టు ఐదు వికెట్లు కోల్పోయి 442 పరుగులు స్కోర్ చేసింది. కాగా, అశ్విన్ (54;92 బంతుల్లో5 ఫోర్లు, 1 సిక్స్), వృద్ధిమాన్ సాహా (67;134 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఆ తరువాత రవీంద్ర జడేజా (70 నాటౌట్; 85 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లు) కూడా అర్ధ శతకం సాధించడంతో భారత స్కోరు ఆరు వందల మార్కును చేరింది. చివర్లో మొహ్మద్ షమీ (19;8 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లు) బ్యాట్ ఝుళిపించాడు. లంక బౌలర్లలో రంగనా హెరాత్ నాలుగు వికెట్లతో రాణించగా, పుష్పకుమార రెండు వికెట్లు తీశాడు.

అశ్విన్ మరో రికార్డు



ఇప్పటికే ఎన్నో రికార్డులను సొంతం చేసుకున్న టీమిండియా ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ మరో రికార్డును సొంతం చేసుకున్నాడు. శ్రీలంకతో జరుగుతున్న రెండవ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ సాధించిన అశ్విన్ టెస్టుల్లో రెండు వేల పరుగుల మార్కును చేరాడు. తద్వారా టెస్టుల్లో రెండు వేల పరుగులను, 200 వికెట్లను వేగవంతంగా సాధించిన రెండవ భారత్ ఆల్ రౌండర్‌గా అశ్విన్ నిలిచాడు. ఓవరాల్‌గా చూస్తే ఈ ఫీట్‌ను వేగవంతంగా సాధించిన నాలుగవ ఆల్ రౌండర్ అశ్విన్. అంతకు ముందు ఇయాన్ బోథమ్ (ఇంగ్లండ్), ఇమ్రాన్ ఖాన్ (పాకిస్తాన్), కపిల్ దేవ్ (భారత్) ఈ ఘనత ఫాస్ట్‌గా సాధించిన ఆల్ రౌండర్లు. మరొక వైపు టెస్టుల్లో రెండు వేల పరుగులు, 250 వికెట్లు సాధించిన నాలుగవ భారత క్రికెటర్‌గా అశ్విన్ గుర్తింపు పొందాడు. కపిల్ దేవ్, హర్భజన్ సింగ్, అనిల్ కుంబ్లేలు అశ్విన్ కంటే ముందు ఉన్నారు. అయితే, రెండు వేల పరుగులు, 275 వికెట్లు సాధించిన ఘనతను ఫాస్ట్‌గా సాధించిన వారిలో అశ్విన్‌దే తొలి స్థానం కావడం మరో విశేషం. ఇక్కడ రిచర్డ్ హ్యాడ్లీ రికార్డును అశ్విన్ అధిగమించాడు. హ్యాడ్లీ 58 టెస్టుల్లో ఈ ఘనతను సాధించాడు. లంకేయులతో జరిగే రెండవ టెస్టు ద్వారా అశ్విన్ 51వ టెస్టును ఆడుతున్నాడు. ప్రస్తుతం అశ్విన్ ఖాతాలో 2004 టెస్టు పరుగులు, 281 టెస్టు వికెట్లు ఉన్నాయి.

క్రికెటర్లకేనా! మాకు పెంచరా జీతాలు!

బీసీసీఐకి సెలక్టర్ల వినతి

న్యూఢిల్లీ : దేశవాళీ క్రికెటర్ల జీత భత్యాల పెంపు గురించి పరిశీలిస్తున్న బీసీసీఐ ముందుకు మరో ప్రతిపాదన వచ్చింది. సీనియర్, జూనియర్ విభాగాల్లోని జాతీయ సెలెక్టర్లు తమ పారితోషికం పెంచాలని పదే పదే వినతి చేస్తున్నారట. వేతన విధానాన్ని సవరించాలని ఇప్పటికే చాలా సార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. సీనియర్ సెలక్షన్ సభ్యులకు ఒక్కొక్కరికి ప్రస్తుతం సీజన్‌కు రూ. 60 లక్షలు చెల్లిస్తున్నారు. జూనియర్ విభాగంలోనైతే రూ. 40 లక్షలు ఇస్తున్నారు.

2012 నుంచి ఇదే విధానం కొనసాగుతోంది. సెలెక్టర్ల పారితోషికం పెంచాలని తమకు ఇది వరకే చాలా విజ్ఞప్తులు వచ్చాయని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. రెండు విభాగాల సెలక్షన్ కమిటీ చైర్మన్‌లకు ఎక్కువ బాధ్యత ఉంటుంది కాబట్టి వారి వేతనం రెట్టింపు చేయాలని కోరినట్టు చెప్పారు. కాగా బీసీసీఐ 30-35 శాతం పెంచేందుకు సుముఖంగా ఉన్నట్టు తెలిసింది.

ఫైనల్‌కు చేర్చిన మనీష్



ప్రిటోరియా : దక్షిణాఫ్రికాలో జరుగుతున్న ముక్కోణపు వన్డే సీరీస్ లో భారత్-ఎ జట్టు ఫైనల్ కు చేరింది. దక్షిణాఫ్రికా-ఎతో జరిగిన మ్యాచ్‌లో భారత-ఎ జట్టు వికెట్ తేడాతో గెలిచి తుది పోరుకు అర్హత సాధించింది. భారత్ విజయంలో కెప్టెన్ మనీష్ పాండే (93 నాటౌట్; 85 బంతులు) కీలక పాత్ర పోషించాడు. మనీష్ చివరి వరకూ క్రీజ్‌లో ఉండడంతో దక్షిణాఫ్రికా నిర్దేశించిన 267 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఇంకా రెండు బంతులు ఉండగానే ఛేదించింది. అతనికి జతగా సంజూ శాంసన్ (68) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఇది భారత్‌కు వరుసగా మూడో విజయం. తొలి మ్యాచ్‌లో ఓడి పోయిన భారత్ జట్టు ఆపై హ్యాట్రిక్ విజయాలు సాధించి ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది.

వచ్చే మంగళవారం దక్షిణాఫ్రికాతో భారత్ అమీ తుమీ తేల్చుకోనుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-